# మూడు సంబంధాల ద్వారా సహజమైన మరియు శ్రేష్ఠమైన పాలన ......7-11-89

ఈరోజు విశ్వ స్నేహి అయిన బాప్‌దాదా విశేషంగా నలువైపుల ఉన్న స్నేహి పిల్లలను చూస్తున్నారు. బాబా స్నేహం మరియు పిల్లల స్నేహం; రెండూ ఒకదానికంటే మరొకటి ఎక్కువ. స్నేహం అనేది మనసుకి, తనువుకి అలౌకిక రెక్కలను ఇచ్చి సమీపంగా తీసుకువస్తుంది. స్నేహంలో ఎంతటి ఆత్మిక ఆకర్షణ ఉందంటే అది పిల్లల్ని బాబా వైపుకి ఆకర్షించి బాబాతో కలయిక జరుపుకోవడానికి నిమిత్తమవుతుంది. బాబాని మనసుతో కలుసుకున్నా, సాకార తనువుతో కలుసుకున్నా కానీ రెండు అనుభవాలు స్నేహం యొక్క ఆకర్షణ ద్వారానే అవుతాయి. పరమాత్మ యొక్క ఆత్మిక స్నేహమే బ్రాహ్మణులైన మీకు ఈ దివ్య జన్మను ఇచ్చింది. ఈరోజు ఇప్పుడిప్పుడే ఆత్మిక సర్చ్‌లైట్ ద్వారా నలువైపుల ఉన్న బ్రాహ్మణ పిల్లల స్నేహమయ ముఖాలను చూస్తున్నారు. నలువైపుల ఉన్న అనేక మంది పిల్లల యొక్క మనస్సు యొక్క పాట మనోమిత్రుడైన బాబా వింటున్నారు. బాప్‌దాదా స్నేహి పిల్లలందరికీ అంటే సమీపంగా ఉన్నా, దూరంగా ఉన్నా కానీ మనస్సుతో సమీపంగా ఉన్నవారికి స్నేహానికి బదులు వరదానం ఇస్తున్నారు – సదా అదృష్టవంతులు అవ్వండి, సదా సంతోషవంతమైన ముఖం కలిగి ఉండండి, సదా సంతోషం అనే భోజనం ద్వారా ఆరోగ్యంగా ఉండండి, సదా సంతోషం అనే ఖజానాతో సంపన్నంగా ఉండండి!

ఆత్మికస్నేహమే దివ్యజన్మను ఇచ్చింది. ఇప్పుడు వరదాత బాబా యొక్క వరదానాల ద్వారా దివ్యపాలన జరుగుతుంది, పాలన అందరికీ ఒకని ద్వారా, ఒకే సమయంలో, ఒకేవిధంగా లభిస్తుంది. కానీ లభించిన పాలన యొక్క ధారణ నెంబర్‌వారీగా తయారుచేస్తుంది. విశేషంగా ముఖ్యమైన మూడు సంబంధాల ద్వారా పాలన అనేది అతి శ్రేష్ఠమైనది మరియు సహజమైనది కూడా. తల్లితండ్రి ద్వారా వారసత్వం లభిస్తుంది. వారసత్వం యొక్క స్మృతి ద్వారా పాలన లభిస్తుంది. దీనిలో ఏ కష్టం లేదు. శిక్షకుని ద్వారా రెండు మాటల యొక్క చదువులో కూడా ఏ కష్టం లేదు. సద్గురువు ద్వారా వరదానాల అనుభూతి యొక్క పాలన, దీనిలో కూడా ఏ కష్టం లేదు. కానీ కొంతమంది పిల్లలలో ధారణ లోపంగా ఉన్న కారణంగా సమయాన్ని అనుసరించి సహజాన్ని కష్టంగా చేసుకునే అలవాటు అయిపోయింది. కష్టంగా చేసుకునే సంస్కారం సహజంగా అనుభవం చేసుకోవడాన్ని కష్టం చేసేస్తుంది. కష్టం అయిపోయిన కారణంగా, ధారణ యొక్క లోపం కారణంగా పరవశం అయిపోతున్నారు. ఈవిధంగా పరవశం అయిన పిల్లల యొక్క జీవిత లీలను చూసి బాబాకి దయ వస్తుంది. ఎందుకంటే బాబా యొక్క ఆత్మిక స్నేహానికి గుర్తు – పిల్లల యొక్క ఏ బలహీనతను కానీ, లోపాన్ని కానీ బాబా చూడలేరు. మన పరివారం యొక్క లోపం మన లోపమే అవుతుంది. కనుక బాబాకి అసహ్యం కాదు, దయ వస్తుంది. బాప్‌దాదా అప్పుడప్పుడు పిల్లల యొక్క ఆది నుండి ఇప్పటి వరకు ఉన్న జాతకాన్ని చూస్తున్నారు. కొంతమంది పిల్లల జాతకంలో దయే దయ కనిపిస్తుంది. కొంతమంది పిల్లల జాతకం విశ్రాంతినిచ్చేదిగా ఉంది. ఆది నుండి అంత్యం వరకు ఉన్న మీ జాతకాన్ని పరిశీలించుకోండి. మిమ్మల్ని మీరు చూసుకుని మూడు సంబంధాల యొక్క పాలన యొక్క ధారణ సహజంగా మరియు శ్రేష్ఠంగా ఉందా అనేది మీరు తెలుసుకోవచ్చు. ఎందుకంటే సహజంగా నడవటం అనేది రెండు రకాలుగా ఉంటుంది.

Created by Universal Document Converter

1. వరదానాల ద్వారా సహజ జీవితం 2. లెక్కలేనితనంతో సహజ జీవితం. వరదానాల పాలనతో సహజంగా నడిచే ఆత్మలు జాగ్రత్తగా ఉంటారు కానీ లెక్కలేనితనంతో ఉండరు. అటెంక్షన్ యొక్క టెంక్షన్ ఉండదు. ఇలా జాగ్రత్తగా ఉండే ఆత్మలకు సమయం, సాధనాలు మరియు పరిస్థితులు అనుసారంగా బ్రాహ్మణ పరివారంతో పాటు, బాబా యొక్క విశేష సహాయం యొక్క సహయోగం ప్రాప్తిస్తుంది. అందువలన అన్నీ సహజంగా అనుభవం అవుతాయి. కనుక పరిశీలించుకోండి - ఈ విషయాలన్నీ నాకు సహయోగిగా ఉన్నాయా? ఈ అన్ని విషయాలలో సహయోగమే సహజయోగిగా తయారు చేస్తుంది. లేకపోతే అప్పుడప్పుడు చిన్న చిన్న పరిస్థితులు, సాధనాలు, సమయం, సహయోగులు మొదలైనవారు ఉన్నా కానీ, పరిస్థితి చీమలాంటిది అయినా కానీ చిన్న చీమ మహారథీని కూడా మూర్ఛితం చేసేస్తుంది. మూర్ఛితం అయిపోవటం అంటే వరదానాల సహజ పాలన అనే శ్రేష్ట స్థితి నుండి క్రిందకి పడవేస్తాయి. కష్టం మరియు శ్రమ ఈ రెండూ మూర్ఛితం అయిన దానికి గుర్తు. ఈ విధితో మీ జాతకాన్ని పరిశీలించుకోండి. ఏమి చేయాలో! అర్ధమైందా?

**సదా మూడు సంబంధాల యొక్క పాలనలో పాలింపబడేవారికి, సదా సంతుష్టమణి అయ్యి సంతుష్టంగా ఉండే మరియు సంతుష్టత యొక్క మెరుపు వెదజల్లేవారికి, సదా ఫాస్ట్ (తీవ్ర) పురుషార్థిగా అయ్యి స్వయం ఫస్ట్ జన్మలో ఫస్ట్ అధికారాన్ని పొందే ఆత్మలకి, ఇటువంటి అదృష్టవంతులైన పిల్లలకి వరదాత బాబా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## దివ్యత సంగమయుగీ బ్రాహ్మణులకు అలంకారం ..... 11-11-89

ఈరోజు దివ్యబుద్ధి విధాత, దివ్యదృష్టిదాత తన యొక్క దివ్యజన్మధారి దివ్య ఆత్మలను చూస్తున్నారు. బాప్‌దాదా ప్రతీ బిడ్డకి దివ్య జీవితాన్ని ఇచ్చారు అంటే దివ్య సంకల్పం, దివ్య మాట, దివ్య కర్మ చేసే దివ్యమూర్తులుగా తయారుచేశారు. దివ్యత సంగమయుగి పిల్లలైన మీ యొక్క శ్రేష్ట అలంకారం. 1. సాధారణత 2. దివ్యత. దివ్యతకు గుర్తు మీ అందరికీ తెలుసు. దివ్యజన్మ తీసుకున్న ఆత్మ ఏ ఆత్మకి అయినా తన దివ్యనయనాల ద్వారా అంటే దృష్టి ద్వారా సాధారణతకు అతీతమైన దివ్య అనుభూతులు చేయిస్తుంది. వారి ఎదురుగా రాగానే సాధారణ ఆత్మ తన సాధారణతను మర్చిపోతుంది. ఎందుకంటే ఈ రోజుల్లో సమయానుసారంగా వర్తమానం యొక్క సాధారణ జీవితంతో చాలామంది సంతుష్టిగా లేరు. ముమ్ముందు ఈ జీవితం అసలు జీవితం కానే కాదు, ఈ జీవితంలో ఏమైనా క్రొత్తదనం కావాలనే మాట వస్తుంది. అలౌకికత, దివ్యత ఈ రెండూ జీవితానికి విశేష ఆధారాలు. స్థూలంగా దప్పికతో నీటి కోసం అల్లాడే మానవులు ఒక్క నీటి బిందువు కోసం నలువైపుల వెతుకుతారు అదేవిధంగా దివ్యత కోసం దప్పికగా ఉన్న ఆత్మలు నలువైపుల వెతుకుతూ, తపిస్తూ కనిపిస్తారు. తపించేవారు ఎక్కడికి చేరుకుంటారు? మీ దగ్గరకి చేరుకుంటారు. ఆవిధంగా దివ్యత యొక్క ఖజానాతో సంపన్నం అయ్యారా? ప్రతి సమయం దివ్యత అనుభవం అవుతుందా లేక అప్పుడప్పుడు సాధారణంగా, అప్పుడప్పుడు

Created by Universal Document Converter

1. వరదానాల ద్వారా సహజ జీవితం 2. లెక్కలేనితనంతో సహజ జీవితం. వరదానాల పాలనతో సహజంగా నడిచే ఆత్మలు జాగ్రత్తగా ఉంటారు కానీ లెక్కలేనితనంతో ఉండరు. అటెంక్షన్ యొక్క టెంక్షన్ ఉండదు. ఇలా జాగ్రత్తగా ఉండే ఆత్మలకు సమయం, సాధనాలు మరియు పరిస్థితులు అనుసారంగా బ్రాహ్మణ పరివారంతో పాటు, బాబా యొక్క విశేష సహాయం యొక్క సహయోగం ప్రాప్తిస్తుంది. అందువలన అన్నీ సహజంగా అనుభవం అవుతాయి. కనుక పరిశీలించుకోండి - ఈ విషయాలన్నీ నాకు సహయోగిగా ఉన్నాయా? ఈ అన్ని విషయాలలో సహయోగమే సహజయోగిగా తయారు చేస్తుంది. లేకపోతే అప్పుడప్పుడు చిన్న చిన్న పరిస్థితులు, సాధనాలు, సమయం, సహయోగులు మొదలైనవారు ఉన్నా కానీ, పరిస్థితి చీమలాంటిది అయినా కానీ చిన్న చీమ మహారథీని కూడా మూర్ఛితం చేసేస్తుంది. మూర్ఛితం అయిపోవటం అంటే వరదానాల సహజ పాలన అనే శ్రేష్ట స్థితి నుండి క్రిందకి పడవేస్తాయి. కష్టం మరియు శ్రమ ఈ రెండూ మూర్ఛితం అయిన దానికి గుర్తు. ఈ విధితో మీ జాతకాన్ని పరిశీలించుకోండి. ఏమి చేయాలో! అర్ధమైందా?

**సదా మూడు సంబంధాల యొక్క పాలనలో పాలింపబడేవారికి, సదా సంతుష్టమణి అయ్యి సంతుష్టంగా ఉండే మరియు సంతుష్టత యొక్క మెరుపు వెదజల్లేవారికి, సదా ఫాస్ట్ (తీవ్ర) పురుషార్థిగా అయ్యి స్వయం ఫస్ట్ జన్మలో ఫస్ట్ అధికారాన్ని పొందే ఆత్మలకి, ఇటువంటి అదృష్టవంతులైన పిల్లలకి వరదాత బాబా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## దివ్యత సంగమయుగీ బ్రాహ్మణులకు అలంకారం ..... 11-11-89

ఈరోజు దివ్యబుద్ధి విధాత, దివ్యదృష్టిదాత తన యొక్క దివ్యజన్మధారి దివ్య ఆత్మలను చూస్తున్నారు. బాప్‌దాదా ప్రతీ బిడ్డకి దివ్య జీవితాన్ని ఇచ్చారు అంటే దివ్య సంకల్పం, దివ్య మాట, దివ్య కర్మ చేసే దివ్యమూర్తులుగా తయారుచేశారు. దివ్యత సంగమయుగి పిల్లలైన మీ యొక్క శ్రేష్ట అలంకారం. 1. సాధారణత 2. దివ్యత. దివ్యతకు గుర్తు మీ అందరికీ తెలుసు. దివ్యజన్మ తీసుకున్న ఆత్మ ఏ ఆత్మకి అయినా తన దివ్యనయనాల ద్వారా అంటే దృష్టి ద్వారా సాధారణతకు అతీతమైన దివ్య అనుభూతులు చేయిస్తుంది. వారి ఎదురుగా రాగానే సాధారణ ఆత్మ తన సాధారణతను మర్చిపోతుంది. ఎందుకంటే ఈ రోజుల్లో సమయానుసారంగా వర్తమానం యొక్క సాధారణ జీవితంతో చాలామంది సంతుష్టిగా లేరు. ముస్ముందు ఈ జీవితం అసలు జీవితం కానే కాదు, ఈ జీవితంలో ఏమైనా క్రొత్తదనం కావాలనే మాట వస్తుంది. అలౌకికత, దివ్యత ఈ రెండూ జీవితానికి విశేష ఆధారాలు. స్థూలంగా దప్పికతో నీటి కోసం అల్లాడే మానవులు ఒక్క నీటి బిందువు కోసం నలువైపుల వెతుకుతారు అదేవిధంగా దివ్యత కోసం దప్పికగా ఉన్న ఆత్మలు నలువైపుల వెతుకుతూ, తపిస్తూ కనిపిస్తారు. తపించేవారు ఎక్కడికి చేరుకుంటారు? మీ దగ్గరకి చేరుకుంటారు. ఆవిధంగా దివ్యత యొక్క ఖజానాతో సంపన్నం అయ్యారా? ప్రతి సమయం దివ్యత అనుభవం అవుతుందా లేక అప్పుడప్పుడు సాధారణంగా, అప్పుడప్పుడు

Created by Universal Document Converter

దివ్యంగా ఉంటున్నారా? బాబా దివ్యబుద్ధి, దివ్యదృష్టిని వరదానంగా ఇచ్చారు కనుక దివ్యబుద్ధిలోకి సాదారణ విషయాలు రాలేవు. దివ్యజన్మ తీసుకున్న బ్రాహ్మణులు తనువుతో సాధారణ కర్మ చేయకూడదు. చూడడానికి ప్రజలకి సాధారణ కర్మగానే కనిపిస్తుంది, మీరు కూడా ఇతరుల వలె వ్యవహరిస్తారు, వ్యాపారం చేస్తారు లేదా ప్రభుత్వోద్యోగం చేస్తారు. మాతలు అయితే వంట వండుతారు, ఇవన్నీ చూడడానికి సాదారణ కర్మలే కానీ ఈ సాధారణ కర్మల్లో కూడా మీవి ఇతరులకు భిన్నంగా అతీత మరియు అలౌకిక కర్మలు. చాలా తేడా ఉంటుంది, అందువలనే దివ్యజన్మ తీసుకున్న బ్రాహ్మణులు తనువు ద్వారా సాధారణ కర్మ చేయకూడదు అని చెప్పారు. అదేవిధంగా మనస్సుతో సాధారణ సంకల్పాలు చేయలేరు, ధనాన్ని సాధారణ రీతిలో ఉపయోగించలేరు. ఎందుకంటే తనువు, మనస్సు, ధనం మూడింటికీ నిమిత్తులు. అందువలన యజమాని అయిన బాబా యొక్క ఆజ్ఞ లేకుండా ఏ కార్యంలో ఉపయోగించకూడదు. ప్రతి సమయం దివ్యకర్మ చేయండి అని బాబా శ్రీమతం లభిస్తుంది అందువలన పరిశీలించుకోండి - రోజంతటిలో సాధారణ మాట, కర్మ ఎంత సమయం ఉన్నాయి. దివ్య, అలౌకిక కర్మ ఎంత సమయం చేశారు? కొద్దిమంది పిల్లలు అక్కడక్కడ చాలా అమాయకులు అయిపోతున్నారు. పరిశీలించుకుంటున్నారు కానీ అమాయకత్వంతో, రోజంతటిలో ఏ విశేష పొరపాట్లు చేయలేదు అని అనుకుంటున్నారు. చెడు ఆలోచించలేదు, చెడు మాట్లాడలేదు అంటున్నారు కానీ దివ్యమైన, అలౌకికమైన కర్మ చేశానా అని పరిశీలించుకున్నారా? ఎందుకంటే సాధారణ మాట, కర్మ ద్వారా జమ ఏమీ అవ్వదు. తయారవ్వదు మరియు పోగొట్టదు. వర్తమానం యొక్క దివ్య సంకల్పం లేదా దివ్య మాట మరియు కర్మ భవిష్యత్తుకి జమ చేస్తాయి. జమాఖాతా పెరగటం లేదంటే జమ చేసుకునే లెక్కతో అమాయకులు అయిపోతున్నారు. నేను ఏమీ వ్యర్థం చేయలేదు అని సంతోషపడుతున్నారు. కేవలం దీనితోనే సంతోషపడకూడదు. వ్యర్థం చేయలేదు కానీ సమర్థం ఎంతవరకు తయారుచేసుకున్నారు? కొన్నిసార్లు పిల్లలు అంటున్నారు - నేను ఈరోజు ఎవరికీ దు:ఖాన్ని ఇవ్వలేదు అని కానీ సుఖం ఇచ్చారా? దు:ఖం ఇవ్వలేదు దీని ద్వారా వర్తమానాన్ని మంచిగా తయారు చేసుకున్నారు కానీ సుఖం ఇవ్వటం ద్వారా జమ అవుతుంది. అది చేశారా లేక కేవలం వర్తమానంలోనే సంతోషం అయిపోయారా? సుఖదాత యొక్క పిల్లలు సుఖాన్ని జమ చేసుకుంటారు. కనుక దు:ఖం ఇవ్వలేదు కదా అని పరిశీలించుకోవటం కాదు కానీ సుఖం ఎంత ఇచ్చారు? ఎవరు మీ దగ్గరకి వచ్చినా మాస్టర్ సుఖదాత అయిన మీ ద్వారా ప్రతి అడుగులో సుఖాన్ని అనుభవం చేస్కోవాలి. దానినే దివ్యత లేదా అలౌకికత అని అంటారు. కనుక సాధారణ పరిశీలన నుండి గుహ్య పరిశీలన చేస్కోండి. ఒక్క జన్మలోనే 21 జన్మల ఖాతాను జమ చేస్కోవాలి అని సదా స్మృతి ఉంచుకోండి. కనుక ఖాతాలన్నింటినీ పరిశీలించుకోండి. తనువు ద్వారా ఎంత జమ చేసుకున్నాను? మనసా దివ్య సంకల్పాల ద్వారా ఎంత జమ చేసుకున్నాను? మరియు ధనాన్ని శ్రీమతానుసారంగా శ్రేష్ఠ కార్యంలో ఉపయోగించి ఎంత జమ చేసుకున్నాను? జమాఖాతాపై విశేష ధ్యాస పెట్టండి. ఎందుకంటే విశేషాత్మలైన మీరు జమ చేసుకునే సమయం ఈ జన్మలో తప్ప కల్పమంతటిలో మరే సమయం లేదు. ఇతరాత్మల లెక్క వేరు. కానీ శ్రేష్ఠాత్మలైన మీ కోసం ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు. దీనిలో అమాయకులు అవ్వకండి. పాత సంస్కారాలలో అమాయకులు అవ్వకండి. ఏమి చేయాలో అర్థమైందా? బాప్‌దాదా ఫలితం చూశారు. ఎన్ని విషయాలలో ఫలితం తక్కువగా ఉందో ఆ విస్తారాన్ని తరువాత చెప్తాను.

Created by Universal Document Converter

అందరూ స్నేహంలో అన్నీ మరచిపోయి వచ్చేసారు! బాప్‌దాదా కూడా పిల్లల యొక్క స్నేహాన్ని చూసి ఒక్క సెకను యొక్క స్నేహానికి ఫలితంగా అనేక ఘడియల ప్రాప్తిని ఇస్తూనే ఉంటారు. సంఘటనలోకి వచ్చేటందుకు అందరికీ ఏమేమి పక్కా చేయించారు? మొదట పట్టా రాణిగా (జంపఖానాపై పడుకోవటం) అవ్వాలి. నాలుగు రోజులే ఉండాల్సి వస్తుంది. రాకపోకలు ఎలా ఉన్నా కానీ వెళ్ళిపోవలసిందే... ఈ విషయాలన్నీ విని కూడా స్నేహంతో వచ్చేశారు. ఇది కూడా మీ అదృష్టంగా భావించండి. ఈ మాత్రం అయినా దొరుకుతుంది. జడ విగ్రహాల దర్శనం వలె నిల్చుని నిల్చుని రాత్రంతా గడపటం లేదు కదా! మూడు అడుగుల స్థలం అయితే అందరికీ లభించింది కదా! విశ్రాంతిగా కూర్చున్నారు. ముమ్ముందు వృద్ధి జరిగే కొలదీ విధి కూడా పరివర్తన అవుతూ ఉంటుంది. కానీ ఇప్పుడు లభించింది చాలా మంచిది అని సదా అనుకోండి. ఎందుకంటే వృద్ధి అవ్వవలసిందే మరియు పరివర్తన అవ్వవలసిందే. అందరూ విశ్రాంతిగా ఉంటున్నారు మరియు తినడానికి లభిస్తుంది కదా! తినటం మరియు నిద్రపోవటం ఈ రెండే కావాలి. మాతలకు అయితే చాలా సంతోషంగా ఉంటుంది ఎందుకంటే తయారైన భోజనం ఇక్కడ దొరుకుతుంది. అక్కడైతే తయారుచేసుకోవాలి, భోగ్ చేయాలి తర్వాత తినాలి. కానీ ఇక్కడ తయారైన మరియు భోగ్ చేసేసిన భోజనం దొరుకుతుంది అందువలన మాతలకు మంచి విశ్రాంతి. కుమారులకు కూడా విశ్రాంతి దొరుకుతుంది. ఎందుకంటే వారికి కూడా భోజనం తయారుచేసుకోవటం చాలా పెద్ద సమస్య. ఇక్కడ విశ్రాంతిగా తయారైన భోజనం తింటున్నారు కదా! సదా ఇలా సహజంగా ఉండండి. ఎవరి సంస్కారం సహజ సంస్కారంగా ఉంటుందో వారికి ప్రతి కార్యం సహజంగా అనుభవం అవుతుంది కనుక సహజంగా ఉంటారు. సంస్కారం బిగువుగా ఉంటే పరిస్థితులు కూడా బిగించేస్తాయి. సంబంధ సంపర్కాల వారు కూడా టైట్‌గా వ్యవహరిస్తారు. టైట్ అంటే లాగులాటలో ఉండేవారు. డ్రామా యొక్క ప్రతి దృశ్యాన్ని చూసి అందరూ హర్షితంగా ఉండేవారే కదా! లేక అప్పుడప్పుడు మంచి చెడుల ఆకర్షణలోకి వచ్చేస్తున్నారా? మంచికి మరియు చెడుకి దేనికీ ఆకర్షితం కాకూడదు, సదా హర్షితంగా ఉండాలి. మంచిది.

**సదా ప్రతీ కర్మలో దివ్యతను అనుభవం చేసుకునేవారికి మరియు చేయించే దివ్యమూర్తులకు, సదా జమాఖాతాను పెంచుకునే జ్ఞానసాగర ఆత్మలకు, సదా ప్రతీ పరిస్థితిని సహజ స్థితి ద్వారా సహజంగా దాటేవారికి ఇటువంటి తెలివైన పిల్లలకు, అనేక ఆత్మల జీవితంలోని దాహాన్ని తీర్చే మాస్టర్ జ్ఞానసాగర శ్రేష్ఠ ఆత్మలకు జ్ఞానసాగరుడు అయిన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# సత్యమైన మనస్సుకి యజమాని రాజి ..... 15-11-89

ఈరోజు విశ్వంలోని సర్వాత్మలకు ఉపకారి అయిన బాప్‌దాదా తన యొక్క శ్రేష్ట పరోపకారి పిల్లలను చూస్తున్నారు. వర్తమాన సమయంలో అనేక ఆత్మలు ఉపకారం కొరకు కోరికతో ఉన్నారు. స్వ ఉపకారం చేసుకోవాలనే కోరిక కూడా ఉంది కానీ ధైర్యం మరియు శక్తి లేదు. ఆవిధమైన నిర్బల ఆత్మలకు ఉపకారం చేసేటందుకు పరోపకారి పిల్లలైన మీరు నిమిత్తమై ఉన్నారు. పరోపకారి పిల్లలైన మీరు ఆత్మల యొక్క పిలుపు వినిపిస్తుందా లేక స్వ ఉపకారంలోనే బిజీగా ఉన్నారా? విశ్వ రాజ్యాధికారులుగా కేవలం స్వ ఉపకారి అయిన వారు అవ్వరు; పరోపకారి ఆత్మయే విశ్వరాజ్యాధికారిగా కాగలదు. ఉపకారం సత్యమైన మనస్సు ద్వారా జరుగుతుంది. జ్ఞానం చెప్పటం (మనస్సు లేకుండా) అనేది నోటి ద్వారా కూడా జరుగుతుంది. జ్ఞానం చెప్పటం అనేది విశాలబుద్ధి యొక్క విషయం లేక వర్ణన చేసే అభ్యాసం యొక్క విషయం. మనస్సు మరియు బుద్ధి రెండింటిలో తేడా ఉంది. ఎవరైనా ఎవరి స్నేహాన్ని అయినా కావాలనుకుంటే మనస్పూర్వక స్నేహాన్ని కోరుకుంటారు. బాప్‌దాదా యొక్క టైటిల్ – " మనసున్న మనోభిరాముడు". బుద్ధి అనేది మనస్సు కంటే స్థూలమైనది, మనస్సు సూక్ష్మమైనది. మాటలు, లేదా వ్యవహారంలో కూడా సత్యమైన మనస్సుతో సత్యమైన బాబాని స్మృతి చేయండి అని చెప్తారు. అంతేకాని సత్యమైన బుద్ధితో స్మృతి చేయండి అని అనరు. " సత్యమైన మనస్సుకి యజమాని రాజీ" అని కూడా అంటారు కదా! విశాలబుద్ధికి రాజీ అవుతారు అని అనరు. విశాల బుద్ధి అనే విశేషత అవసరమే, ఈ విశేషత ద్వారా జ్ఞానం యొక్క పాయింట్స్‌ని మంచిగా ధారణ చేయవచ్చు. కానీ మనస్సుతో స్మృతి చేసేవారు పాయింట్ అంటే బిందురూపంగా అవుతారు; వారు పాయింట్ రిపీట్ చేస్తారు కానీ పాయింట్ రూపంగా అవ్వడంలో రెండవ నెంబర్ అవుతారు. అప్పుడప్పుడు సహజంగా, అప్పుడప్పుడు కష్టంగా బిందురూపంలో స్థితులవుతారు. కానీ సత్యమైన మనస్సు గల వారు సెకండులో బిందువై బిందురూపి బాబాని స్మృతి చేయగలరు. సత్యమైన మనస్సు గల వారు సత్యమైన యజమానిని రాజీ చేసుకున్న కారణంగా, బాబా యొక్క విశేష ఆశీర్వాదాల ప్రాప్తి కారణంగా స్థూల రూపంలో కొందరి బుద్ధి కొందరితో పోల్చితే అంత విశాలంగా ఉండదు. కానీ సత్యతా శక్తి ద్వారా సమయప్రమాణంగా వారి యొక్క బుద్ధి యుక్తీయుక్తంగా, యదార్ధకార్యం స్వతహాగానే చేస్తుంది. ఎందుకంటే యదార్ధకర్మ, మాట లేక సంకల్పం ఉంటుందో అది బాబా యొక్క ఆశీర్వాదాల కారణంగా డ్రామా అనుసారం సమయప్రమాణంగా వారి బుద్ధికి అదే ప్రేరణ వస్తుంది. ఎందుకంటే బుద్ధిమంతులకి బుద్ధిమంతుడైన బాబాని రాజీ చేసుకున్నారు కనుక. ఎవరైతే భగవంతుని రాజీ చేసుకుంటారో వారు స్వతహాగానే రహస్యయుక్తంగా, యుక్తీయుక్తంగా ఉంటారు. కనుక పరిశీలించుకోండి – నేను విశాల బుద్ధి ఆధారంగా స్మృతి మరియు సేవలో ముందుకు వెళు న్నానా లేక సత్యమైన మనస్సు లేదా యదార్ధ బుద్ధితో ముందుకు వెళ్తున్నానా? ఇంతకు ముందు కూడా చెప్పాను కదా – బుద్ధితో సేవ చేసేవారి యొక్క బాణం ఇతరులకి కూడా బుద్ధి వరకే తగులుతుంది. మనస్సు గల వారి బాణం మనస్సు వరకు తగులుతుంది. స్థాపనలో అంటే సేవ యొక్క ఆదిలో చూశారు కదా –మొదటి గ్రూప్ వారు చేసిన సేవలో ఏ విశేషత ఉంది? భాష లేదా ఉపన్యాసం యొక్క విశేషత ఉండేది కాదు. ఈరోజుల్లో అయితే చాలా మంచిగా ఉపన్యసిస్తున్నారు.

Created by Universal Document Converter

మధ్యమధ్యలో కథలు కూడా బాగా చెప్తున్నారు. మొట్టమొదటి గ్రూపు వారికి ఇటువంటి భాష రాదు. కానీ ఏం ఉండేది? సత్యమైన మనస్సుతో చెప్పేవారు. అందువలన మనస్సు యొక్క ధ్వని అనేకులను మనోభిరాముని వారిగా చేయడానికి నిమిత్తమయ్యింది. నోటి యొక్క భాషలో కల్తీ ఉంటుంది. కానీ నయనాల యొక్క భాష ఆత్మికమైనది. అందువలన భాష ఎలా ఉన్నా కానీ ముళ్ళు నుండి పువ్వులుగా అయిపోయారు. మొదటి గ్రూపు వారు చేసిన సేవ యొక్క సఫలత మరియు వర్తమానం సమయం యొక్క వృద్ధి రెండింటినీ పరిశీలిస్తే తేడా కనిపిస్తుంది కదా! ఎక్కువమంది ఆవిధంగా ఉండాలి, రెండవ, మూడవ గ్రూపులో కూడా మనస్సు కలిగిన వారు ఉన్నారు కానీ తక్కువమంది. ఆదిలోని చిక్కుప్రశ్నే ఇప్పటి వరకు నడుస్తుంది. ఆ చిక్కు ప్రశ్న ఏమిటి? నేనెవరు? ఇప్పుడు కూడా బాప్‌దాదా చెప్తున్నారు – మిమ్మల్ని మీరు అడగండి నేనెవరు? చిక్కుప్రశ్నకు (పొడుపు కథ) సమాధానం తెలుస్తుంది కదా! లేక ఇతరులు చెప్తే అప్పుడు సమాధానం చెప్పగలరా? ఇతరులు చెప్పినా కానీ అది కాదు, ఇది అంటారు అందువలన మీకు మీరే చూస్కోండి.

కొంతమంది పిల్లలు తమని తాము పరిశీలించుకుంటున్నారు కానీ పరిశీలించుకునే దృష్టి రెండు విధాలుగా ఉంది. దీనిలో కూడా కొందరు కేవలం విశాల బుద్ధి యొక్క దృష్టి ఆధారంగా పరిశీలించుకుంటున్నారు. వీరికి సోమరితనం అనే కళ్ళజోడు ఉంటుంది దానితో పరిశీలించుకుంటారు అంటే ప్రతి విషయంలో ఇంత చేసాము, ఇంత త్యాగం చేసాము, ఇంత సేవ చేసాము, ఇంత పరివర్తన చేసుకున్నాము... ఇదే చాలా ఎక్కువ, ఈ ఆత్మల కంటే నేను చాలా బాగా ఉన్నాను, ఇంత చేయటం కూడా సహజమేమీ కాదు, ఎంతో కొంత లోపం అనేది ప్రసిద్ధమైన వారిలో కూడా ఉంటుంది, ఆ లెక్కతో చూస్తే నేను బాగానే ఉన్నాను అని ఇలా అనుకోవటమే సోమరితనం యొక్క కళ్ళజోడు పెట్టుకుని పరిశీలించుకోవటం. 2. స్వ ఉన్నతి అనే యదార్ధ కళ్ళజోడుతో పరిశీలించుకోవటం, ఇది సత్యమైన మనస్సు గల వారికి ఉంటుంది. వీరు ఏమి చూస్తారు? మనోభిరాముడైన బాబాకి ఏదైతే సదా ఇష్టమో ఆ సంకల్పం. మాట మరియు కర్మయే చేయాలి అని అనుకుంటారు. యదార్ధ కళ్ళజోడు పెట్టుకున్నవారు బాబాని మరియు స్వయాన్ని మాత్రమే చూసుకుంటారు. ఇతరుల గురించి లేదా మూడవ వారు ఏమి చేస్తున్నారు అనేది వారు చూడరు. నేనే మారాలి అనే సంలగ్నతలోనే సదా ఉంటారు. ఇతరులు మారితే నేను మారతాను అని అనుకోరు. 80% నేను మారతాను వారు కనీసం 20% అయినా మారాలి అని కూడా అనుకోరు. ఇతరులకు సహజంగా ఉండేటందుకు నేను మారి ఉదాహరణ చూపించాలి అని అనుకుంటారు. అందువలనే చేసేవారే అర్జునులు అని అంటారు. అర్జునులు అనగా అలౌకిక జనులు. అటువంటి వారినే యథార్ధ కళ్ళజోడు పెట్టుకున్నవారు లేదా యథార్ధ దృష్టి గల వారు అని అంటారు. మామూలుగా కూడా మానవ జీవితంలో ముఖ్యమైనవి రెండు – 1. మనస్సు 2. బుద్ధి. రెండూ సరిగ్గా ఉండాలి. అదేవిధంగా బ్రాహ్మణ జీవితంలో కూడా విశాల బుద్ధి అవసరం మరియు సత్యమైన మనస్సు కూడా అవసరం. సత్యమైన మనస్సు గల వారికి బుద్ధి అనేది బాబా సహాయంగా అందుతుంది. అందువలన సదా పరిశీలించుకోండి – సత్యమైన మనస్సుతో యజమానిని రాజీ చేసుకున్నానా? లేక కేవలం నా మనస్సుకి లేదా కొద్దిమంది ఆత్మలను మాత్రమే రాజీ చేసుకోలేదు కదా? సత్యమైన యజమాని రాజీ అయిన దానికి చాలా గుర్తులు ఉన్నాయి. దీని గురించి మననం చేసి ఆత్మిక సంభాషణ చేసుకోండి. ఆ తర్వాత బాప్‌దాదా కూడా చెప్తారు.

Created by Universal Document Converter

మంచిది. ఈరోజు టీచర్స్ ముందు కూర్చున్నారు. టీచర్స్ కూడా భాద్యులే. స్వపరివర్తన ద్వారా విశ్వపరివర్తన చేయాల్సిందే అని భాద్యత తీసుకున్నారు కదా! చాలా పెద్ద కాంట్రాక్ట్ తీసుకున్నారు కదా! మీరు చనిపోతే ప్రపంచం కూడా చనిపోయినట్లే, మీరు చనిపోకపోతే ప్రపంచం కూడా చనిపోనట్లే అని ప్రజలు అంటూంటారు కదా! అదేవిధంగా స్వ పరివర్తనయే విశ్వపరివర్తన. స్వ పరివర్తన లేకుండా ఏ ఆత్మ గురించి ఎంత శ్రమించినా కానీ పరివర్తన అవ్వదు. సమయానుసారం ఈరోజుల్లో కేవలం వినటం ద్వారా మారటం లేదు, చూడడం ద్వారా మారుతున్నారు. మధువన భూమిలో ఎటువంటి ఆత్మ అయినా ఎందుకు మారిపోతుంది? వినటం అయితే సేవాకేంద్రాల్లో కూడా వింటారు కానీ ఇక్కడికి రావటం వలన స్వయంగా చూస్తారు, చూశారు కనుక మారిపోతారు. బంధనాలలో ఉన్న కొంతమంది మాతల యొక్క భర్తలు కూడా వారిలోని పరివర్తన చూసి మారిపోతారు. జ్ఞానం చెప్పాలని ప్రయత్నిస్తే వారు వినరు కానీ చూడటం ద్వారా ఆ ప్రభావం వారిని కూడా పరివర్తన చేసేస్తుంది. అందువలనే ఈనాటి ప్రపంచ జనులు చూడాలను కుంటున్నారు అని చెప్పాను. అందువలన టీచర్స్ యొక్క విశేష కర్తవ్యం ఇదే. చేసి చూపించాలి అంటే మారి చూపించాలి. అర్ధమైందా?

**సదా స్వరాత్మల పట్ల పరోపకారి ఆత్మలకి, సదా సత్యమైన మనస్సుతో యజమానికి రాజీ అయ్యే ఆత్మలకి, విశాలమైన బుద్ధి మరియు సత్యమైన మనస్సు బేలన్స్ ఉంచునేవారికి, సదా స్వయాన్ని విశ్వపరివర్తనకు నిమిత్తంగా చేసేవారికి, స్వపరివర్తన చేసుకునే శ్రేష్ట ఆత్మలకి, శ్రేష్టసేవాధారిగా భావించి ముందుకు వెళ్ళేవారికి - నలువైపుల ఉన్న విశేషమైన పిల్లలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు నమస్తే.**

## తనువు, మనస్సు, ధనం మరియు జనం ద్వారా భాగ్యం ...... 19-11-89

ఈరోజు సత్యమైన భగవంతుడు తన యొక్క సత్యమైన కుమారీ కుమారులను చూస్తున్నారు. బాబాని సత్యం అని అంటారు. అందువలనే బాప్‌దాదా ద్వారా స్థాపన అయిన యుగం పేరు కూడా సత్యయుగం. సత్యానికి సదా శ్రేష్ట మహిమ ఉంటుంది. సత్యమైన తండ్రి ద్వారా సత్యనారాయణునిగా అయ్యేటందుకు సత్య కథను వింటున్నారు. ఇటువంటి సత్యమైన భగవంతుడు తన పిల్లలను చూస్తున్నారు - ఎంతమంది పిల్లలు సత్యమైన భగవంతుడిని రాజీ చేసుకున్నారు? సత్యమైన భగవంతునికి అన్నింటికంటే పెద్ద విశేషత - దాత, విధాత, వరదాత. రాజీ చేసుకున్న పిల్లల గుర్తు - సదా దాత వారికి రాజీ కనుక అటువంటి ఆత్మలు స్వయాన్ని జ్ఞాన ఖజానా, శక్తుల ఖజానా, గుణాల ఖజానా ఇలా ఖజానాలన్నింటితో సంపన్నంగా అనుభవం చేసుకుంటారు. ఎప్పుడూ కూడా స్వయాన్ని ఖాళీగా భావించరు. ఏ గుణం లేదా శక్తి లేదా జ్ఞాన యొక్క గుహ్య రహస్యం నుండి వంచితంగా ఉండరు. గుణాలలో లేదా శక్తులలో శాతం ఉండవచ్చు కానీ ఏ గుణం లేదా శక్తి లేకపోవటం అనేది ఉండదు. సమయానుసారం కొంతమంది పిల్లలు అంటారు - నాలో మిగతా శక్తులన్నీ ఉన్నాయి కానీ ఈ శక్తి లేదా గుణం లేదు అని; కానీ వీరికి లేదు అనే మాట నిషేదం. దాత యొక్క పిల్లలు అంతటి ధనవంతులుగా ఉంటారు. అంటే నిండుగా లేదా

Created by Universal Document Converter

మంచిది. ఈరోజు టీచర్స్ ముందు కూర్చున్నారు. టీచర్స్ కూడా భాద్యులే. స్వపరివర్తన ద్వారా విశ్వపరివర్తన చేయాల్సిందే అని భాద్యత తీసుకున్నారు కదా! చాలా పెద్ద కాంట్రాక్ట్ తీసుకున్నారు కదా! మీరు చనిపోతే ప్రపంచం కూడా చనిపోయినట్లే, మీరు చనిపోకపోతే ప్రపంచం కూడా చనిపోనట్లే అని ప్రజలు అంటూంటారు కదా! అదేవిధంగా స్వ పరివర్తనయే విశ్వపరివర్తన. స్వ పరివర్తన లేకుండా ఏ ఆత్మ గురించి ఎంత శ్రమించినా కానీ పరివర్తన అవ్వదు. సమయానుసారం ఈరోజుల్లో కేవలం వినటం ద్వారా మారటం లేదు, చూడడం ద్వారా మారుతున్నారు. మధువన భూమిలో ఎటువంటి ఆత్మ అయినా ఎందుకు మారిపోతుంది? వినటం అయితే సేవాకేంద్రాల్లో కూడా వింటారు కానీ ఇక్కడికి రావటం వలన స్వయంగా చూస్తారు, చూశారు కనుక మారిపోతారు. బంధనాలలో ఉన్న కొంతమంది మాతల యొక్క భర్తలు కూడా వారిలోని పరివర్తన చూసి మారిపోతారు. జ్ఞానం చెప్పాలని ప్రయత్నిస్తే వారు వినరు కానీ చూడటం ద్వారా ఆ ప్రభావం వారిని కూడా పరివర్తన చేసేస్తుంది. అందువలనే ఈనాటి ప్రపంచ జనులు చూడాలను కుంటున్నారు అని చెప్పాను. అందువలన టీచర్స్ యొక్క విశేష కర్తవ్యం ఇదే. చేసి చూపించాలి అంటే మారి చూపించాలి. అర్ధమైందా?

**సదా స్వరాత్మల పట్ల పరోపకారి ఆత్మలకి, సదా సత్యమైన మనస్సుతో యజమానికి రాజీ అయ్యే ఆత్మలకి, విశాలమైన బుద్ధి మరియు సత్యమైన మనస్సు బేలన్స్ ఉంచునేవారికి, సదా స్వయాన్ని విశ్వపరివర్తనకు నిమిత్తంగా చేసేవారికి, స్వపరివర్తన చేసుకునే శ్రేష్ట ఆత్మలకి, శ్రేష్టసేవాధారిగా భావించి ముందుకు వెళ్ళేవారికి - నలువైపుల ఉన్న విశేషమైన పిల్లలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు నమస్తే.**

## తనువు, మనస్సు, ధనం మరియు జనం ద్వారా భాగ్యం ...... 19-11-89

ఈరోజు సత్యమైన భగవంతుడు తన యొక్క సత్యమైన కుమారీ కుమారులను చూస్తున్నారు. బాబాని సత్యం అని అంటారు. అందువలనే బాప్‌దాదా ద్వారా స్థాపన అయిన యుగం పేరు కూడా సత్యయుగం. సత్యానికి సదా శ్రేష్ట మహిమ ఉంటుంది. సత్యమైన తండ్రి ద్వారా సత్యనారాయణునిగా అయ్యేటందుకు సత్య కథను వింటున్నారు. ఇటువంటి సత్యమైన భగవంతుడు తన పిల్లలను చూస్తున్నారు - ఎంతమంది పిల్లలు సత్యమైన భగవంతుడిని రాజీ చేసుకున్నారు? సత్యమైన భగవంతునికి అన్నింటికంటే పెద్ద విశేషత - దాత, విధాత, వరదాత. రాజీ చేసుకున్న పిల్లల గుర్తు - సదా దాత వారికి రాజీ కనుక అటువంటి ఆత్మలు స్వయాన్ని జ్ఞాన ఖజానా, శక్తుల ఖజానా, గుణాల ఖజానా ఇలా ఖజానాలన్నింటితో సంపన్నంగా అనుభవం చేసుకుంటారు. ఎప్పుడూ కూడా స్వయాన్ని ఖాళీగా భావించరు. ఏ గుణం లేదా శక్తి లేదా జ్ఞాన యొక్క గుహ్య రహస్యం నుండి వంచితంగా ఉండరు. గుణాలలో లేదా శక్తులలో శాతం ఉండవచ్చు కానీ ఏ గుణం లేదా శక్తి లేకపోవటం అనేది ఉండదు. సమయానుసారం కొంతమంది పిల్లలు అంటారు - నాలో మిగతా శక్తులన్నీ ఉన్నాయి కానీ ఈ శక్తి లేదా గుణం లేదు అని; కానీ వీరికి లేదు అనే మాట నిషేదం. దాత యొక్క పిల్లలు అంతటి ధనపతులుగా ఉంటారు. అంటే నిండుగా లేదా

Created by Universal Document Converter

సంపన్నంగా ఉంటారు. రెండవ మహిమ – భాగ్యవిధాత, భాగ్యవిధాత భగవంతుడు రాజీ అయిన దానికి గుర్తు – మాస్టర్ భాగ్యవిధాతలైన పిల్లల మస్తకంలో సదా భాగ్యసితార మెరుస్తూ ఉంటుంది. అంటే వారి ముఖం మరియు మూర్తి ద్వారా సదా ఆత్మిక మెరుపు కనిపిస్తుంది. వారి మూర్తి ద్వారా సదా రాజీగా ఉండే కవళికలు కనిపిస్తాయి. ముఖం సదా ఆత్మీయంగా అనుభవం అవుతుంది – దీనినే మస్తకంపై మెరిసే భాగ్యసితార అని అంటారు. ప్రతి విషయంలో తనువు, మనస్సు, ధనం మరియు జనం నాలుగు రూపాలుగా తమ భాగ్యాన్ని అనుభవం చేసుకుంటారు. ఏ ఒక్క భాగ్యం యొక్క ప్రాప్తి లోటుగా కనిపించదు. నా భాగ్యంలో మూడు విషయాలు బావున్నాయి కానీ ఒకటి మాత్రం లోటుగా ఉంది అనే విషయం ఉండదు.

**తనువు ద్వారా భాగ్యం** – తనువు యొక్క ఖాతా అప్పుడప్పుడు ప్రాప్తి లేదా పురుషార్థ మార్గంలో విఘ్నం అనేది అనుభవం అవ్వదు. తనువు ఎప్పుడూ కూడా సేవ నుండి వంచితం అవ్వనివ్వదు. కర్మభోగం యొక్క సమయంలో కూడా ఇటువంటి భాగ్యవాన్ ఆత్మ ఏదొక రకమైన సేవకి నిమిత్తమవుతారు. కర్మభోగాన్ని పూర్తి చేసుకుంటారు కానీ కర్మభోగానికి వశమై అరవరు. అరవటం అంటే కర్మభోగాన్ని మాటిమాటికి వర్ణన చేయటం లేదా మాటిమాటికి కర్మభోగం వైపే బుద్ధి మరియు సమయాన్ని ఉపయోగించటం. చిన్న విషయాన్ని పెద్దగా విస్తారం చేయటాన్నే అరవటం అని అంటారు. పెద్ద విషయాన్ని కూడా జ్ఞానం యొక్క సారం ద్వారా సమాప్తి చేసుకోవటాన్ని కర్మభోగాన్ని పూర్తి చేసుకోవటం అంటారు. యోగి జీవితం కొరకు చిన్న కర్మభోగం అయినా, పెద్ద కర్మభోగం అయినా కానీ దానిని వర్ణన చేయకండి, ఈ విషయాన్ని సదా స్మృతిలో ఉంచుకోండి. కర్మభోగం యొక్క కథను విస్తారం చేయకండి, ఎందుకంటే వర్ణన చేయటంలో సమయం మరియు శక్తి అటువైపే ఉపయోగిస్తారు కనుక ఆరోగ్యాభిమానిగా అయిపోతారు కానీ ఆత్మాభిమానిగా ఉండరు. ఈ ఆరోగ్యాభిమానమే ఆత్మిక శక్తిని నెమ్మదినెమ్మదిగా బలహీనం చేసేస్తుంది. అందువలన ఎప్పుడూ కూడా ఎక్కువగా వర్ణన చేయకండి. యోగి జీవితం అంటే కర్మభోగాన్ని కర్మయోగంలోకి పరివర్తనచేసుకోవటం. తనువు యొక్క భాగ్యానికి గుర్తులివి **మనస్సు యొక్క భాగ్యం** – మనస్సు సదా హర్షితంగా ఉంటుంది ఎందుకంటే భాగ్యం ప్రాప్తించిన దానికి గుర్తు – హర్షితంగా ఉండటం, సంపన్నంగా ఉన్నవారు సదా మనస్సుతో నవ్వుతూ ఉంటారు. మనస్సు యొక్క భాగ్యవంతులు సదా కోరిక అంటే ఏమిటో తెలియని స్థితిలో ఉంటారు. భాగ్యవిధాత రాజీ అయిన కారణంగా, సర్వ ప్రాప్తులతో సంపన్నంగా అనుభవం చేసుకుంటారు కనుక మనస్సు యొక్క తగుల్పాటు లేదా లొంగుబాటు వ్యక్తి లేదా వస్తువుపై ఉండదు. దీనినే సార రూపంలో మన్మనాభవ! అని అంటారు. మనస్సుని బాబా వైపు జోడించటంలో శ్రమ అనిపించదు. మనస్సు సహజంగానే బాబా ప్రేమ ప్రపంచంలో ఉంటుంది. ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు ఈ అనుభూతినే మనస్సు యొక్క భాగ్యం అని అంటారు. **ధనం యొక్క భాగ్యం** – జ్ఞాన ధనం సరే కానీ స్థూల ధనానికి కూడా విలువ ఉంది. ధనం యొక్క భాగ్యం అంటే బ్రాహ్మణ జీవితంలో లక్షాధికారి లేదా కోటీశ్వరులు అవ్వటం కాదు. ధనం యొక్క భాగ్యానికి గుర్తు – సంగమయుగంలో బ్రాహ్మణాత్మలైన మీరు తినటానికి, త్రాగడానికి మరియు విశ్రాంతిగా ఉండటానికి చాలినంత ధనం ఉంటే చాలు. దీనితో పాటు సేవ చేయటానికి కూడా ధనం కావాలి. సేవ కోసం ధనం విషయంలో కూడా ఎప్పుడూ లోటు రాదు, పెనుగులాడనవసరం లేదు. సేవా సమయానికి ఎలాగైనా, ఎక్కడి నుండి

Created by Universal Document Converter

అయినా భాగ్యవిధాత బాబా ఆ సమయానికి ఎవరొకరిని నిమిత్తం చేసేస్తారు. ధనం యొక్క భాగ్యవంతులు ఎప్పుడూ కూడా పేరు ప్రతిష్టల కోసం సేవ చేయరు. పేరు ప్రతిష్టల కోరిక ఉంటే అటువంటి సమయంలో భాగ్యవిధాత సహయోగం ఇవ్వలేరు. అవసరం మరియు కోరికకు రాత్రికి పగలుకి ఉన్నంత తేడా ఉంది. సత్యమైన మనస్సు ఉంటే నిజంగా అవసరం అయితే ఏ సేవాకార్యంలో అయినా ఆ కార్యం సఫలం అవుతుంది, అంతే కాదు భండారీ మరింత నిండుగా అయిపోతుంది, ఆ కార్యం పూర్తి అవ్వటమే కాకుండా ఇంకా మిగులుతుంది. అందువలనే శివుని భండారా మరియు భండారీ సదా సంపన్నం అని మహిమ చేస్తారు. సత్యమైన మనస్సు గల వారికి సత్యమైన యజమాని రాజీ అయిన దానికి గుర్తు - భండారా మరియు భండారీ కూడా నిండుగా ఉంటాయి. ధనం యొక్క భాగ్యానికి గుర్తు ఇదే. విస్తారం అయితే చాలా ఉంది కానీ సారం చెప్తున్నాను. జనం ద్వారా భాగ్యం - జనం అంటే బ్రాహ్మణ పరివారం లేదా లౌకిక పరివారం. లౌకిక సంబంధంలోకి వచ్చే ఆత్మలు లేదా అలౌకిక సంబంధంలోకి వచ్చే ఆత్మలు. జనం ద్వారా భాగ్యవంతులైన వారి మొదటి గుర్తు - జనం ద్వారా సదా స్నేహం మరియు సహయోగం ప్రాప్తిస్తూ ఉంటుంది. తక్కువలో తక్కువ 95% ఆత్మల ద్వారా ప్రాప్తి యొక్క అనుభవం తప్పక అవుతుంది. ఇంతకు ముందు కూడా చెప్పాను - 5% ఆత్మల ద్వారా కర్మలఖాతా పూర్తి అవుతుంది. అందువలన వారి ద్వారా ఒకొక్కసారి స్నేహం లభిస్తుంది, ఒకొక్కసారి పరీక్ష జరుగుతుంది. కానీ 5% కంటే మించకూడదు. ఇటువంటి ఆత్మల ద్వారా కూడా నెమ్మదినెమ్మదిగా శుభ భావన, శుభ కామన ద్వారా ఖాతాను పూర్తి చేసుకుంటూ ఉండండి. ఖాతా పూర్తి అయిపోతే ఖాతాపుస్తకం కూడా పూర్తయిపోతుంది. అప్పుడు ఒక ఏ ఖాతా ఉండనే ఉండదు. కనుక జనం ద్వారా భాగ్యవాన్ ఆత్మకి గుర్తు - జనం ద్వారా మిగిలిపోయిన లెక్కలఖాతాను సహజంగా పూర్తి చేసుకోవటం మరియు 95% ఆత్మల ద్వారా సదా స్నేహం మరియు సహయోగాన్ని అనుభవం చేసుకోవటం. జనం ద్వారా భాగ్యం పొందే ఆత్మ జనుల సంబంధ సంపర్కాలల్లోకి వస్తూ సదా ప్రసన్నంగా ఉంటుంది. ప్రశ్నచిత్‌గా ఉండరు, ప్రసన్నచిత్‌గా ఉంటారు. ఇలా ఎందుకు చేస్తారు లేదా ఎందుకు అంటారు, ఈ విషయంలా ఇలా కాదు అలా ఉండాలి... చిత్తంలో ఇలాంటి ప్రశ్నలు ఉత్పన్నం అయ్యేవారినే ప్రశ్నచిత్ అని అంటారు. ప్రశ్నచిత్‌లు ఎప్పుడూ కూడా ప్రసన్నంగా ఉండలేరు. వారి చిత్తంలో సదా ఎందుకు? అనే ప్రశ్నల వరుస ఉంటుంది, ఆ వరుసని సమాప్తి చేసుకోవటంలోనే సమయం గడిచిపోతుంది. ఈ వరుస ఎలా ఉంటుందంటే మీరు దానిని వదలాలని అనుకున్నా కానీ వదలలేరు, సమయం ఉపయోగించవలసే ఉంటుంది. ఎందుకంటే ఈ వరుసని రచించిన రచయిత మీరు. రచన రచిస్తే పాలన కూడా చేయవలసి ఉంటుంది కదా, పాలన నుండి తప్పించుకోలేరు. ఎంత బలహీనులు అయిపోయినా కానీ సమయం మరియు శక్తిని వాటి కోసం వినియోగించవలసి ఉంటుంది. అందువలన ఈ వ్యర్థ రచనను అదుపు చేయండి. వీటి పుట్టుకను నియంత్రించండి. అర్థమైందా? ధైర్యం ఉందా? పిల్లలు గురించి ప్రజలు అంటూంటారు - ఈశ్వరుడు ఇస్తున్నాడు, దీనిలో మా పొరపాటు ఏమీ లేదు. అదేవిధంగా బ్రాహ్మణాత్మలు ఇది డ్రామాలో నిర్ణయించబడి ఉంది అని అంటున్నారు. కానీ డ్రామా యొక్క మాస్టర్ రచయితలు, మాస్టర్ జ్ఞాన సాగరులై ప్రతి కర్మను శ్రేష్టంగా చేసుకుంటూ ఉండండి. మంచిది. టీచర్స్ విన్నారా! సత్యమైన భగవంతుడు మీకు ఎంత రాజీ అయ్యారో ఆ రహస్యాన్ని

Created by Universal Document Converter

విన్నారు కదా! రహస్యం వినటం ద్వారా టీచర్స్ అందరు రహస్యయుక్తంగా అయ్యారా లేక ఈ భాగ్యం నాలో లోపంగా ఉంది అని భావిస్తున్నారా? అప్పుడప్పుడు ధనం యొక్క పెనుగులాటలో, అప్పుడప్పుడు జనం యొక్క పెనుగులాటలో... ఇటువంటి జీవితాన్ని అనుభవం చేసుకోవటం లేదు కదా! అందరి కోసం మరియు విశేషంగా టీచర్స్ కోసం ఒక సూక్తి చెప్పాను కదా - ప్రతి విషయంలో బాబా యొక్క శ్రీమతానుసారం చిత్తం, చిత్తం అని అంటూ ఉండండి. పిల్లలు చిత్తం! అని అన్నారంటే బాబా పిల్లల ముందు ప్రత్యక్షం అవ్వటం. భగవంతుడు హాజరైపోతే ఏ విషయంలోనూ లోటు ఉండదు, సదా సంపన్నం అయిపోతారు. దాత మరియు భాగ్యవిధాత రెండు ప్రాప్తుల యొక్క భాగ్య సితార మస్తకంలో మెరుస్తూ ఉంటుంది. టీచర్స్‌కి అయితే డ్రామానుసారం చాలా భాగ్యం లభించింది. రోజంతా బాబా మరియు సేవ తప్ప మరే పని ఉంది! వ్యాపారమే ఇది. ప్రవృత్తిలో ఉన్నవారికి అయితే ఎంతగా సంభాళించుకోవలసి ఉంటుంది! మీకు అయితే ఒకటే పని, అనేక విషయాల నుండి స్వతంత్ర పక్షులు. మీ భాగ్యాన్ని అర్థం చేసుకుంటున్నారా? బంగారు పంజరాలు లేదా వజ్ర పంజరాలు ఏవీ తయారు చేసుకోవటం లేదు కదా? తయారుచేసుకునేది మీరే చిక్కుకునేది మీరే. బాబా అయితే స్వతంత్ర పక్షిగా తయారుచేశారు. చాలా - చాలా - చాలా అదృష్టవంతులు. అర్థమైందా? ప్రతి ఒక్కరికీ భాగ్యం యొక్క విశేషత తప్పక లభించింది. ప్రవృత్తి మార్గం వారి విశేషత వారిది, టీచర్స్ విశేషత టీచర్స్‌ది, గీతాపాఠశాలల వారి విశేషత వారిది ఇలా మీ మీ భిన్న భిన్న విశేషతలతో అందరూ విశేషాత్మలే. కానీ సేవాకేంద్రంలో ఉండే నిమిత్త టీచర్స్‌కి చాలా మంచి అవకాశం. మంచిది.

**సదా సర్వ రకాల భాగ్యాన్ని అనుభవం చేసుకునే అనుభవీ ఆత్మలకు, సదా ప్రతి అడుగులో చిత్తం అనే వారికి, బాబా సహాయానికి అధికారులైన శ్రేష్టాత్మలకు, సదా ప్రశ్నచిత్‌కి బదులు ప్రసన్నచిత్‌గా ఉండేవారికి, ప్రశంసాయోగ్యులైన యోగి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## వరదాతను రాజీ చేసుకునే సహజ విధి ..... 23 -11-89

ఈరోజు వరదాత తండ్రి తన వరదాని పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. వరదాత యొక్క పిల్లలు అందరూ వరదానులే కానీ నెంబర్‌వారీ. వరదాత పిల్లలందరి జోలెను వరదానాలతో నింపి ఇస్తున్నారు. అయినా కానీ నెంబర్ ఎందుకు? వరదాత ఇవ్వటంలో నెంబర్‌వారీగా ఇవ్వటం లేదు; ఎందుకంటే వరదాత దగ్గర తరగని వరదానాలు ఉన్నాయి. ఎవరు ఎంత తీసుకోవాలనుకుంటే అంత తీసుకోవచ్చు. ఖజానా అంతా తెరిచే ఉంది. ఇలా తెరిచి ఉన్న ఖజానా నుండి కొంతమంది పిల్లలు సర్వవరదానాలతో సంపన్నం అవుతున్నారు, కొంతమంది శక్తిననుసరించి సంపన్నంగా అవుతున్నారు.వరదానాలను నింపేటందుకు అన్నింటికంటే భోళా రూపం వరదాతదే. ఇంతకు ముందు కూడా చెప్పాను - దాత, భాగ్యవిధాత మరియు వరదాత. ఈ మూడు రూపాలలో వరదాతరూపాన్ని భోళానాథుని రూపం అంటారు. ఎందుకంటే వరదాత చాలా త్వరగా రాజీ అయిపోతారు. కేవలం రాజీ చేసుకునే విధిని తెలుసుకుంటే సిద్ధి అంటే వరదానాలతో జోలెను

Created by Universal Document Converter

విన్నారు కదా! రహస్యం వినటం ద్వారా టీచర్స్ అందరు రహస్యయుక్తంగా అయ్యారా లేక ఈ భాగ్యం నాలో లోపంగా ఉంది అని భావిస్తున్నారా? అప్పుడప్పుడు ధనం యొక్క పెనుగులాటలో, అప్పుడప్పుడు జనం యొక్క పెనుగులాటలో... ఇటువంటి జీవితాన్ని అనుభవం చేసుకోవటం లేదు కదా! అందరి కోసం మరియు విశేషంగా టీచర్స్ కోసం ఒక సూక్తి చెప్పాను కదా - ప్రతి విషయంలో బాబా యొక్క శ్రీమతానుసారం చిత్తం, చిత్తం అని అంటూ ఉండండి. పిల్లలు చిత్తం! అని అన్నారంటే బాబా పిల్లల ముందు ప్రత్యక్షం అవ్వటం. భగవంతుడు హాజరైపోతే ఏ విషయంలోనూ లోటు ఉండదు, సదా సంపన్నం అయిపోతారు. దాత మరియు భాగ్యవిధాత రెండు ప్రాప్తుల యొక్క భాగ్య సితార మస్తకంలో మెరుస్తూ ఉంటుంది. టీచర్స్‌కి అయితే డ్రామానుసారం చాలా భాగ్యం లభించింది. రోజంతా బాబా మరియు సేవ తప్ప మరే పని ఉంది! వ్యాపారమే ఇది. ప్రవృత్తిలో ఉన్నవారికి అయితే ఎంతగా సంభాళించుకోవలసి ఉంటుంది! మీకు అయితే ఒకటే పని, అనేక విషయాల నుండి స్వతంత్ర పక్షులు. మీ భాగ్యాన్ని అర్థం చేసుకుంటున్నారా? బంగారు పంజరాలు లేదా వజ్ర పంజరాలు ఏవీ తయారు చేసుకోవటం లేదు కదా? తయారుచేసుకునేది మీరే చిక్కుకునేది మీరే. బాబా అయితే స్వతంత్ర పక్షిగా తయారుచేశారు. చాలా - చాలా - చాలా అదృష్టవంతులు. అర్థమైందా? ప్రతి ఒక్కరికీ భాగ్యం యొక్క విశేషత తప్పక లభించింది. ప్రవృత్తి మార్గం వారి విశేషత వారిది, టీచర్స్ విశేషత టీచర్స్‌ది, గీతాపాఠశాలల వారి విశేషత వారిది ఇలా మీ మీ భిన్న భిన్న విశేషతలతో అందరూ విశేషాత్మలే. కానీ సేవాకేంద్రంలో ఉండే నిమిత్త టీచర్స్‌కి చాలా మంచి అవకాశం. మంచిది.

**సదా సర్వ రకాల భాగ్యాన్ని అనుభవం చేసుకునే అనుభవీ ఆత్మలకు, సదా ప్రతి అడుగులో చిత్తం అనే వారికి, బాబా సహాయానికి అధికారులైన శ్రేష్టాత్మలకు, సదా ప్రశ్నచిత్‌కి బదులు ప్రసన్నచిత్‌గా ఉండేవారికి, ప్రశంసాయోగ్యులైన యోగి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## వరదాతను రాజీ చేసుకునే సహజ విధి ..... 23 -11-89

ఈరోజు వరదాత తండ్రి తన వరదాని పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. వరదాత యొక్క పిల్లలు అందరూ వరదానులే కానీ నెంబర్‌వారీ. వరదాత పిల్లలందరి జోలెను వరదానాలతో నింపి ఇస్తున్నారు. అయినా కానీ నెంబర్ ఎందుకు? వరదాత ఇవ్వటంలో నెంబర్‌వారీగా ఇవ్వటం లేదు; ఎందుకంటే వరదాత దగ్గర తరగని వరదానాలు ఉన్నాయి. ఎవరు ఎంత తీసుకోవాలనుకుంటే అంత తీసుకోవచ్చు. ఖజానా అంతా తెరిచే ఉంది. ఇలా తెరిచి ఉన్న ఖజానా నుండి కొంతమంది పిల్లలు సర్వవరదానాలతో సంపన్నం అవుతున్నారు, కొంతమంది శక్తిననుసరించి సంపన్నంగా అవుతున్నారు.వరదానాలను నింపేటందుకు అన్నింటికంటే భోళా రూపం వరదాతదే. ఇంతకు ముందు కూడా చెప్పాను - దాత, భాగ్యవిధాత మరియు వరదాత. ఈ మూడు రూపాలలో వరదాతరూపాన్ని భోళానాథుని రూపం అంటారు. ఎందుకంటే వరదాత చాలా త్వరగా రాజీ అయిపోతారు. కేవలం రాజీ చేసుకునే విధిని తెలుసుకుంటే సిద్ధి అంటే వరదానాలతో జోలెను

Created by Universal Document Converter

నింపుకోవటం చాలా సహజం, వరదాతను రాజీ చేసుకునే అన్నింటికంటే సహజమైన విధి ఏమిటో తెలుసా? వరదాతకు అన్నింటికంటే ప్రియంగా ఏది అనిపిస్తుంది? వరదాతకి ఒకటి అనే మాట చాలా ప్రియమనిపిస్తుంది. ఏ పిల్లలైతే ఆది నుండి ఇప్పటి వరకు ఏకవ్రతగా ఉంటారో వారు వరదాతకి అతి ప్రియం. ఏకవ్రత అంటే కేవలం పతివ్రత కాదు; సర్వ సంబంధాలతో ఏకవ్రత. సంకల్పంలో, స్వప్నంలో కూడా రెండవవారు ఉండరు. ఏకవ్రత అంటే వృత్తిలో సదా ఒక్కరే ఉంటారు. నాకు ఒక్క శివబాబా తప్ప ఇంకెవ్వరూ లేరు అనే ఈ వ్రతాన్ని పక్కాగా తీసుకున్నారు. కొంతమంది పిల్లలు ఏకవ్రతగా అవ్వటంలో చాలా చతురత చేస్తున్నారు. ఏమి చతురత? బాబాకే మధురమైన మాటలు చెప్తున్నారు – తండ్రి, టీచర్, సద్గురువుగా నీతోనే జోడిస్తున్నాం బాబా కానీ సాకార శరీరధారులం కనుక సాకార ప్రపంచంలో ఉన్నాం కనుక సేవ కోసం లేదా సహయోగం కోసం, సలహాలు ఇవ్వడానికి సాకారంగా సఖి లేదా సఖుడు తప్పక కావాలి అని అంటున్నారు. ఎందుకంటే బాబా నిరాకారి మరియు ఆకారి కాబట్టి సేవలో తోడు కావాలి, మరేమీ కాదు అంటున్నారు. నిరాకారి లేదా ఆకారిని కలుసుకోవాలంటే స్వయం కూడా నిరాకారి. ఆకారి స్థితిలో స్థితులవ్వవలసి ఉంటుంది. అది అప్పుడప్పుడు కష్టం అనిపిస్తుంది. అందుకని సమయాన్నినుసరించి సాకారతోడు కావాల్సి వస్తుంది అంటున్నారు. బుద్ధిలో చాలా విషయాలు నిండుగా ఉంటే ఏమి చేస్తారు? వినేవారు ఎవరైనా కావాలి కదా! కానీ ఏకవ్రత ఆత్మకి అటువంటి భారవంతమైన విషయాలు ఏమీ ఉండవు. ఒకవైపు బాబాని చాలా సంతోషపెడుతున్నారు అంటే నువ్వే సదా నా వెంట ఉంటావు, సదా నువ్వే నా తోడు అంటారు అయితే మరలా ఆ సమయంలో బాబా ఎక్కడికి వెళ్ళిపోతున్నారు. బాబా వెళ్ళిపోతున్నారా లేక మీరే దూరం అయిపోతున్నారా? సదా తోడు ఉంచుకుంటున్నారా లేక 6 లేదా 8 గంటలు తోడు ఉంచుకుంటున్నారా? ప్రతిజ్ఞ ఏమిటి? నీతోనే ఉన్నాం, నీతోనే ఉంటాం, నీతోనే వెళ్తాం ఈ ప్రతిజ్ఞ పక్కాయే కదా? కల్పం అంతా కలిసే పాత్ర అభినయిస్తాం అని బ్రహ్మాబాబాతో ప్రతిజ్ఞ చేశారు కదా! ఇలా ప్రతిజ్ఞ చేసిన తర్వాత కూడా సాకారంలో మరెవరైనా కావాలా? బాబా దగ్గర అందరి జాతకాలు ఉంటాయి. నువ్వే మా తోడు అని బాబా ముందు అంటారు. కానీ పరిస్థితి వచ్చినప్పుడు ఇది ఇలా అవుతుంది, ఇంతగా అవసరమే అని బాబాకి అర్థం చేయించడానికి ప్రయత్నిస్తారు. అటువంటి వారిని ఏకవ్రత అంటారా? తోడు కావాలనుకుంటే అందరూ తోడే కానీ విశేషంగా ఎవరూ తోడు కాదు అటువంటి వారినే ఏకవ్రత అని అంటారు. వరదాతకు ఇటువంటి పిల్లలు చాలా ఇష్టం. ఇటువంటి పిల్లల యొక్క భాద్యతలన్నీ వరదాత అయిన బాబా స్వయంగా తనపై పెట్టుకుంటారు. ఇటువంటి వరదాని ఆత్మలు ప్రతి సమయం, ప్రతి పరిస్థితిలో వరదానాల ప్రాప్తితో సంపన్న స్థితిని అనుభవం చేసుకుంటారు మరియు ఆ పరిస్థితిని సహజంగా దాటేస్తారు మరియు పాస్‌విత్‌ఆనర్ అయిపోతారు. వరదాత మన బాధ్యతలన్నీ తీసుకునేటందుకు తయారుగా ఉంటే మరలా భాధ్యతను మీపై ఎందుకు పెట్టుకుంటున్నారు? బాధ్యత మీదిగా భావిస్తున్నారు అందువలనే పరిస్థితిలో పాస్‌విత్‌ఆనర్ కాలేకపోతున్నారు, తోయటం ద్వారా పాస్ అవుతారు. ఎవరొక తోడు అనే తోపుడు కావాలి. బ్యాటరీ పూర్తిగా చార్జ్ అయ్యి లేకపోతే కారుని తోయటం ద్వారా స్టార్ట్ చేస్తారు కదా! కారుని ఒక్కరు తోయరు, ఎవరైనా తోడు కావాలి, అందువలనే నెంబరువారీ వరదానిగా అవుతున్నారు. వరదాతకి అయితే ఏకవ్రత అనే మాట ఇష్టం. ఒకే బలం, ఒకే నమ్మకం. నమ్మకం ఒకరిపై,

Created by Universal Document Converter

బలం కోసం మరొకరు అని అనరు. ఒకే బలం, ఒకే నమ్మకం అనే అంటారు. మరియు వెనువెంట ఒకే మతం ఉండాలి; మన్మతం కానీ, పరమతం కానీ ఉండకూడదు. ఏకీరసంగా ఉండాలి. వ్యక్తి లేదా వైభవాల యొక్క రసాలు ఏమీ ఉండకూడదు. ఈవిధంగా ఏకత, ఏకాంతప్రియులుగా ఉండాలి. ఈ ఒకటి అనే మాటే ఇష్టం కదా? ఇలా మిగిలినవి కూడా తీయాలి. బాబా ఎంత అమాయకుడంటే కేవలం ఒకటిలోనే రాజీ అయిపోతాడు. ఇటువంటి భోళానాథుడైన వరదాతను రాజీ చేసుకోవటం కష్టం అనిపిస్తుందా? కేవలం ఒకటి అనే పాఠాన్ని పక్కా చేసుకోండి. 5,6 లోకి వెళ్ళాల్సిన అవసరంలేదు. వరదాతను రాజీ చేసుకునే వారు అమృతవేళ నుండి రాత్రి వరకు ప్రతి దినచర్యలో, కర్మలో వరదానాల ద్వారానే పాలింపబడతారు. వరదానాల ద్వారానే నడుస్తారు మరియు ఎగురుతారు ఇటువంటి వరదాని ఆత్మలకు మనసు ద్వారా కానీ, సంబంధం సంపర్కాల ద్వారా ఎప్పుడూ ఏ కష్టాన్ని అనుభవం చేసుకోరు. ప్రతీ సంకల్పంలో, ప్రతీ సెకండు, ప్రతీ కర్మలో, ప్రతీ అడుగులో వరదాతని, వరదానాలని సదా సమీపంగా, సమ్ముఖంగా సాకారరూపంలో అనుభవం చేసుకుంటారు. సాకారంగా మాట్లాడుతున్నట్లు అనుభవం చేసుకుంటారు. శ్రమని అనుభవం అవ్వదు. అటువంటి వరదాని ఆత్మకి ఒక విశేష వరదానం ప్రాప్తిస్తుంది అది ఏమిటంటే వారు నిరాకారి, ఆకారి బాబాను సాకారంగా అనుభవం చేయించగలరు. ఇటువంటి వరదానులకు వరదాత సదా హాజరై పోతారు. వరదాతని రాజీ చేసుకునే విధి మరియు సిద్ధి విన్నారా? సెకనులో చేయగల్గుతున్నారా? ఒకటిలో రెండు కలపకూడదు అంతే. ఒకటి అనే పాఠం యొక్క విస్తారం తర్వాత వినిపిస్తాను. బాప్‌దాదా దగ్గర పిల్లలందరి యొక్క చరిత్ర ఉంది మరియు చతురత కూడా ఉంది. రిజల్ట్ (ఫలితం) అంతా బాప్‌దాదా దగ్గర ఉంది, చతురతతో కూడిన విషయాలు కూడా చాలా ఉన్నాయి. క్రొత్త క్రొత్త మాటలు చెప్తుంటే వింటూ ఉంటారు. బాప్‌దాదా పేర్లు చెప్పటం లేదు కనుక బాబాకి తెలియదు అనుకుంటున్నారు. అయినా కానీ బాబా మరలా అవకాశం ఇస్తూ ఉంటారు. ఈ పిల్లలు అసలు తెలివితో అమాయకులు అని అనుకుంటారు. ఇటువంటి అమాయకులుగా అవ్వకండి.

**పిల్లలందరికీ సదా సహజంగా నడిచే సిద్ధిని పొందే సహజయుక్తి ఏదైతే చెప్పానో దానిని ప్రయోగంలోకి తీసుకువచ్చే ప్రయోగి మరియు సహజయోగులకు, సదా వరదాత యొక్క వరదానాలతో సంపన్నంగా ఉండే వరదానీ పిల్లలకు, సదా ఒకటి అనే పాఠాన్ని ప్రతీ అడుగులో సాకార స్వరూపంలోకి తీసుకువచ్చేవారికి, సదా నిరాకారి, ఆకారి బాబా యొక్క సాకారతోడుగా అనుభవం చేసుకుని సదా సాకార స్వరూపంగా బాబా హాజరయినట్లుగా అనుభవం చేసుకునేవారికి, సదా వరదాని పిల్లలకి, దాత, భాగ్యవిధాత, వరదాత అయిన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# శుభభావన, శుభకామనల యొక్క సూక్ష్మ సేవ ...... 27-11-89

ఈరోజు విశ్వకళ్యాణకారి బాప్‌దాదా తనకు తోడుగా ఉండే విశ్వకళ్యాణకారి పిల్లలను చూస్తున్నారు. పిల్లలందరూ బాబా యొక్క విశ్వకళ్యాణకార్యంలో నిమిత్త సహాయకులు. విశ్వంలో అలజడిలో ఉన్న ఆత్మలందరికీ కళ్యాణం జరగాలి అని అందరి మనస్సులో సదా ఇదే సంకల్పం ఉంటుంది. నడుస్తూ, తిరుగుతూ, ఏ కర్మ చేస్తున్నా కానీ మనస్సులో ఇదే శుభభావన ఉంటుంది. భక్తిమార్గంలో కూడా భావన ఉంటుంది. కానీ భక్తాత్మలకి విశేషంగా అల్పకాలిక కళ్యాణం యొక్క భావన ఉంటుంది. కానీ జ్ఞానీ ఆత్మలైన మీది అయితే జ్ఞానయుక్తమైన కళ్యాణ భావన. ఆత్మలపట్ల సదాకాలికమైన మరియు సర్వకళ్యాణకారి భావన ఉంటుంది. మీ భావన వర్తమానం మరియు భవిష్యత్ కొరకు ఉంటుంది - ప్రతీ ఆత్మ అనేక జన్మలకు సుఖీగా అవ్వాలి మరియు ప్రాప్తులతో సంపన్నం అవ్వాలి. ఎందుకంటే అవినాశి బాబా ద్వారా ఆత్మలకు అవినాశి వారసత్వం లభించింది. మీ భావనకు ఫలితంగా విశ్వ ఆత్మలను పరివర్తన చేస్తుంది మరియు మున్ముందు ప్రకృతి కూడా పరివర్తన అయిపోతుంది. ఆత్మలైన మీ శ్రేష్టభావన ఇంత శ్రేష్ట ఫలాన్ని ఇచ్చేది. అందువలనే విశ్వకళ్యాణకారి ఆత్మలు అనే మహిమ ఉంది. మీ శుభభావనకు ఇంత గొప్పతనం ఉంది, తెలుసా? మీ శుభభావనని సాధారణరీతిలో కార్యంలో ఉపయోగిస్తున్నారా లేక గొప్పతనాన్ని తెలుసుకుని నడుస్తున్నారా? ప్రపంచం వారు కూడా శుభభావన అనే మాటను వాడతారు. కానీ మీ శుభభావన కేవలం శుభమైనదే కాదు శక్తిశాలి కూడా ఎందుకంటే మీరు సంగమయుగి శ్రేష్ట ఆత్మలు, సంగమయుగానికి డ్రామానుసారం ప్రత్యక్షఫలం లభించే వరదానం ఉంది. అందువలనే మీ భావన యొక్క ప్రత్యక్షఫలం ఆత్మలకి లభిస్తుంది. ఏ ఆత్మలు మీ సంబంధ సంపర్కాలలోకి వచ్చినా వారు ఆ సమయంలోనే శాంతి లేదా స్నేహం యొక్క ఫలాన్ని అనుభవం చేసుకుంటారు.

శుభభావన అనేది శుభకామన లేకుండా రాదు. ఈ ఆత్మ కూడా వారసత్వానికి అధికారిగా అయిపోవాలి అని ప్రతీ ఆత్మ పట్ల సదా దయ ఉండాలి. ఈ ఆత్మ కూడా మన ఈశ్వరీయ పరివారంలోనిదే కానీ వంచితంగా ఎందుకు ఉంది అని ప్రతి ఆత్మ పట్ల జాలి ఉంటుంది. శుభకామన ఉంటుంది కదా? శుభభావన, శుభకామన ఈ రెండూ సేవకు పునాది. ఏ ఆత్మకి సేవ చేస్తున్నా కానీ మీలో ఆ ఆత్మపట్ల శుభభావన, శుభకామన లేకపోతే వారికి ప్రత్యక్షఫలం ప్రాప్తించదు. సేవ రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి - నీతి ప్రమాణంగా; రీతిప్రమాణంగా అంటే ఏది విన్నారో అది వినిపించటం, రెండవది - మీ శుభభావన, శుభకామన ద్వారా సేవ చేయటం. మీ శుభభావన బాబాలో కూడా భావనను తీసుకువస్తుంది మరియు బాబా నుండి ఫలం పొందడానికి నిమిత్తమవుతుంది. విజ్ఞాన సాధనాలు దూరంలో ఉన్న ఆత్మలతో సంబంధాన్ని సమీపం చేసేటందుకు నిమిత్తమవుతున్నాయి, మీ మాట, సందేశం, దృశ్యం అన్నీ వారికి చేరిపోతాయి. ఈ విజ్ఞానశక్తి అల్పకాలికంగా సమీపత యొక్క ఫలాన్ని ఇవ్వగలుగుతున్నప్పుడు మీ శాంతి శక్తి యొక్క శక్తిశాలి శుభభావ దూరంలో ఉన్న ఆత్మకు ఫలాన్ని ఇవ్వలేదా? కానీ దీనికి ఆధారం మీలో అంత శాంతిశక్తి జమ అయ్యి ఉండాలి. శాంతిశక్తి ఈ అలౌకిక అనుభూతిని చేయించగలదు. మున్ముందు దీని యొక్క ప్రత్యక్ష రుజువు అనుభవం చేసుకుంటూ ఉంటారు. శుభభావన అంటే శక్తిశాలి సంకల్పం. అన్ని శక్తుల కంటే సంకల్ప వేగం తీవ్రమైనది. సైన్స్

Created by Universal Document Converter

వారు ఎంత వేగవంతమైన సాధనాలు తయారుచేసినా కానీ వాటన్నింటికంటే తీవ్రవేగం సంకల్పానికి ఉంటుంది. ఏ ఆత్మపట్ల అయినా లేదా బేహద్ విశ్వంలోని ఆత్మలపట్ల కానీ శుభ భావన పెట్టుకుంటున్నారు అంటే ఈ ఆత్మకు కళ్యాణం జరగాలి అని శక్తిశాలి, శుభ, శుద్ధసంకల్పం పెట్టుకుంటున్నారు. ఇలా మీలో ఎప్పుడైతే ఈ సంకల్పం, భావన ఉత్పన్నం అవుతుందో అప్పుడు ఆ ఆత్మ నాకు ఎవరి నుండో విశేషంగా శాంతి, శక్తి, సహయోగం లభిస్తున్నాయి అని అనుభవం చేసుకుంటారు. ఇప్పుడు కూడా కొంతమంది పిల్లలు కొన్నికార్యాలలో అనుభవం చేసుకుంటారు – నాకు అంత ధైర్యం లేదా యోగ్యత లేదు కానీ బాప్‌దాదా యొక్క మరింత సహాయంతో ఈ కార్యం సహజంగా సఫలం అయిపోయింది లేదా విఘ్నం సమాప్తి అయిపోయింది. అదేవిధంగా మాస్టర్ విశ్వకళ్యాణకారి ఆత్మలైన మీ సూక్ష్మసేవను ప్రత్యక్ష రూపంలో అనుభవం చేసుకుంటారు. దీనిలో సమయం, సాధనాలు, సంపత్తి అన్నీ తక్కువే అవసరమౌతాయి కానీ మనస్సు, బుద్ధి సదా తేలికగా (ఫ్రీగా) ఉండాలి. చిన్న చిన్న విషయాలలో బుద్ధిని, మనస్సుని బిజీగా ఉంచుతున్నారు అందువలనే సేవ యొక్క సూక్ష్మ వేగం యొక్క లైన్ క్లియర్‌గా ఉండటం లేదు. సాధారణ విషయాలలో మనస్సు, బుద్ధిని బాగా వినియోగిస్తున్నారు. అందువలనే సూక్ష్మసేవ తీవ్రవేగంతో జరగటం లేదు. దీని కొరకు  ఏకాంతం మరియు ఏకాగ్రతపై విశేష ధ్యాస పెట్టాలి.

ఏకాంతప్రియ ఆత్మ ఎంత బిజీగా ఉన్నా కానీ మధ్యమధ్యలో ఒకటి రెండు ఘడియలు తీసి ఏకాంతాన్ని అనుభవం చేసుకుంటుంది. ఏకాంతప్రియ ఆత్మ తన సూక్ష్మశక్తులపై కూడా శక్తిశాలిగా ఉంటారు అంటే మనస్సు, బుద్ధిని ఏ సమయంలో ఎక్కడ కావాలంటే అక్కడ ఉపయోగించగలరు. బయట పరిస్థితులు ఎంత అలజడి ఉన్నా కానీ ఏకాంతప్రియ ఆత్మ ఒకని స్మృతిలో సెకనులో ఏకాగ్రం అయిపోతారు. సముద్రంలో అలలు హోరు చాలా ఉంటుంది. చాలా అలజడి ఉంటుంది కానీ సముద్రం యొక్క అంతంలో ఇవి ఉండవు. అలాగే ఒకని అంతంలోనే జ్ఞాన సాగరం యొక్క అంతంలోకి వెళ్ళిపోతే అలజడి సమాప్తి అయిపోయి ఏకాగ్రం అయిపోతారు. విన్నారా సూక్ష్మసేవ అంటే ఏమిటో? శుభభావన, శుభకామన అనే మాట అందరూ అంటూంటారు కానీ దీని గొప్పతనాన్ని తెలుసుకుని ప్రత్యక్షరూపంలోకి రావటం ద్వారా అనేకాత్మలకు ప్రత్యక్షఫలం యొక్క అనుభూతి చేయించడానికి నిమిత్తులు అవ్వండి.

టీచర్స్ పనే సేవ. టీచర్స్ యొక్క గొప్పతనమే సేవ. సేవ యొక్క ప్రత్యక్ష రుజువు చూపించకపోతే వారిని యోగ్య టీచర్స్ యొక్క జాబితాలో లెక్కించరు. టీచర్స్ యొక్క మహానతయే సేవ. సేవ యొక్క లోతైనరూపాన్ని చెప్పాను. నోటి ద్వారా చేసే సేవ అయితే చేస్తూనే ఉన్నారు కానీ నోటి ద్వారా మరియు మనసు యొక్క శుభభావన ద్వారా రెండు సేవలు వెనువెంట ఉండాలి. మాట మరియు భావన రెండురకాలుగా పనిచేస్తాయి. ఈ సూక్ష్మసేవ యొక్క అభ్యాసం చాలాకాలం నుండి అంటే ఇప్పటి నుండీ ఉండాలి. ఎందుకంటే ముమ్ముందు సేవ యొక్క రూపురేఖ మారనున్నది, అటువంటి సమయంలో సూక్ష్మసేవలో మిమ్మల్ని మీరు నిమగ్నం చేసుకోలేకపోతే బాహ్య పరిస్థితులు బుద్ధిని ఆకర్షితం చేసేస్తాయి. అప్పుడు ఫలితం ఏమి వస్తుంది? స్మృతి మరియు సేవ యొక్క సమానత ఉంచుకోలేరు అందువలన ఇప్పటినుండే మీ మనస్సు, బుద్ధి యొక్క సేవా లైన్‌ని పరిశీలించుకోండి. టీచర్స్‌కి పరిశీలించుకోవటం వస్తుంది కదా! టీచర్స్ ఇతరులకి నేర్పిస్తారు అంటే స్వయానికి తెలిస్తేనే కదా ఇతరులకు నేర్పిస్తారు. అందరూ యోగ్యటీచర్సే కదా. యోగ్యటీచర్

Created by Universal Document Converter

యొక్క విశేషత ఏమిటంటే మనస్సు, వాచా, కర్మణా నిరంతరం ఏదో సేవలో సదా తత్పరులై ఉంటారు, అప్పుడు ఇతర విషయాలు స్వతహాగానే ఖాళీ అయిపోతాయి.

కుమారీలు కూడా వచ్చారు. కుమారీలు అంటే కాబోయే టీచర్స్. అప్పుడే బ్రహ్మకుమారీలు అని అంటారు. ఒకవేళ కాబోయే సేవాధారి కాకపోతే ధనం సంపాదించుకునే కుమారీలు. కుమారీలు ఏం చేస్తారు? ఉద్యోగం అనే గంపను ఎత్తుకుని దమ్మిడీల (ధనం) వెనుక వెళుతున్నారు. బాప్‌దాదాకి కుమారీల గురించి నవ్వు వస్తుంది ఉద్యోగం అనే గంపను నెత్తి మీద పెట్టుకోవటానికి తయారైపోతున్నారు కానీ భగవంతుని ఇంట్లో అంటే సేవాస్థానంలో ఉండే ధైర్యం పెట్టుకోవటం లేదు. ఇటువంటి బలహీన కుమారీలు కాదు కదా! చదువుకుంటూ ఉండవచ్చు కానీ ఉద్యోగం చేయాలా లేక విశ్వసేవ చేయాలా అని లక్ష్యం అయితే ముందు నుండే పెట్టుకుంటారు కదా! ఉద్యోగం చేయటం అంటే స్వయాన్ని పాలన చేసుకోవటం. పాలన చేయడానికి పిల్లలు, బాలలు ఎవరూ లేరు. కానీ స్వయం విశ్రాంతిగా జీవితం గడపటానికి ఉద్యోగం చేస్తారు కానీ విశ్వాత్మలకు బాబా పాలన ఇవ్వాలనే లక్ష్యం పెట్టుకోండి. అనేక ఆత్మలకు నిమిత్తమైతే మీ ఆత్మ యొక్క పాలన ఎంత? అనేకమంది నుండి ఆశీర్వాదాలు తీసుకోవటం ఎంత పెద్ద సంపాదన. ఆ సంపాదన ఐదువేలు లేదా ఐదులక్షలు అవ్వవచ్చు కానీ అనేక ఆత్మల ఆశీర్వాదాలు ఎంత పెద్ద సంపాదన. ఇది అనేక జన్మలకు వెంట వస్తుంది. ఆ సంపాదన యొక్క అయిదు లక్షలు ఎక్కడికి వెళ్తాయి? ఉంటే ఇంట్లో ఉంటాయి లేకపోతే బ్యాంక్‌లో ఉంటాయి. లక్ష్యం సదా ఉన్నతంగా పెట్టుకుంటారు, సాధారణంగా కాదు. సంగమ యుగంలో అదీ ఈ ఒక్క జన్మలోనే బేహద్ సేవకు నిమిత్తమయ్యే స్వర్ణిమ అవకాశం లభిస్తుంది. సత్యయుగంలో కూడా ఈ అవకాశం లభించదు. ఏదైనా అవకాశం లభిస్తుందేమోనని ఉద్యోగం కోసం వార్తా పత్రికలు కూడా చూస్తుంటారు. కానీ బాబాయే స్వయంగా సేవకి అవకాశం ఇస్తున్నారు. కనుక యోగ్యమైన కుడిభుజంగా అవ్వండి. సాధారణ బ్రహ్మకుమారీలుగా అవ్వటం కాదు. యోగ్య సేవాధారిగా అవ్వకపోతే సేవ చేయడానికి బదులు సేవ తీసుకుంటూ ఉంటారు. యోగ్య సేవాధారిగా అవ్వటం కష్టమేమీ కాదు. యోగ్యసేవాధారిగా కాకపోతేనే ఎలా అవుతుందో, నడవగలనో, లేదో అని భయపడతారు యోగ్యత లేకపోతేనే భయం అనిపిస్తుంది. యోగ్యమైనవారు నిశ్చింతా చక్రవర్తిగా ఉంటారు. స్థూల యోగ్యత అయినా, జ్ఞానం యొక్క యోగ్యత అయినా కానీ మనిషి యొక్క విలువ పెంచుతుంది. యోగ్యత లేకపోతే విలువ ఉండదు. సేవాయోగ్యత అన్నింటికంటే గొప్పది. అటువంటి యోగ్య ఆత్మను ఏవిషయం ఆపలేదు. యోగ్యంగా అవ్వటం అంటే నాకు ఒక్క శివబాబా అంతే మరే విషయం ఉండదు. విన్నారా కుమారీలు! మంచిది.

కుమారులు చాలామంది వచ్చారు. కుమారులు చాలా బాగా పరుగిడతారు. సేవలో కూడా మంచి ఉత్సాహ ఉల్లాసాలతో పరుగిడతారు. కానీ కుమారుల యొక్క విశేషత లేదా మహానత ఏమిటంటే ఆది నుండి ఇప్పటి వరకూ నిర్విఘ్న కుమారులుగా ఉండాలి. కుమారులు నిర్విఘ్న కుమారుల్లా ఉంటే అటువంటి కుమారులు చాలా గొప్పగా కీర్తించబడతారు. ఎందుకంటే కుమారీల కంటే కుమారులు యోగ్యంగా అవ్వటం కష్టం అని ప్రపంచంలోని వారు కూడా అనుకుంటారు. కానీ కుమారులే విశ్వానికి శపథం చేయాలి - మీరు అసంభవం అంటున్నారు కానీ మేము నిర్విఘ్న కుమారులం అని చేయాలి. ఈవిధంగా విశ్వానికి ఉదాహరణ (శాంపిల్) చూపించే కుమారులే గొప్ప కుమారులు. అటువంటి కుమారులకు బాప్‌దాదా సదా మనస్సుతో శుభాకాంక్షలు

Created by Universal Document Converter

ఇస్తారు. అర్ధమైందా! ఇప్పుడిప్పుడే చాలా మంచిగా మరలా ఇప్పుడిప్పుడే ఏదైనా విఘ్నం రాగానే అలజడి అయిపోకూడదు. కుమారులు అంటే సమస్యగా అవ్వకూడదు మరియు సమస్యలో ఓడిపోకూడదు. కుమారీల కంటే కుమారులు ముందు నెంబరులోకి వెళ్ళిపోవచ్చు కానీ నిర్విఘ్న కుమారులుగా ఉండాలి. ఎందుకంటే కుమారులకు ముఖ్యంగా ఏ విఘ్నం వస్తుందంటే ఎవరూ తోడు లేరు, తోడుగా ఎవరొకరు కావాలి, సాంగత్యం కావాలి అనుకుంటారు, ఏదొక విధంగా తోడును తయారు చేసేసుకుంటారు. కొంతమంది తోడుగా కూడా చేసేసుకుంటున్నారు, మరికొందరు సాంగత్యంలోకి వచ్చేస్తున్నారు. మాట్లాడుకుంటారు, కూర్చుంటారు తర్వాత తోడుగా చేసుకోవాలనే సంకల్పం కూడా వస్తుంది. కానీ బాబా ఒక్కరినే తోడుగా చేసుకుని బాబా సాంగత్యంలోనే ఉండే కూమారులు కూడా ఉన్నారు. ఇలా సదా బాబా సాంగత్యంలోనే ఉండే కుమారులు సదా సుఖీగా ఉంటారు. మరి మీరు ఎటువంటి కుమారులు? కొద్దికొద్దిగా తోడు కావాలా? మీకు పరివారం అందరూ తోడుగా ఉన్నారు, ఇది సరే కానీ ఒకరిద్దరు తోడు కావాలనుకోవటం తప్పు. మీరందరూ ఎవరు? నిర్విఘ్నులే కదా? కొత్త కుమారులు కూడా అద్భుతం చేసి చూపిస్తారు. ఆఖరుకి విశ్వం మీ ముందు లేదా బాబా ముందు వంగాలి కదా. కనుక కుమారుల యొక్క అద్భుతం విశ్వాన్ని వంచుతుంది. ఈ కుమారులది అద్భుతం అని విశ్వమంతా మీ గుణగానం చేస్తుంది. కుమారీలు అయితే ఎక్కువమంది సేవ యొక్క సాంగత్యంలో ఉంటారు కానీ కుమారులకు కొద్దిగా తోడు గురించి సంకల్పం వస్తే పాండవభవనం ఒకటి తయారుచేస్కోండి. కానీ ఈరోజు పాండవభవనం తయారుచేసి రేపు ఒకరు ఉత్తరానికి, మరొకరు దక్షిణానికి వెళ్ళిపోకూడదు. ఇటువంటి పాండవభవనాన్ని తయారుచేయకండి.

ఒంటరిగా ఉన్నా కానీ పురుషార్ధంలో మంచిగా నడుస్తున్నారు అని కుమారుల గురించి బాప్‌దాదాకి గర్వంగా ఉంటుంది. కుమారులు పరస్పరం ఇద్దరు ముగ్గురు కలిసి ఎందుకు ఉండరు. తోడు అంటే కేవలం స్త్రీలే కాదు, ఇద్దరు కుమారులు కూడా కలిసి ఉండవచ్చు. కానీ ఒకరికొకరు నిర్విఘ్న తోడుగా ఉండాలి. ఇప్పుడు ఆ కాంతిని చూపించలేదు. సమయానికి ఒకరికొకరు సహయోగి అయితే జరగనిది ఏమి ఉంటుంది! ఇతర విషయాలు వచ్చేస్తున్నాయి అందువలనే బాప్‌దాదా పాండవ భవనం తయారు చేయడానికి అంగీకరించటం లేదు. కానీ ఎవరొకరు ఉదాహరణ చేసి చూపించండి. పాండవ భవనం తయారు చేసి నిమిత్త దాదీ, దీదీల సమయాన్ని వాడుకోకండి. నిర్విఘ్నంగా ఉండాలి. ఒకరి కంటే ఒకరు యోగ్య కుమారులుగా ఉండాలి. అప్పుడు ఎంత మంచి పేరు వస్తుందో చూడండి. విన్నారా కుమారులు!

యోగ్య కుమారులుగా అవ్వండి, నిర్విఘ్న కుమారులుగా అవ్వండి. సేవాక్షేత్రంలో స్వయం సమస్యగా అవ్వకండి సమస్యని తొలగించేవారిగా అవ్వండి. అప్పుడు కుమారులకు ఎంత విలువ ఉంటుందో చూడండి! ఎందుకంటే కుమారులు లేకపోయినా కానీ సేవ జరగదు. మరి కుమారులు ఏమి చేస్తారు? నిర్విఘ్న కుమారులమై చూపిస్తాం అని అందరూ చెప్పండి (కుమారులు బాప్‌దాదా ఎదురుగా నిల్చుని ప్రతిజ్ఞ చేశారు) ఇప్పుడు మీ అందరికీ ఫోటో తీసేయటం జరిగింది. మేం లేవటం ఎవరూ చూడలేదు అనుకోకండి, ఫోటో తీసేసారు. మంచిది. ధైర్యం గల పిల్లలకు బాబా సహాయం చేస్తారు మరియు మొత్తం పరివారం అంతా మీ తోడుగా ఉంటుంది.నలువైపులా ఉన్న పిల్లలందరికీ బాప్‌దాదా స్నేహం, సహయోగం యొక్క ఛత్రఛాయతో సహితంగా మనస్సుతో

Created by Universal Document Converter

సేవ యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. దేశ విదేశాల సేవ యొక్క సమాచారం లభిస్తుంది. ప్రతీ ఒక్క బిడ్డ తమ మనస్సు యొక్క సత్యమైన సమాచారాన్ని కూడా ఇస్తున్నారు. విశేషంగా విదేశీయుల ఉత్తరాలు ఎక్కువ వస్తాయి. సేవాసమాచారాన్ని ఇచ్చే పిల్లలకు శుభాకాంక్షలు కూడా మరియు వెనువెంట స్వసేవ మరియు విశ్వసేవలో సఫలత భవ! అనే వరదానం కూడా ఇస్తున్నారు. స్వపురుషార్థం యొక్క సమాచారం ఇచ్చేవారికి బాబా ఇచ్చే వరదానం ఏమిటంటే సత్యమైన మనస్సుతో బాబాని ఎలాగైతే రాజీ చేసుకుంటున్నారో అదేవిధంగా స్వయాన్ని కూడా స్వయం యొక్క సంస్కారాలతో, సంఘటనతో రహస్యయుక్తులై రాజీగా ఉండండి. ఒకరికొకరి సంస్కారాల రహస్యాన్ని కూడా తెలుసుకోవాలి. పరిస్థితులను కూడా తెలుసుకోవాలి ఇదే రాజయుక్త స్థితి. సత్యమైన మనస్సుతో మీ లెక్కాచారాన్ని బాబాకి చెప్పాలి. స్నేహపూర్వక ఆత్మిక సంభాషణ యొక్క ఉత్తరాలు వ్రాయటం అంటే వెనుకటిని అన్నీ సమాప్తి చేసుకోవటం. స్నేహపూర్వక ఆత్మిక సంభాషణ సదా సమీపతను అనుభవం చేయిస్తుంది. మీ ఉత్తరాలకు జవాబు ఇదే.

ఉత్తరాలు రాయటంలో విదేశీయులు చాలా తెలివైనవారు. త్వరత్వరగా వ్రాసేస్తారు. భారతవాసీయులు కూడా పెద్ద పెద్ద లెటర్స్ రాయటం మొదలుపెట్టకండి, బాబా చెప్పారు కదా – ఓ.కె. (బాగానే ఉన్నాం) అని రెండు వాక్యాలలో ఉత్తరం వ్రాయండి. సర్వీస్ సమాచారం అయితే రాయండి మిగతాదంతా ఓ.కె. దీనిలోనే అన్నీ వచ్చేస్తాయి. ఈ ఉత్తరం చదవటం మరియు వ్రాయటం కూడా సహజం. ఓ.కెగా లేకపోతే మాత్రం ఓ.కె అని వ్రాయకండి. ఓ.కె. అయిన తర్వాత వ్రాయండి. ఉత్తరం చదవటానికి కూడా టైమ్ పడుతుంది కదా! ఏ కార్యం చేసినా కానీ చిన్నదిగా ఉండాలి మరియు మధురంగా ఉండాలి. చదివినవారికి సంతోషంగా ఉండాలి కదా. అందువలన రామకథలు వ్రాసి పంపకండి. అర్థమైందా! సమాచారం అంతా ఇవ్వాలి కానీ ఇచ్చే పద్ధతి కూడా నేర్చుకోవాలి.

**శుభభావన, శుభకామనల సూక్ష్మసేవ యొక్క గొప్పతనం తెలుసుకునేవారందరికీ, మహాన్ ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## స్వమానం ద్వారానే సన్మానం (గౌరవం) యొక్క ప్రాప్తి..... 1-12-89

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న స్వమానధారి పిల్లలను చూస్తున్నారు. స్వమానంలో ఉండే స్వమానధారులకే కల్పమంతా సన్మానం లభిస్తుంది. ఒక్క జన్మ స్వమానధారి, కల్పమంతా సన్మానధారి. రాజ్యాధికారులు కనుక మీ రాజ్యంలో కూడా ప్రజల ద్వారా సన్మానం లభిస్తుంది. అర్ధకల్పం భక్తులు ద్వారా సన్మానం పొందుతారు. ఇప్పటి ఈ అంతిమజన్మలో కూడా భక్తుల ద్వారా దేవాత్మ లేదా శక్తిరూపంలో సన్మానాన్ని వింటున్నారు లేదా చూస్తున్నారు. ఎంతో దయతో, ప్రేమతో ఇప్పటి వరకూ కూడా సన్మానం ఇస్తున్నారు. ఇంత శ్రేష్ఠ భాగ్యాన్ని ఎలా పొందారు? కేవలం ఒకే విషయం యొక్క త్యాగం ద్వారా ఈ భాగ్యం లభించింది. ఏమి త్యాగం చేసారు? దేహ అభిమానాన్ని త్యాగం చేసారు ఎందుకంటే దేహాభిమానాన్ని త్యాగం చేయకుండా స్వమానంలో స్థితిలు కాలేరు. ఈ త్యాగానికి ఫలితంగా భాగ్యవిధాత అయిన భగవంతుడు ఈ భాగ్యాన్ని కానుకగా

Created by Universal Document Converter

సేవ యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. దేశ విదేశాల సేవ యొక్క సమాచారం లభిస్తుంది. ప్రతీ ఒక్క బిడ్డ తమ మనస్సు యొక్క సత్యమైన సమాచారాన్ని కూడా ఇస్తున్నారు. విశేషంగా విదేశీయుల ఉత్తరాలు ఎక్కువ వస్తాయి. సేవాసమాచారాన్ని ఇచ్చే పిల్లలకు శుభాకాంక్షలు కూడా మరియు వెనువెంట స్వసేవ మరియు విశ్వసేవలో సఫలత భవ! అనే వరదానం కూడా ఇస్తున్నారు. స్వపురుషార్ధం యొక్క సమాచారం ఇచ్చేవారికి బాబా ఇచ్చే వరదానం ఏమిటంటే సత్యమైన మనస్సుతో బాబాని ఎలాగైతే రాజీ చేసుకుంటున్నారో అదేవిధంగా స్వయాన్ని కూడా స్వయం యొక్క సంస్కారాలతో, సంఘటనతో రహస్యయుక్తులై రాజీగా ఉండండి. ఒకరికొకరి సంస్కారాల రహస్యాన్ని కూడా తెలుసుకోవాలి. పరిస్థితులను కూడా తెలుసుకోవాలి ఇదే రాజయుక్త స్థితి. సత్యమైన మనస్సుతో మీ లెక్కాచారాన్ని బాబాకి చెప్పాలి. స్నేహపూర్వక ఆత్మిక సంభాషణ యొక్క ఉత్తరాలు వ్రాయటం అంటే వెనుకటిని అన్నీ సమాప్తి చేసుకోవటం. స్నేహపూర్వక ఆత్మిక సంభాషణ సదా సమీపతను అనుభవం చేయిస్తుంది. మీ ఉత్తరాలకు జవాబు ఇదే.

ఉత్తరాలు రాయటంలో విదేశీయులు చాలా తెలివైనవారు. త్వరత్వరగా వ్రాసేస్తారు. భారతవాసీయులు కూడా పెద్ద పెద్ద లెటర్స్ రాయటం మొదలుపెట్టకండి, బాబా చెప్పారు కదా – ఓ.కె. (బాగానే ఉన్నాం) అని రెండు వాక్యాలలో ఉత్తరం వ్రాయండి. సర్వీస్ సమాచారం అయితే రాయండి మిగతాదంతా ఓ.కె. దీనిలోనే అన్నీ వచ్చేస్తాయి. ఈ ఉత్తరం చదవటం మరియు వ్రాయటం కూడా సహజం. ఓ.కెగా లేకపోతే మాత్రం ఓ.కె అని వ్రాయకండి. ఓ.కె. అయిన తర్వాత వ్రాయండి. ఉత్తరం చదవటానికి కూడా టైమ్ పడుతుంది కదా! ఏ కార్యం చేసినా కానీ చిన్నదిగా ఉండాలి మరియు మధురంగా ఉండాలి. చదివినవారికి సంతోషంగా ఉండాలి కదా. అందువలన రామకథలు వ్రాసి పంపకండి. అర్ధమైందా! సమాచారం అంతా ఇవ్వాలి కానీ ఇచ్చే పద్ధతి కూడా నేర్చుకోవాలి.

**శుభభావన, శుభకామనల సూక్ష్మసేవ యొక్క గొప్పతనం తెలుసుకునేవారందరికీ, మహాన్ ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## స్వమానం ద్వారానే సన్మానం (గౌరవం) యొక్క ప్రాప్తి..... 1-12-89

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న స్వమానధారి పిల్లలను చూస్తున్నారు. స్వమానంలో ఉండే స్వమానధారులకే కల్పమంతా సన్మానం లభిస్తుంది. ఒక్క జన్మ స్వమానధారి, కల్పమంతా సన్మానధారి. రాజ్యాధికారులు కనుక మీ రాజ్యంలో కూడా ప్రజల ద్వారా సన్మానం లభిస్తుంది. అర్ధకల్పం భక్తులు ద్వారా సన్మానం పొందుతారు. ఇప్పటి ఈ అంతిమజన్మలో కూడా భక్తుల ద్వారా దేవాత్మ లేదా శక్తిరూపంలో సన్మానాన్ని వింటున్నారు లేదా చూస్తున్నారు. ఎంతో దయతో, ప్రేమతో ఇప్పటి వరకూ కూడా సన్మానం ఇస్తున్నారు. ఇంత శ్రేష్ట భాగ్యాన్ని ఎలా పొందారు? కేవలం ఒకే విషయం యొక్క త్యాగం ద్వారా ఈ భాగ్యం లభించింది. ఏమి త్యాగం చేసారు? దేహ అభిమానాన్ని త్యాగం చేసారు ఎందుకంటే దేహాభిమానాన్ని త్యాగం చేయకుండా స్వమానంలో స్థితిలు కాలేరు. ఈ త్యాగానికి ఫలితంగా భాగ్యవిధాత అయిన భగవంతుడు ఈ భాగ్యాన్ని [illegible]

Created by Universal Document Converter

ఇచ్చారు. రెండవవిషయం ఏమిటంటే స్వయంగా బాబా పిల్లలైన మీకు స్వమానాన్ని ఇచ్చారు బాబా తన పిల్లలను చరణాల యొక్క దాసదాసీల నుండి శిరో కిరీటాలుగా చేశారు. ఎంత గొప్ప స్వమానాన్ని (గౌరవం) ఇచ్చారు. ఇలా స్వమానాన్ని ప్రాప్తింప చేసుకునే పిల్లలకు బాబా కూడా సన్మానిస్తారు. బాబా పిల్లలను సదా తన కంటే ముందు ఉంచుతారు. సదా పిల్లల యొక్క గుణాలను పాడుతూ ఉంటారు. ప్రతీ రోజూ దయతో లేదా ప్రేమతో మనకి ప్రియస్మృతులు చెప్పటానికి పరంధామం నుండి సాకారవతనానికి వస్తారు. అక్కడి నుండి పంపించటం లేదు వచ్చి చెప్తున్నారు. రోజూ ప్రియస్మృతులు లభిస్తున్నాయి కదా! ఇంత శ్రేష్టసన్మానాన్ని మరెవ్వరూ ఇవ్వలేరు. స్వయం బాబాయే సన్మానం ఇచ్చారు అందుకే అవినాశి సన్మానానికి అధికారి అయ్యారు. అంత శ్రేష్ట భాగ్యాన్ని అనుభవం చేసుకుంటున్నారా? స్వమానం మరియు సన్మానం రెండింటికీ పరస్పర సంబంధం ఉంది.

స్వమానధారి పిల్లలు తమకు ప్రాప్తించిన స్వమానంలో ఉంటూ స్వమానం యొక్క సన్మానంలో కూడా ఉంటారు మరియు ఇతరులతో కూడా సన్మానంతో మాట్లాడతారు, సంబంధ సంపర్కాలలోకి వస్తారు. స్వ సన్మానం అంటే స్వయానికి సన్మానం ఇచ్చుకోవటం. ఏవిధంగా అయితే బాబాకి విశ్వంలోని సర్వాత్మల ద్వారా సన్మానం పొందుతారు కదా! ప్రతి ఒక్కరు గౌరవం ఇస్తారు కానీ బాబాకి ఎంత గౌరవం లభిస్తుందో పిల్లలకు కూడా అంతే గౌరవాన్ని ఇస్తారు. ఇవ్వని వారు దేవతగా కాలేరు. అనేకజన్మలు దేవతగా అవుతున్నారు మరియు అనేకజన్మలు దేవతారూపంలో పూజింపబడతారు. ఒక జన్మ బ్రాహ్మణులుగా అవుతున్నారు కానీ అనేక జన్మలు దేవతారూపంలో రాజ్యం చేస్తున్నారు లేదా పూజ్యులుగా అవుతున్నారు. దేవత అంటే ఇచ్చేవారు. ఈ జన్మలో సన్మానం ఇవ్వకపోతే దేవతగా ఎలా అవుతారు? అనేక జన్మలు సన్మానాన్ని ఎలా పొందుతారు? తండ్రిని అనుసరిస్తున్నారా? సాకార స్వరూపంలో బ్రహ్మాబాబాని చూశారు కదా – సదా స్వయాన్ని విశ్వసేవాధారిగా, పిల్లల సేవాధారిగా పిలవబడేవారు మరియు పిల్లలను యజమానిగా చేశారు. యజమానులకు సలాం చేసేవారు. చిన్న పిల్లలకు కూడా సదా గౌరవంతో స్నేహాన్ని ఇచ్చేవారు, వీరు కాబోయే విశ్వకళ్యాణకారులు అనే భావనతో చూసేవారు. కుమారీ, కుమారులను అంటే యువస్థితిలో ఉండేవారిని విశ్వంలో గొప్ప గొప్ప ప్రసిద్ధ ఆత్మలకి కూడా శపథం చేసేవారు వీరు, అసంభవాన్ని సంభవం చేసేవారు, మహాత్మల శిరస్సుని వంచేలా చేసేవారు, పవిత్రాత్మలు అనే సన్మానభావనతో చూసేవారు. తన కంటే కూడా అద్భుతం చేసే మహానాత్మలుగా భావించి గౌరవించేవారు. అదేవిధంగా వృద్ధులను కూడా సదా అనుభవీ ఆత్మలుగా, తనలాంటివారిగా చూసేవారు, బంధనాలలో ఉన్నవారిని నిరంతరం బాబా స్మృతిలో ఉండే నెంబర్‌వన్ ఆత్మలు అనే సన్మానంతో చూసేవారు. అందువలనే నెంబర్‌వన్ అవినాశి సన్మానానికి అధికారి అయ్యారు. రాజ్య సన్మానంలో కూడా నెంబర్‌వన్ విశ్వమహారాజు మరియు పూజ్యరూపంలో కూడా బాబా పూజ తర్వాత మొదట లక్ష్మీనారాయణుల పూజే జరుగుతుంది. అంటే రాజ్య సన్మానం, మరియు పూజ్యసన్మానం రెండింటిలో నెంబర్‌వన్ అయిపోయారు. ఎందుకంటే సర్వులకి స్వమానాన్ని, సన్మానాన్ని ఇచ్చారు. వారు సన్మానం ఇస్తే నేను ఇస్తాను అని అనుకునేవారు కాదు. సన్మానం ఇచ్చేవారు నిందించేవారిని కూడా తమ మిత్రులుగా భావిస్తారు. కేవలం సన్మానం ఇచ్చేవారినే తమవారిగా భావించరు, నింద చేసేవారిని కూడా తమవారిగా భావిస్తారు. ఎందుకంటే ప్రపంచం

Created by Universal Document Converter

అంతా మన పరివారమే. సర్వాత్మలకి ఆధారం బ్రాహ్మణాత్మలైన మీరే. ఈ శాఖలన్నీ అంటే భిన్న భిన్న ధర్మాత్మలు అందరూ ముఖ్య కాండం అయిన మీ నుండే వచ్చారు. అంటే అందరూ మనవారే కదా! ఈవిధంగా స్వమానధారి ఆత్మ సదా స్వయాన్ని మాస్టర్ రచయితగా భావించి సర్వులకి సన్మానం ఇచ్చే దాత అవుతారు. సదా స్వయాన్ని ఆది దేవ బ్రహ్మ యొక్క ఆది రత్నం లేదా ఆది పాత్రధారిగా భావిస్తున్నారా? ఇంత నషా ఉందా? చిన్నవారికి, వృద్ధులకి, యువకులకి సన్మానం ఎలా ఇవ్వాలో అందరూ విన్నారా? ఆది పిత బ్రహ్మ మనల్ని అంత సన్మానంతో చూసారంటే ఎంత నషా ఉండాలి. కనుక ఆది ఆత్మ ఏ శ్రేష్ట దృష్టితో చూసిందో అదేవిధంగా శ్రేష్ట సృష్టి అనే స్థితిలో ఉంటాము అని సదా స్మృతిలో ఉంచుకోండి. ఇలా మీకు మీరు ప్రతిజ్ఞ చేసుకోండి. ప్రతిజ్ఞలు అయితే చేస్తూ ఉంటారు కదా! మాటతో, మనస్సుతో కూడా ప్రతిజ్ఞ చేస్తారు మరియు వ్రాసి కూడా ఇస్తారు కానీ మరలా మర్చిపోతారు కూడా. అందువలనే ప్రతిజ్ఞ యొక్క లాభాన్ని పొందలేకపోతున్నారు. స్మృతి ఉంచుకుంటే లాభం పొందుతారు. అందరూ స్వయాన్ని పరిశీలించుకోండి - ఎన్నిసార్లు ప్రతిజ్ఞ చేసాను? ఎన్నిసార్లు నిలబెట్టుకున్నాను? నిలబెట్టుకోవటం వస్తుందా లేక కేవలం ప్రతిజ్ఞ చేయటమే వస్తుందా? లేక అప్పుడప్పుడు ప్రతిజ్ఞ చేసేవారిగా, అప్పుడప్పుడు నిలబెట్టుకునేవారిగా మారుతూ ఉన్నారా?

టీచర్స్ ఏమని భావిస్తున్నారు? నిలబెట్టుకునేవారి జాబితాలోనే ఉన్నారు కదా! టీచర్స్‌ని బాబా సదా తన తోటి శిక్షకులు అని అంటారు. తోడుగా ఉండేవారి విశేషత ఏమి ఉంటుంది? సమానమైనవారే తోడుగా ఉంటారు. బాబా ఎప్పుడైనా మారతారా ఏమిటి? టీచర్స్ కూడా ప్రతిజ్ఞ మరియు లాభం రెండింటినీ సమానంగా ఉంచుకునేవారు. ప్రతిజ్ఞలు ఎక్కువ మరియు లాభం తక్కువ దీనిని సమానత అనరు. ఎవరైతే రెండింటినీ సమానంగా ఉంచుకుంటారో వారికి వరదాత బాబా ద్వారా వరదానాలు లేదా ఆశీర్వాదాలు లభిస్తాయి. వారు సదా ధృడసంకల్పంతో కర్మలో సఫలతాపూర్వకంగా అవుతారు. తోడుగా ఉండే శిక్షకుల విశేష కర్మ ఇదే, సంకల్పం మరియు కర్మ సమానంగా ఉంటాయి. సంకల్పం శ్రేష్టంగా మరియు కర్మ సాధారణంగా ఉంటే దానిని సమానత అని అనరు. కనుక టీచర్స్ స్వయాన్ని బాబాకి తోడుగా ఉండే శిక్షకులుగా అంటే బాప్ సమాన శిక్షకులు అనే స్మృతితో సమర్ధంగా అయ్యి నడవండి. టీచర్స్ యొక్క ధైర్యం చూసి బాప్‌దాదాకి సంతోషంగా ఉంటుంది. ధైర్యం పెట్టుకుని సేవకి నిమిత్తమయ్యారు కదా! కానీ ఇప్పుడు ధైర్యమైన టీచర్ బాప్ సమాన శిక్షకులు కాగలరు అని ఈ సూక్తిని సదా జ్ఞాపకం ఉంచుకోండి. దీనిని ఎప్పుడూ మరిచిపోకూడదు. సమానంగా అవ్వాలనే లక్ష్యం ఉన్నప్పుడు స్వతహాగానే బాప్‌దాదా మీ ఎదురుగా ఉంటారు మరియు తోడుగా ఉంటారు. మంచిది.

**నలువైపుల ఉన్న స్వమానధారి నుండి సన్మానధారి అయిన పిల్లలను బాప్‌దాదా తన నయనాల ఎదురుగా చూస్తూ సన్మాన దృష్టితో ప్రియస్మృతులు ఇస్తున్నారు. సదా రాజ్యసన్మానం మరియు పూజ్య సన్మానంలో సమానంగా ఉండే సాతీ అయిన పిల్లలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# సదా ప్రసన్నులుగా ఏవిధంగా ఉండాలి? ..... 5-12-89

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలను చూస్తున్నారు. ఏమి చూసారు? ప్రతీ ఒక్క బిడ్డ ప్రతి సమయం స్వయం ఎంత ప్రసన్నంగా ఉంటున్నారు మరియు స్వయం ద్వారా ఇతరులను ఎంత వరకు ప్రసన్నం చేస్తున్నారు? ఎందుకంటే పరమాత్మ ద్వారా లభించిన సర్వప్రాప్తులకు ప్రత్యక్షస్వరూపంగా ముఖంలో ప్రసన్నతయే కనిపిస్తుంది. ప్రసన్నత బ్రాహ్మణజీవితానికి విశేష ఆధారం. అల్పకాలిక ప్రసన్నత మరియు సదాకాలిక సంపన్నత యొక్క ప్రసన్నతకు రాత్రికి, పగలుకి ఉన్నంత తేడా ఉంటుంది. అల్పకాలిక ప్రాప్తి పొందినవారిలో కూడా అల్పకాలిక ప్రసన్నత తప్పక కనిపిస్తుంది కానీ ఆత్మిక ప్రసన్నత స్వయాన్ని ప్రసన్నం చేయటమే కాదు; ఆత్మిక ప్రసన్నత యొక్క తరంగాలు ఇతరాత్మల వరకు కూడా చేరతాయి. ఇతరాత్మలు కూడా శాంతి మరియు శక్తిని అనుభవం చేసుకుంటారు. ఏవిధంగా అయితే ఫలదాయకమైన వృక్షం తన నీడ ద్వారా కొద్ది సమయం కోసం మానవులకి శీతలతను అనుభవం చేయిస్తుంది మరియు మానవులు ప్రసన్నం అయిపోతారు.అదేవిధంగా పరమాత్మ ప్రాప్తులతో ఫల సంపన్నం అయిన ఆత్మిక ప్రసన్నత గల ఆత్మ తమ ప్రాప్తుల యొక్క నీడలో ఇతరులకు కూడా తనువు, మనస్సుకి శాంతి, శక్తిని అనుభవం చేయిస్తుంది. ప్రసన్నత యొక్క తరంగాలు సూర్యకిరణాల వలె వాయుమండలాన్ని, వ్యక్తులను మరియు అన్ని విషయాలను మరిపింపచేసి సత్యమైన ఆత్మిక శాంతిని, సంతోషాన్ని అనుభవం చేయిస్తాయి. వర్తమాన సమయంతో అజ్ఞానీ ఆత్మలు ఎంత ఖర్చు చేసైనా సరే ప్రసన్నంగా ఉండాలి అని అనుకుంటున్నారు. కానీ మీరు ఏమి ఖర్చు చేశారు? పైసా ఖర్చు లేకుండా సదా ప్రసన్నంగా ఉంటున్నారు కదా! లేక ఇతరుల సహాయంతో ప్రసన్నంగా ఉంటున్నారా? బాప్‌దాదా పిల్లల యొక్క చార్ట్‌ను పరిశీలిస్తున్నారు. ఏమి చూసారు? ఒకరు - సదా ప్రసన్నంగా ఉండేవారు; రెండవవారు - ప్రసన్నంగా ఉండేవారు. సదా కాదు. ప్రసన్నత కూడా మూడు రకాలుగా చూసారు 1. స్వయంతో ప్రసన్నం 2. ఇతరుల ద్వారా ప్రసన్నం 3. సేవ ద్వారా ప్రసన్నం. మూడింటిలో ప్రసన్నంగా ఉంటే బాప్‌దాదాను స్వతహాగానే ప్రసన్నం చేసుకుంటారు. ఏ ఆత్మ గురించి అయితే బాబా ప్రసన్నం అవుతారో వారు సదా సఫలతామూర్తులుగానే ఉంటారు.

బాప్‌దాదా చూసారు - కొంతమంది పిల్లలు స్వయంతో అప్రసన్నంగా ఉంటున్నారు. చిన్న విషయం కారణంగా ఆ ప్రసన్నంగా ఉంటున్నారు. మొట్టమొదటి పాఠం - నేనెవరు? అనేది తెలుసుకుని కూడా మరచిపోతున్నారు. బాబా ఏవిధంగా తయారుచేసారో, ఏమి ఇచ్చారో కూడా మరిచిపోతున్నారు. బాబా ప్రతీ ఒక్క బిడ్డని వారసత్వానికి పూర్తి అధికారిగా చేసారు. కొందరికి పూర్తిగా, కొందరికి సగమే ఇవ్వలేదు. ఎవరికైనా సగం లేదా పావు లభించిందా? బాబా సగం ఇచ్చారా లేక మీరే సగం తీసుకున్నారా? బాబా అయితే అందరికీ మాస్టర్ సర్వశక్తివంతులు అనే వరదానాన్ని లేదా వారసత్వాన్ని ఇచ్చారు. కొన్ని శక్తులే పిల్లలకి ఇచ్చి కొన్ని శక్తులు ఇవ్వకుండా లేరు. తన కోసం ఏమీ ఉంచుకోలేదు. సర్వగుణసంపన్నంగా, సర్వప్రాప్తి స్వరూపులుగా తయారుచేసారు. కానీ బాబా ద్వారా లభించిన ప్రాప్తులను స్వయంలో నింపుకోలేక పోతున్నారు. స్థూల ధనం లేదా సాధనాలు ఉన్నా కానీ ఆ ధనాన్ని ఖర్చుచేయటం లేదా ఆ సాధనాలను ఉపయోగించటం రాకపోతే అవి ఉన్నా కానీ వాటి ద్వారా లభించు ప్రాప్తి నుండి వంచితంగా ఉండిపోతారు కదా!

Created by Universal Document Converter

అదేవిధంగా సర్వ ప్రాప్తులు లేదా ఖజానాలు అందరి దగ్గర ఉన్నాయి. కానీ వాటిని కార్యంలో ఉపయోగించే విధి రావటం లేదు. ఇలా చేయాలి లేదా ఇలా చేయకూడదు అని నేను అనుకున్నాను కానీ ఆ సమయంలో మర్చిపోయాను అని అంటున్నారు. ఇలా చేయకూడదు అని ఇప్పుడు అనుకుని ఆ సమయంలో ఒక్క సెకండులో మర్చిపోతే సఫలత అనే గమ్యానికి చేరుకోలేరు ఎందుకంటే సమయం అనే బండి వెళ్ళిపోతుంది. ఒక్క సెకను ఆలస్యం చేసినా, ఒక గంట ఆలస్యం చేసినా కానీ సమయం దాటిపోయింది కదా! ఇలా సమయం అనే బండి వెళ్ళిపోయినప్పుడు స్వయం బలహీనం అయిపోతున్నారు మరియు అప్రసన్నత యొక్క సంస్కారం ప్రత్యక్షం అయిపోతుంది. నా భాగ్యం ఇంతే, డ్రామాలో నా పాత్ర ఇలాగే ఉంది అని అనుకుంటున్నారు. ఇంతకు ముందు కూడా చెప్పాను - స్వయంతో స్వయం అప్రసన్నంగా ఉండడానికి ముఖ్యంగా రెండు కారణాలు ఉంటాయి. 1. మానసికంగా బలహీనం అయిపోవటం 2. ఇతరుల విశేషతను లేదా భాగ్యాన్ని లేదా పాత్రను చూసి ఈర్ష్య ఉత్పన్న మవుతుంది. ధైర్యం తక్కువ ఉంటుంది, ఈర్ష్య ఎక్కువ ఉంటుంది. మానసికంగా బలహీనంగా ఉన్నవారు కూడా ఎప్పుడూ ప్రసన్నంగా ఉండలేరు; మరియు ఈర్ష్య ఉన్నవారు కూడా ఎప్పుడూ ప్రసన్నంగా ఉండలేరు. ఎందుకంటే ఇద్దరికీ తమతమ కోరిక తీరదు. కోరికలు అనేవి మంచిగా తయారవ్వనివ్వవు. అందువలన ప్రసన్నంగా ఉండరు. ప్రసన్నంగా ఉండటానికి సదా ఒక విషయాన్ని స్మృతిలో ఉంచుకోండి - డ్రామా నియమానుసారంగా సంగమయుగంలో ప్రతీ బ్రాహ్మణాత్మకి ఏదొక విశేషత లభించి ఉంటుంది. 16,108 మాలలో ఆఖరు పూస అయినా కానీ వారికి కూడా ఏదొక విశేషత లభించి ఉంటుంది. ఇంకా ముందుకి వెళ్తే 9 లక్షల జనసంఖ్య అని ఏదైతే అంటారో వారికి కూడా ఏదొక విశేషత లభించి ఉంటుంది. మొదట మీ విశేషతను గ్రహించండి. ఇప్పుడింకా 9 లక్షల వరకు చేరుకోలేదు. బ్రాహ్మణ జన్మ యొక్క భాగ్యం యొక్క విశేషతను గ్రహించండి మరియు కర్మలో ఉపయోగించండి. ఇతరుల విశేషతను చూసి బలహీనతలోకి లేదా ఈర్ష్యలోకి రాకండి. మీ విశేషతను కార్యంలో ఉపయోగించటం ద్వారా ఒక విశేషత ఇతర విశేషతలను తీసుకువస్తుంది. ఒకటి ప్రక్కన బిందువులు (సున్న) పెడుతూ వెళ్తే ఎన్ని అయిపోతాయి? ఒకటి ప్రక్కన ఒక బిందువు పెడితే 10 అయిపోతుంది, ఇంకొకటి పెడితే 100 అయిపోతుంది, మూడు పెడితే 1000... అవుతుంది. ఈ లెక్క వస్తుంది కదా! కార్యంలో ఉపయోగించటం అంటే పెంచుకోవటం, ఇతరులను చూడకండి. మీ విశేషతను కార్యంలో ఉపయోగించండి. బాప్‌దాదా సదా భోళా భండారా (భోలీ దాదీ) యొక్క ఉదాహరణ చెప్తారు. మహారథీల పేరు అప్పుడప్పుడు వస్తుంది కానీ ఈమె పేరు ఎక్కువ వస్తుంది. ఆమెలో ఏదైతే విశేషత ఉందో దానిని కార్యంలో ఉపయోగించారు. ఆమె భండారానే సంభాళిస్తారు కానీ విశేషతను కార్యంలో ఉపయోగించటం వలన విశేషాత్మకు ఉదాహరణగా చెప్పబడుతుంది. అందరూ మధువనాన్ని వర్ణించినప్పుడు దాదీల విషయాలు చెప్తూ బోలీ దాదీ గురించి కూడా చెప్తారు. ఆమె క్లాస్ చేయరు, కానీ విశేషతను కార్యంలో ఉపయోగించటం ద్వారా స్వయం కూడా విశేషంగా అయిపోయారు మరియు ఇతరులు కూడా విశేషాత్మ అనే దృష్టితో చూస్తారు.

ప్రసన్నంగా ఉండేటందుకు ఏమి చేస్తారు? విశేషతను కార్యంలో ఉపయోగించండి. అప్పుడు వృద్ధి అయిపోతుంది మరియు మిగిలినవన్నీ వచ్చేస్తాయి... ప్రసన్నతకి

Created by Universal Document Converter

ఆధారం- సంపన్నత. ఎవరైతే స్వయంతో ప్రసన్నంగాఉంటారో వారు ఇతరులతో కూడా ప్రసన్నంగా ఉంటారు మరియు సేవలో కూడా ప్రసన్నంగా ఉంటారు. ఏ సేవ లభించినా దాని ద్వారా ఇతరులను ప్రసన్నంగా చేసి సేవలో ముందు నెంబరు తీసుకుంటారు. మీ ప్రసన్నమూర్తియే అన్నింటికంటే పెద్ద సేవ చేస్తుంది. మరి విన్నారా? ఏమి చార్ట్ చూసారో?

టీచర్స్‌కి ముందు కూర్చునే భాగ్యం లభించింది. ఎందుకంటే పండాగా (మార్గం చూపేవారు) అయ్యి తీసుకువస్తున్నారు కనుక చాలా శ్రమ చేస్తున్నారు. సుఖదామం నుండి ఒకరిని పిలుస్తారు, విశాల భవనం నుండి మరొకరిని పిలుస్తారు. మంచి వ్యాయామం అవుతుంది. సెంటర్‌లో అయితే నడవనే నడవరు. మొదట్లో సేవ ఆరంభంలో నడిచే వెళ్ళేవారు కదా! మీ పెద్ద దాదీలు కూడా నడిచే వెళ్ళేవారు! సామానుల సంచి చేతితో పట్టుకుని నడిచి వెళ్ళిపోయేవారు. కానీ ఈరోజుల్లో అయితే మీరందరు అంతా తయారైపోయిన తర్వాత వచ్చారు అంటే అదృష్టవంతులు కదా! తయారైపోయిన సెంటర్ దొరికింది. స్వంత ఇళ్ళు అయిపోయాయి. మొదట్లో అయితే జమునాఘాట్ దగ్గర ఉండేవారు, అక్కడ ఒకటే గది, ఆ గదిలోనే పగలు సేవ మరియు రాత్రి పడుకోవటం కానీ సంతోషంతో త్యాగం చేసారు కనుక ఆ భాగ్యం యొక్క ఫలాన్ని ఇప్పుడు తింటున్నారు. మీరు ఫలం తినే సమయంలో వచ్చారు. చెట్టుని నాటింది వారు, తింటున్నది మీరు. ఫలం తినటం చాలా సహజం కదా. ఇప్పుడు ఫల స్వరూప లక్షణాల గలవారిని తయారు చేయండి. అర్థమైందా? సంఖ్య అయితే ఉన్నారు, అది కూడా కావాలి, 9 లక్షల వరకు చేరుకోవాలి అంటే సంఖ్య (క్వాంటిటీ) మరియు లక్షణాలు గలవారు (క్వాలిటీ) ఇద్దరూ కావాలి. కానీ 16000 మాలను పక్కాగా తయారు చేయండి. ఇప్పుడు క్వాలిటీ ఆత్మలను తయారుచేసే సేవపై విశేషధ్యాస పెట్టండి.

ప్రతీ గ్రూప్‌లో టీచర్స్ కూడా వస్తారు, కుమారీలు కూడా వస్తారు కానీ ముందుకి రారు. మధువనం మంచిగా అనిపిస్తుంది, బాబాతో ప్రేమ కూడా ఉంది కానీ సమర్పణ అవ్వటం గురించి ఆలోచించాలి అంటారు. ఎవరైతే స్వయానికి స్వయం వస్తారో వారు నిర్విఘ్నంగా నడుస్తారు. ఇతరులు చెప్పటం ద్వారా నడిచేవారు ఆగుతూ ఉంటారు మరలా నడుస్తూ ఉంటారు. సమర్పణ అవ్వాలని లేదు అని మేము ముందుగానే చెప్పాం కదా అని మిమ్మల్ని మాటిమాటికి అంటూంటారు. దీనికంటే బయట ఉండి సేవ చేయటం మంచిది అని కొందరు అనుకుంటున్నారు కానీ బయట ఉంటూ సేవ చేయటం మరియు త్యాగం చేసి సేవ చేయటంలో చాలా తేడా ఉంటుంది. సమర్పణ యొక్క గొప్పతనం ఎవరికైతే తెలుసో వారు సదా స్వయాన్ని అనేక విషయాల నుండి తప్పించుకుని హాయిగా వచ్చేసారు, అనేక కష్టాల నుండి విడిపించబడ్డారు. కనుక టీచర్స్‌కి తమ యొక్క గొప్పతనం గురించి బాగా తెలుసు కదా! ఉద్యోగం మరియు సేవ రెండు పనులు చేసేవారు మంచివారా లేక ఒకే పని చేసేవారు మంచివారా? రెండూ చేసేవారికి అయితే రెండు పాత్రలు అభినయించవలసి ఉంటుంది. నిర్బంధనులే కానీ రెండు పాత్రలు కదా! మీకు అయితే ఒకటే పాత్ర. ప్రవృత్తిలో ఉండేవారికి అయితే మూడు పాత్రలు అభినయించవలసి ఉంటుంది. 1. చదువుకోవటం 2. సేవ చేయటం 3. కుటుంబాన్ని పోషించటం. మీరు అయితే అన్ని విషయాల నుండి ముక్తులైపోయారు. మంచిది.

**సదా ప్రసన్నత యొక్క విశేషతా సంపన్న శ్రేష్ఠ ఆత్మలందరికీ, సదా స్వయం యొక్క విశేషతను గుర్తించి కార్యంలో ఉపయోగించే తెలివైన మరియు సారయుక్త ఆత్మలకు, సదా ప్రసన్నంగా ఉండేవారికి, ప్రసన్నం చేసే శ్రేష్ఠత గల మహాన్ ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# యోగయుక్తంగా, యుక్తీయుక్తంగా అయ్యేటందుకు యుక్తి..... 9-12-89

ఈరోజు బాప్‌దాదా తన పిల్లలందరిలో విశేషంగా రెండు రకాల పిల్లలను చూస్తున్నారు. ఒకరు - సదా యోగయుక్తులు మరియు ప్రతీ కర్మలో యుక్తీయుక్తులు. రెండవవారు - యోగులే కానీ సదా యోగయుక్తులు కాదు మరియు ప్రతీ కర్మలో స్వతహా యుక్తీయుక్తులు కాదు. మనసా, వాచా, కర్మణా మూడింటిలో అప్పుడప్పుడు ఒకదానిలో, అప్పుడప్పుడు ఒకదానిలో యుక్తీయుక్తంగా ఉండరు. బ్రాహ్మణ జీవితం అంటే స్వతహా యోగయుక్తం మరియు సదా యుక్తీయుక్తంగా ఉండటం. బ్రాహ్మణ జీవితం యొక్క అలౌకికత లేదా విశేషత లేదా అతీత మరియు అతిప్రియ స్థితి ఏమిటంటే యోగయుక్తం మరియు యుక్తీయుక్తం కానీ కొంతమంది పిల్లలు ఈ విశేషతలో సహజంగా మరియు స్వతహాగా నడుస్తున్నారు. మరి కొంతమంది ధ్యాసపెడుతున్నారు కానీ రెండింటినీ అనుభవం చేసుకోలేకపోతున్నారు. దీనికి కారణం ఏమిటి? జ్ఞానం అయితే అందరికీ ఉంది; లక్ష్యం కూడా అందరికీ ఒక్కటే అయినా కానీ కొందరు ఆ లక్ష్యం ఆధారంగా అంటే ఈ రెండు లక్ష్యాలను అంటే యోగయుక్త మరియు యుక్తీయుక్త స్థితి యొక్క అనుభూతికి సమీపంగా ఉన్నారు. మరి కొంతమంది తీవ్రపురుషార్థంతో సమీపంగా వస్తున్నారు కానీ అప్పుడప్పుడు నడుస్తూ, నడుస్తూ ఏదొక కారణానికి వశం అయిపోయి ఆగిపోతున్నారు. అందువలన సదా లక్షణాలకి సమీపంగా అనుభవం చేసుకోలేక పోతున్నారు. సర్వ బ్రాహ్మణాత్మలలో ఈ శ్రేష్టలక్ష్యానికి సమీపమైన మొదటి నెంబరు ఎవరు? బ్రహ్మాబాబా ఆయన ఏ విధి ద్వారా ఈ సిద్ధిని పొందారు? సదా యోగయుక్తంగా ఉండేటందుకు సరళ విధి - సదా స్వయాన్ని సారథిగా మరియు సాక్షిగా భావించి నడవాలి.

శ్రేష్ట ఆత్మలైన మీరందరు ఈ రథానికి (శరీరం) సారథులు. రథాన్ని నడిపించే ఆత్మయే సారథి. ఈ స్మృతి స్వతహాగానే రథం అంటే దేహం నుండి అతీతం చేస్తుంది. ఏ రకమైన దేహాభిమానానికి అయినా అతీతం చేస్తుంది. దేహాభిమానం లేకపోతే సహజంగా యోగయుక్తులు అయిపోతారు మరియు ప్రతి కర్మలో యోగయుక్తులు, యుక్తీయుక్తులుగా స్వతహాగానే అయిపోతారు. స్వయాన్ని సారథిగా భావించటం ద్వారా సర్వ కర్మేంద్రియాలు మీ ఆధీనంలో ఉంటాయి అంటే సదా లక్ష్యం మరియు లక్షణాలనే గమ్యానికి సమీపంగా తీసుకువెళ్ళే నియంత్రణాశక్తి కర్మేంద్రియాలన్నింటికీ వస్తుంది. సారథి ఏ కర్మేంద్రియానికి వశం అవ్వదు. ఎందుకంటే మాయ ఎవరితోనైనా యుద్ధం చేసేటప్పుడు, మాయ ఏ విధితో యుద్ధం చేస్తుందంటే ఏదొక స్థూల కర్మేంద్రియాన్ని లేదా సూక్ష్మ శక్తులైన మనస్సు, బుద్ధి, సంస్కారాలలో ఏదొక దానిని పరవశం చేసుకుంటుంది. సారథి ఆత్మలైన మీకు బాబా ద్వారా మహామంత్రం లేదా వశీకరణ మంత్రం ఏదైతే లభించిందో దానిని మార్చేసి వశీకరణం అవ్వడానికి బదులు వశీభూతం చేసేసుకుంటుంది. ఇలా ఒక విషయంలోనైనా వశీభూతం అయిపోతే మిగిలిన భూతాలన్నీ ప్రవేశించేస్తాయి. ఎందుకంటే ఈ భూతాలకు కూడా పరస్పరంలో ఐక్యత ఉంటుంది. ఒకటి వచ్చిందంటే అన్నింటినీ ఆహ్వానం చేస్తుంది. అప్పుడు ఏమవుతుంది? ఈ భూతాలు సారథిని స్వార్థిగా చేసేస్తాయి. అప్పుడు మీరు ఏం చేస్తున్నారు? సారథి స్థితి గుర్తు వచ్చినప్పుడు ఆ భూతాలతో యుద్ధం చేయటం ప్రారంభిస్తున్నారు.

Created by Universal Document Converter

యుద్ధస్థితిని యోగయుక్త స్థితి అని అనరు. అందువలన యోగయుక్తం మరియు యుక్తీయుక్తం అనే గమ్యానికి సమీపంగా వెళ్ళటానికి బదులు ఆగిపోతున్నారు. మొదటినెంబర్ స్థితిలోంచి రెండవ నెంబర్ స్థితిలోకి వచ్చేస్తున్నారు. సారథి అంటే వశం అయ్యేవారు కాదు, వశం చేసుకుని నడిపించేవారు. మరయితే మీరందరూ ఎవరు? సారథులే కదా!

సారథి అంటే ఆత్మాభిమాని ఎందుకంటే ఆత్మయే సారధి. బ్రహ్మాబాబా ఈ విధి ద్వారానే నెంబర్‌వన్ సిద్ధి పొందారు. అందువలనే బాబా కూడా ఈ రథానికి సారథీ అయ్యారు. సారథిగా అయ్యే ఉదాహరణ బ్రహ్మాబాబా మీకు చేసి చూపించారు. కనుక తండ్రిని అనుసరించండి. సారథి అయ్యి సారథి జీవితంలో అతీతం మరియు అతి ప్రియ స్థితిని అనుభవం చేయించారు. ఎందుకంటే దేహాన్ని ఆధీనం చేసుకుని బాబా ప్రవేశిస్తారు అంటే సారథిగా అవుతారు కానీ దేహానికి ఆధీనం అవ్వరు. అందువలన అతీతంగా మరియు అతిప్రియంగా ఉంటారు. అదేవిధంగా బ్రాహ్మణ ఆత్మలైన మీరందరూ కూడా బాబా సమానంగా సారథి స్థితిలో ఉండండి. నడుస్తూ, తిరుగుతూ పరిశీలించుకోండి - సారథి అయిన నేను అంటే అన్నింటినీ నడిపించే అతీత మరియు అతిప్రియ స్థితిలో ఉన్నానా? మధ్యమధ్యలో ఈవిధంగా పరిశీలించుకోండి. రోజంతా గడిచిపోయిన తర్వాత రాత్రి పరిశీలించుకోవటం కాదు. రోజంతా గడిచిపోయింది కనుక గడిచిపోయిన సమయం అంతా సదాకాలికంగా సంపాదన లేకుండా పోయినట్లే కదా! ఇలా పోగొట్టుకున్న తర్వాత తెలివిలోకి రాకండి. దీనిని స్వతహా మరియు సహజ సంస్కారంగా చేసుకోండి. ఏ సంస్కారాన్ని? పరిశీలించుకోవడాన్ని. ఎవరి యొక్క ఏ పాత సంస్కారం అయినా ఈ బ్రాహ్మణ జీవితంలో ముందుకి వెళ్ళటంలో ఇప్పటికీ విఘ్న రూపంగా అవుతుంటే వద్దనుకున్నా కానీ సంస్కారానికి వశం అయిపోతున్నాను అని అంటారు కదా! చేయకూడదు అనుకున్నది చేసేస్తున్నారు. ఇలా చెడు సంస్కారమే వద్దనుకున్నా కానీ కర్మ చేయించేస్తుంటే పరిశీలన అనే శుద్ధ సంస్కారం తయారుచేసుకోలేరా? సంస్కారంగా చేసుకుంటే శ్రమ చేయక్కర్లేకుండానే పరిశీలన అనే శుద్ధ సంస్కారం స్వతహాగానే కార్యం చేయిస్తూ ఉంటుంది. మర్చిపోతున్నాం లేదా చాలా బిజీగా ఉంటున్నాం అని అనరు కదా! కొంతమంది పిల్లలలో అశుద్ధ సంస్కారాలు లేకపోతే వ్యర్థ సంస్కారాలు ఉంటున్నాయి. ఈ అశుద్ధ, వ్యర్థ సంస్కారాలను మర్చిపోవాలనుకున్నా కానీ మర్చిపోలేకపోతున్నారు నా భావం ఇది కాదు కానీ పాత సంస్కారాలు అలా వచ్చేశాయి అంటారు. అశుద్ధ సంస్కారాలు మర్చిపోలేకపోతున్నారు నా భావం ఇది కాదు కానీ ఇది నా పాత స్వభావం లేదా సంస్కారం అని అంటున్నారు. ఇలా అశుద్ధ సంస్కారాన్ని మర్చిపోలేకపోతున్నారు మరి శుద్ధ సంస్కారాలను ఎలా మర్చిపోతున్నారు? సారథి స్థితి స్వతహాగానే స్వఉన్నతి యొక్క శుద్ధ సంస్కారాన్ని తీసుకువస్తుంది మరియు సమయప్రమాణంగా స్వతహాగానే పరిశీలన జరిగిపోతుంది. అశుద్ధ అలవాట్లతో బలహీనం అయిపోతున్నారు. కానీ ఈ అలవాటు ద్వారా గట్టిగా అయిపోతారు. మరి విన్నారా సదా యోగయుక్తంగా, యుక్తీయుక్తంగా ఉండాలంటే విధి - సారథిగా అవ్వటం. సారథి అయిన వారు ఏది విన్నా, చూసినా, చేసినా స్వతహాగానే సాక్షిగా ఉంటారు. సాక్షిగా అయ్యి చూస్తారు, ఆలోచిస్తారు, చేస్తారు మరియు అన్నీ చేస్తూ కూడా నిర్లేపిగా ఉంటారు అంటే మాయ ఏమీ అంటుకోదు. పాఠం పక్కా చేసుకున్నారు కదా? బ్రహ్మాబాబాని అనుసరించేవారే కదా! బ్రహ్మాబాబా అంటే చాలా ఇష్టం కదా! ప్రేమకి గుర్తు - సమానంగా అవ్వటం అంటే అనుసరించటం.

Created by Universal Document Converter

టీచర్స్ అందరికీ బాబాతో ఎంత ప్రేమ ఉంది? బాబా సదా టీచర్స్ తన సమీప తోడుగా భావిస్తారు. మొదట టీచర్సే అనుసరిస్తారు కదా! దీనిలో సదా మొదట నేను అనే లక్ష్యం పెట్టుకోండి. ఈర్ష్యతో మొదట నేను అనకూడదు అది నష్టం చేస్తుంది. మొదట నేను అనే మాట అదే కానీ 1. ఈర్ష్యకి వశం అయి మొదట నేను అనటం; దీని వలన మొదటకి బదులు చివరికి ఎక్కడికో వెళ్ళిపోతారు. మొదటి నుండి చివరికి వెళ్ళిపోతారు. తండ్రిని అనుసరించటంలో మొదట నేను అన్నారు మరియు చేశారంటే ఫస్ట్ నెంబరుతో పాటు మీరు కూడా ఫస్ట్ అయిపోతారు. మొదటి నెంబరు బ్రహ్మ కదా! కనుక టీచర్స్ అంటే సదా మరియు నెంబర్‌వన్‌గా తండ్రి అనుసరించేవారు. బ్రహ్మాబాబా ఎలాగైతే నెంబర్‌వన్ అయ్యారో అదేవిధంగా అనుసరించేవారు కూడా నెంబర్‌వన్ అవ్వాలనే లక్ష్యం పెట్టుకోండి. టీచర్స్ అందరూ ఇంత పక్కాయేనా? ధైర్యం ఉందా అనుసరించటానికి? ఎందుకంటే టీచర్స్ అంటే నిమిత్తం అయినవారు. అనేక ఆత్మలకి నిమిత్తులు. మరి నిమిత్తంగా అయిన వారిపై ఎంత భాధ్యత ఉంటుంది? బ్రహ్మాబాబా నిమిత్తంగా ఉన్నారు కదా! బ్రహ్మాబాబాని చూసి ఎంతమంది బ్రాహ్మణులు తయారయ్యారు? అదేవిధంగా టీచర్స్ ఏ పని చేస్తున్నా, వంట చేస్తున్నా, తుడుస్తున్నా కానీ ప్రతి కర్మ చేస్తూ నేను అనేకాత్మలకు నిమిత్తం; నేను ఏది ఎలా చేస్తానో నిమిత్తఆత్మనైన నన్ను చూసి ఇతరులు కూడా ఆవిధంగా చేస్తారు అని స్మృతిలో ఉంచుకోండి. అందుకే బాప్‌దాదా సదా చెప్తారు - ఒకవైపు ఉపన్యాసం చెప్పాలి మరియు రెండవవైపు సామానులు కూడా తోమాలి. రెండుపనులలో యోగయుక్తంగా యుక్తీయుక్తంగా ఉండాలి. పని ఎటువంటిది అయినా కానీ స్థితి సదా యోగయుక్తంగా, యుక్తీయుక్తంగా ఉండాలి. ఉపన్యాసం చెప్పేటప్పుడు యోగయుక్తంగా ఉంటాం, సామానులు తోమేటప్పుడు అంటే సాధారణ కర్మ కనుక స్థితి కూడా సాధారణం అయిపోవటం ఉండకూడదు. ప్రతీ సమయం తండ్రిని అనుసరించాలి. విన్నారా? ముందు కూర్చుంటారు కదా, ముందు కూర్చోవాలంటే ఎంత ఇష్టంగా అనిపిస్తుంది. మరయితే సదా ముందు ఉండటంలో ఇంకెంత మంచిగా అనిపిస్తుంది? ఎప్పుడైనా ఏదైనా కఠిన సంస్కారాలు వెనకకి లాగటానికి ప్రయత్నిస్తే ఈ దృశ్యం స్మృతిలో ఉంచుకోవాలి. ముందు కూర్చోవటంలో మంచిగా అనిపిస్తుంటే సదా ముందుకి వెళ్ళడంలో వెనుక ఎందుకు ఉంటున్నారు? మధువనానికి వచ్చేయటం మరియు స్వయాన్ని ఉత్సాహ ఉల్లాసాలలోకి తీసుకురావటం. వెనుక ఉండేవారు చాలామంది వస్తారు వెనుక. మీరు వెనుక ఉండిపోతే వెనుక ఉన్నవారిని ముందు పెట్టాల్సి వస్తుంది. అందువలన సదా ఇదే స్మృతి ఉంచుకోండి - మేం ముందు ఉండేవాళ్ళం, వెనుక ఉండిపోవటం అంటే ప్రజలుగా అవ్వటం. ప్రజలుగా అవ్వకూడదు కదా! ప్రజాయోగులు కాదు, రాజయోగులు కదా! కనుక తండ్రిని అనుసరించండి.

విదేశీయులు ఏమి చేస్తారు? తండ్రిని అనుసరిస్తారు కదా! ఎక్కడి వరకు చేరుకుంటారు? అందరూ మొదటికి వచ్చేస్తారా? వచ్చినవారందరు తండ్రిని అనుసరించి ఫాస్ట్‌గా మరియు ఫస్ట్ రావాలి. మొదటి నెంబరులోకి ఒకరే వస్తారు కదా అనుకోకండి, మొదటి తరగతిలోకి అనేకమంది వస్తారు. ఫస్ట్ నెంబర్‌లోకి అయితే బ్రహ్మాబాబా వస్తారు కానీ మొదటి తరగతిలో బాబాతో పాటు ఉండేవారు ఉంటారు కదా! అందువలన మొదట్లో రావాలి. మొదటి తరగతిలో మొదటి నెంబరు ఒకరే ఉండరు, చాలామంది ఉంటారు. అందువలన మొదటి నెంబరు నిర్ణయం అయిపోయారు కదా అందువలన రెండవ నెంబరులోనే వస్తాం అని ఎప్పుడూ అనుకోకండి. ఇలా రెండవ తరగతిలోకి

Created by Universal Document Converter

వెళ్ళకండి. ఎవరు చేస్తే వారే మొదటి నెంబరు అర్జునుడు. మొదటి నెంబరు అంటే అర్జునుడు. మొదటి తరగతిలోకి వచ్చే అవకాశం అందరికీ ఉంది, అందరూ రావచ్చు. మొదటి తరగతి అనేది బేహద్, తక్కువ కాదు. అందరూ మొదట్లోకే వస్తారు కదా, పక్కాయేనా? మంచిది.

**సదా బ్రహ్మాబాబాని అనుసరించేవారికి, సదా స్వతహాగా యోగయుక్తంగా, యుక్తీయుక్తంగా ఉండేవారికి, సదా సారథిగా అయ్యి కర్మేంద్రియాలను శ్రేష్ఠ మార్గంలో నడిపించేవారికి, సదా గమ్యానికి దగ్గరగా ఉండేవారికి, సర్వ శ్రేష్ఠ ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## దివ్య బ్రాహ్మణ జన్మ యొక్క భాగ్యరేఖలు...... 13-12-89

ఈరోజు విశ్వరచయిత అయిన బాప్‌దాదా మనుష్యాత్మల రూపి తన పిల్లలందరినీ చూస్తున్నారు. సర్వ ఆత్మలలో అంటే పిల్లలందరిలో రెండు రకాల పిల్లలు ఉన్నారు. ఒకరు – బాబాని గ్రహించినవారు, రెండవవారు – పిలిచేవారు అంటే గుర్తించటానికి ప్రయత్నించేవారు, కానీ అందరూ పిల్లలే. ఈరోజు బాబా రెండు రకాల పిల్లలను చూస్తున్నారు. పిల్లలందరిలో బాబాని గుర్తించిన వారు, ప్రాప్తి పొందినవారు చాలా తక్కువమంది. పిలిచేవారు, గుర్తించటానికి ప్రయత్నించేవారు అనేకమంది. గుర్తించిన పిల్లల మస్తకంలో శ్రేష్ఠ భాగ్యరేఖ మెరుస్తూ ఉంది. అన్నింటికంటే శ్రేష్ఠ భాగ్యరేఖ – బాబా ద్వారా లభించిన దివ్యబ్రాహ్మణ జన్మ యొక్క రేఖ. దివ్య జన్మ యొక్క రేఖ అతి శ్రేష్ఠంగా మెరుస్తుంది. పిలిచేవారు కూడా అజ్ఞానులు అయినా కానీ మమ్మల్ని భగవంతుడే రచించాడు అని అంటారు కానీ అజ్ఞానం కారణంగా దివ్యజన్మ యొక్క అనుభూతి చేసుకోలేక పోతున్నారు. మాకు భగవంతుడు దివ్యజన్మను ఇచ్చారు అని మీరు కూడా అంటారు, అలాగే వారు కూడా మమ్మల్ని భగవంతుడే రచించారు, భగవంతుడే రచయిత, భగవంతుడే పరిపాలకుడు అని అంటారు కానీ అలా అనటంలో ఇద్దరికీ ఎంతో తేడా ఉంది. మమ్మల్ని తల్లితండ్రులైన బాప్‌దాదా రచించారు అంటే బ్రాహ్మణ జన్మనిచ్చారు అని మీరు అనుభవంతో, నషాతో, జ్ఞానంతో అంటారు. రచయితని, జన్మని, జాతకాన్ని, దివ్య జన్మ యొక్క విధి మరియు సిద్ధి అన్నీ తెలుసు మీకు. ప్రతి ఒక్కరికీ తమ దివ్య జన్మ యొక్క పుట్టినరోజు స్మృతి ఉంది కదా! ఈ దివ్యజన్మ యొక్క విశేషత ఏమిటి? సాధారణ జన్మ తీసుకున్న ఆత్మలు అయితే తమ పుట్టినరోజుని, వివాహం అయిన రోజుని, స్నేహితుల రోజుని, చదువుకున్న రోజుని అన్నీ వేర్వేరుగా జరుపుకుంటారు. కానీ మీరు ఏమి అంటారు? మీ పుట్టినరోజు అదే, వివాహం అయిన రోజు అదే, చదువుకున్న రోజు కూడా అదే. మదర్స్ డే అయినా, ఫాదర్స్ డే అయినా, ఎంగేజ్‌మెంట్ డే అయినా అన్నీ ఒకరోజే. ఇటువంటి దివ్యజన్మ గురించి ఎప్పుడైనా విన్నారా? ఆత్మలైన మీకు కల్పమంతటిలో ఇటువంటి రోజు మరెప్పుడూ రాదు. సత్యయుగంలో కూడా పుట్టినరోజు మరియు వివాహం అయిన రోజు ఒకటే ఉండదు. కానీ ఈ సంగమయుగంలో ఈ గొప్ప జన్మ యొక్క విశేషత, విచిత్రం ఏమిటంటే ఏ రోజు అయితే మీరు బ్రాహ్మణులుగా అయ్యారో ఆ రోజే మీ పుట్టిన రోజు మరియు వివాహం అయిన రోజు. ఎందుకంటే అప్పుడే అందరూ నాకు ఒక్క బాబా Created by Universal Document Converter

వెళ్ళకండి. ఎవరు చేస్తే వారే మొదటి నెంబరు అర్జునుడు. మొదటి నెంబరు అంటే అర్జునుడు. మొదటి తరగతిలోకి వచ్చే అవకాశం అందరికీ ఉంది, అందరూ రావచ్చు. మొదటి తరగతి అనేది బేహద్, తక్కువ కాదు. అందరూ మొదట్లోకే వస్తారు కదా, పక్కాయేనా? మంచిది.

సదా బ్రహ్మాబాబాని అనుసరించేవారికి, సదా స్వతహాగా యోగయుక్తంగా, యుక్తీయుక్తంగా ఉండేవారికి, సదా సారథిగా అయ్యి కర్మేంద్రియాలను శ్రేష్ట మార్గంలో నడిపించేవారికి, సదా గమ్యానికి దగ్గరగా ఉండేవారికి, సర్వ శ్రేష్ట ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## దివ్యబ్రాహ్మణ జన్మ యొక్క భాగ్యరేఖలు...... 13-12-89

ఈరోజు విశ్వరచయిత అయిన బాప్‌దాదా మనుష్యాత్మల రూపి తన పిల్లలందరినీ చూస్తున్నారు. సర్వ ఆత్మలలో అంటే పిల్లలందరిలో రెండు రకాల పిల్లలు ఉన్నారు. ఒకరు – బాబాని గ్రహించినవారు, రెండవవారు – పిలిచేవారు అంటే గుర్తించటానికి ప్రయత్నించేవారు, కానీ అందరూ పిల్లలే. ఈరోజు బాబా రెండు రకాల పిల్లలను చూస్తున్నారు. పిల్లలందరిలో బాబాని గుర్తించిన వారు, ప్రాప్తి పొందినవారు చాలా తక్కువమంది. పిలిచేవారు, గుర్తించటానికి ప్రయత్నించేవారు అనేకమంది. గుర్తించిన పిల్లల మస్తకంలో శ్రేష్ట భాగ్యరేఖ మెరుస్తూ ఉంది. అన్నింటికంటే శ్రేష్ట భాగ్యరేఖ – బాబా ద్వారా లభించిన దివ్యబ్రాహ్మణ జన్మ యొక్క రేఖ. దివ్య జన్మ యొక్క రేఖ అతి శ్రేష్టంగా మెరుస్తుంది. పిలిచేవారు కూడా అజ్ఞానులు అయినా కానీ మమ్మల్ని భగవంతుడే రచించాడు అని అంటారు కానీ అజ్ఞానం కారణంగా దివ్యజన్మ యొక్క అనుభూతి చేసుకోలేక పోతున్నారు. మాకు భగవంతుడు దివ్యజన్మను ఇచ్చారు అని మీరు కూడా అంటారు, అలాగే వారు కూడా మమ్మల్ని భగవంతుడే రచించారు, భగవంతుడే రచయిత, భగవంతుడే పరిపాలకుడు అని అంటారు కానీ అలా అనటంలో ఇద్దరికీ ఎంతో తేడా ఉంది. మమ్మల్ని తల్లితండ్రులైన బాప్‌దాదా రచించారు అంటే బ్రాహ్మణ జన్మనిచ్చారు అని మీరు అనుభవంతో, నషాతో, జ్ఞానంతో అంటారు. రచయితని, జన్మని, జాతకాన్ని, దివ్య జన్మ యొక్క విధి మరియు సిద్ధి అన్నీ తెలుసు మీకు. ప్రతి ఒక్కరికీ తమ దివ్య జన్మ యొక్క పుట్టినరోజు స్మృతి ఉంది కదా! ఈ దివ్యజన్మ యొక్క విశేషత ఏమిటి? సాధారణ జన్మ తీసుకున్న ఆత్మలు అయితే తమ పుట్టినరోజుని, వివాహం అయిన రోజుని, స్నేహితుల రోజుని, చదువుకున్న రోజుని అన్నీ వేర్వేరుగా జరుపుకుంటారు. కానీ మీరు ఏమి అంటారు? మీ పుట్టినరోజు అదే, వివాహం అయిన రోజు అదే, చదువుకున్న రోజు కూడా అదే. మదర్స్ డే అయినా, ఫాదర్స్ డే అయినా, ఎంగేజ్‌మెంట్ డే అయినా అన్నీ ఒకరోజే. ఇటువంటి దివ్యజన్మ గురించి ఎప్పుడైనా విన్నారా? ఆత్మలైన మీకు కల్పమంతటిలో ఇటువంటి రోజు మరెప్పుడూ రాదు. సత్యయుగంలో కూడా పుట్టినరోజు మరియు వివాహం అయిన రోజు ఒకటే ఉండదు. కానీ ఈ సంగమయుగంలో ఈ గొప్ప జన్మ యొక్క విశేషత, విచిత్రం ఏమిటంటే ఏ రోజు అయితే మీరు బ్రాహ్మణులుగా అయ్యారో ఆ రోజే మీ పుట్టిన రోజు మరియు వివాహం అయిన రోజు. పిలుచుకుంటే అప్పుడే అందరూ నాకు ఒక్క బాబా

Created by Universal Document Converter

తప్పు మరెవ్వరూ లేరు అని ప్రతిజ్ఞ చేస్తారు. ఈ ధృఢ సంకల్పం ముందే చేస్తారు కదా! నీతోనే తింటాను, నీతోనే కూర్చుంటాను, నీతోనే సర్వసంబంధాలు జోడిస్తాను అని అందరూ ప్రతిజ్ఞ చేసారు కదా! పాండవులు, మాతలు, కుమారీలు అందరూ ప్రతిజ్ఞ చేసారు, కనుక స్వప్నంలో కూడా మనసు ఎక్కడికీ వెళ్ళకూడదు. అంత పక్కాయేనా లేక ఎవరైనా తోడు కావాలా? సేవ కోసం విశేషంగా ఎవరైనా తోడు కావాలా? సేవాధారులు మీ తోడా లేక బాబా మీ తోడా? సేవ చేసేవారు అయినా లేక తీసుకునేవారు అయినా కానీ సేవ చేసే సమయంలో కొంచెం కూడా విశేష తగుల్పాటు ఉండకూడదు అంత అతీతంగా మరియు అతిప్రియంగా ఉండాలి. సేవలో సహాయం చేసిన వారు విశేషంగా అనిపిస్తారు కదా! వారు అన్నయ్య అయినా లేక అక్కయ్య అయినా కానీ విశేష సేవ చేస్తే విశేష అధికారం పెట్టుకుంటారు. సేవలో సాక్షిగా అవ్వండి అంటే సాక్షి అయ్యి తోడుగా అవ్వండి. సాక్షి స్థితిని మర్చిపోయి తోడుగా అయితే బాబాని మర్చిపోతారు. కనుక సాక్షి అయ్యి పాత్రను అభినయించే అభ్యాసం చేయండి.

ప్రతి బిడ్డ యొక్క మస్తకంలో విశేషంగా 4 భాగ్య రేఖలు మెరుస్తున్నాయి –1. దివ్యజన్మ యొక్క రేఖ 2. పరమాత్మ పాలన యొక్క రేఖ. 3. పరమాత్మ చదువు యొక్క రేఖ. 4. నిస్వార్థ సేవ యొక్క రేఖ. అందరి మస్తకంలో ఈ నాలుగు భాగ్యరేఖలూ మెరుస్తున్నాయి. కానీ ఆ మెరుపులో మరియు సదా ఏకీరసంగా వృద్ధి పొందడంలో తేడా ఉన్న కారణం మెరుపులో కూడా తేడా కనిపిస్తుంది. ఆది నుండి ఇప్పటి వరకు నాలుగు రేఖలు యదార్థ రూపంలో ఉన్నవారు చాలా తక్కువమంది ఉన్నారు. మధ్యమధ్యలో ఏదోక విషయంలో భాగ్యరేఖ అయిపోతే ఖండితం అయిపోతుంది లేదా మెరుపు తక్కువైపోతుంది, స్పష్టంగా ఉండటం లేదు. హస్తరేఖలు కూడా చూస్తారు కదా! కొందరికి రేఖలు ఖండితంగా ఉంటాయి, కొందరికి ఏకీరసంగా ఉంటాయి కొందరికి స్పష్టంగా ఉంటాయి, కొందరికి స్పష్టంగా ఉండవు. అదేవిధంగా బాప్‌దాదా కూడా పిల్లల యొక్క భాగ్యరేఖలను చూస్తూ ఉంటారు. దివ్యజన్మ అయితే అందరూ తీసుకున్నారు కానీ దివ్యజన్మ యొక్క రేఖ ఖండితం అయిపోతుంది లేదా స్పష్టంగా ఉండటంలేదు. ఎందుకంటే మీ జన్మ యొక్క దర్మంలో అఖండంగా నడవకపోతే భాగ్యరేఖలు ఖండితం అయిపోతాయి. మీ జన్మ యొక్క ధర్మం ఏమిటో, కర్మ ఏమిటో తెలుసు కదా? మామూలుగా అయితే పరమాత్మ పాలనలో కూడా అందరూ నడుస్తున్నారు. బ్రాహ్మణులందరూ నడుస్తున్నారు. సమర్పణ అయిన వారైనా, ప్రవృత్తిలో ఉండేవారైనా కానీ బాబా యొక్క ఆజ్ఞానుసారం నడుస్తున్నారు. ప్రవృత్తిలో ఉండేవారు ఏమంటారు? మీరు సంపాదించినది తింటున్నారా? లేక బాబా ఇచ్చిన దానితో తింటున్నారా? బాబాదే తింటున్నారు కదా! మీదంతా బాబాకే ఇచ్చేశారు అంటే అంతా బాబాదే కదా! సంపాదిస్తున్నారు కానీ సంపాదించిన ధనాన్ని బాబాకి అర్పిస్తున్నారా లేక మీ కోసం ఉపయోగించు కుంటున్నారా? నిమిత్తులు కదా! నిమిత్తులకి తమదంటూ ఏదీ ఉండదు. గృహస్థంలో నాది అనేది ఉంటుంది, నిమిత్తం ఉంటే అన్నీ బాబావి. మీ చేత్తో మీరు వంట చేసుకుంటున్నా కానీ బ్రహ్మాభోజనం తింటున్నాం అని అనుకుంటున్నారు కదా! మొదట ఎవరికి నైవేద్యం పెడతారు? బాబాకి అర్పితం చేస్తారు కదా! అర్పణ చేయటం అంటే బాబా ఇచ్చింది తినటం. బ్రహ్మాభోజనం తింటున్నారు. పిల్లల కోసం ఉపయోగిస్తున్నా కానీ బాబా ఆజ్ఞానుసారం ఉపయోగిస్తున్నారు. సమర్పణ అయిన అన్నయ్యలు, అక్కయ్యలు కూడా భిన్న భిన్న కార్యాలలో తనువు, మనస్సుతో పాటు ధనాన్ని

Created by Universal Document Converter

కూడా ఉపయోగిస్తారు అలాగే ప్రవృత్తిలో ఉండేవారు కూడా తనువుని ఉపయోగిస్తున్నా లేక ధనాన్ని ఉపయోగిస్తున్నా కానీ వాటిని తాకట్టు వస్తువులుగా భావించి బాబా శ్రీమతం ప్రకారంగానే ఉపయోగిస్తున్నారా? తాకట్టు వస్తువుని నాదిగా భావించటం లేదు కదా అంటే మన్మతాన్ని కలపటం లేదు కదా! పరమాత్మ పాలన అయితే బ్రాహ్మణ ఆత్మలందరికీ లభిస్తుంది. పాలన చేసేది శక్తిశాలిగా అయ్యేటందుకు. బ్రహ్మా తల్లి యొక్క పాలన ద్వారా అందరూ మాస్టర్ సర్వశక్తివంతులుగా అయ్యారు. తల్లి యొక్క పాలనకు ప్రత్యక్ష రూపం ఏమిటి? బిడ్డ శక్తివంతంగా అవుతుంది. కొంతమంది పిల్లలు శక్తులను సదా కార్యంలో ఉపయోగిస్తున్నారు, మరికొంతమంది ప్రాప్తులను అంటే పాలనను కార్యంలో ఉపయోగించటం లేదు. అంటే పాలనను ప్రత్యక్షంలోకి తీసుకురావటం లేదు. అందువలన శ్రేష్ఠపాలన లభిస్తున్నా కానీ బలహీనంగా ఉండిపోతున్నారు మరియు భాగ్య రేఖ ఖండితం అయిపోతుంది.

అదేవిధంగా **చదువు యొక్క రేఖ;** చదువు యొక్క లక్ష్యమే శ్రేష్ఠ పదవిని పొందటం, శిక్షకుడు అయిన బాబా చదువు అందరికీ ఒకేలా చెప్తున్నారు మరియు ఒకే సమయంలో చెప్తున్నారు. కానీ శ్రేష్ఠ బ్రాహ్మణ జీవితం యొక్క లేదా చదువు యొక్క పదవి లేదా నషా అందరికీ ఒకే విధంగా ఉండటంలేదు. ఫరిస్తా నుండి దేవత అనే పదవిని సదా స్మృతిలో ఉంచుకోవటం లేదు. అందువలన భాగ్యరేఖలో తేడా వచ్చేస్తుంది.

అదేవిధంగా **సేవ యొక్క రేఖ;** సేవ యొక్క విశేషతని, సాకార రూపంలో బ్రహ్మాబాబా అంతిమ వరదానం రూపంలో ఇచ్చారు - నిరాకారి, నిర్వికారి మరియు నిరహంకారి. నిరాకారి స్థితిలో స్థితులవ్వకుండా ఏ ఆత్మకీ సేవాఫలాన్ని ఇవ్వలేరు. ఎందుకంటే ఆత్మబాణం ఆత్మకే తగులుతుంది. స్వయం సదా ఈ స్థితిలో స్థితులవ్వకపోతే ఎవరికైతే మీరు సేవ చేస్తున్నారో వారు కూడా సదా స్మృతి స్వరూపంగా కాలేరు. అదేవిధంగా నిర్వికారి అంటే ఏ వికారం యొక్క అంశం అయినా ఉంటే ఇతర ఆత్మలను శూద్రవంశం నుండి బ్రాహ్మణ వంశంలోకి పరివర్తన చేయలేరు. ఆ ఆత్మ కూడా శ్రమ చేయాల్సి ఉంటుంది. అందువలన ప్రేమ ఫలాన్ని సదా అనుభవం చేసుకోలేరు. నిరహంకారి అంటే ఫలస్వరూపంగా అయ్యి తలవంచటం. నిర్మానంగా అవ్వకుండా నిర్మాణంలో అంటే సేవలో సఫలత లభించదు. కనుక నిరాకారి, నిర్వికారి, నిరహంకారి ఈ మూడు వరదానాలను సదా ప్రత్యక్షంలోకి తీసుకురావాలి. దీనినే అఖండ భాగ్యరేఖ అని అంటారు. ఇప్పుడు నాలుగు భాగ్యరేఖలను పరిశీలించుకోండి - ఖండితంగా ఉన్నాయా? అఖండితంగా ఉన్నాయా? స్పష్టంగా ఉన్నాయా? అస్పష్టంగా ఉన్నాయా? కోట్లలో కొద్దిమందిగా అయితే అయిపోయారు కానీ ఆ కొద్దిమందిలో కొద్దిమందిగా అవ్వాలి. ఎవరైతే కొద్దిమందిలో కొద్దిమందిగా అవుతారో వారే సర్వుల ద్వారా గౌరవనీయంగా మరియు భవిష్యత్తులో పూజ్యనీయంగా అవుతారు. ఎవరైతే అఖండ భాగ్యరేఖ కలవారిగా ఉంటారో వారి గుర్తు - వారు ఇప్పుడు కూడా సర్వబ్రాహ్మణ పరివారానికి ప్రియంగా ఉంటారు. గౌరవనీయంగా ఉంటారు కనుక అందరి నుండి ఆశీర్వాదాలు లభిస్తాయి మరియు అందరి భాగ్యరేఖలను మెరిపిస్తూ ఉంటారు. నేనెవరు? అని మిమ్మల్ని మీరు అడగండి. ఈరోజు బాప్‌దాదా ఏమి చూసారో విన్నారా? ప్రపంచంలోని వారు అంటారు మా పరిపాలకుడు, జన్మదాత భగవంతుడు అని, కానీ ఆ జన్మదాత యొక్క పరిచయమే తెలియదు. కానీ మీరు నషాతో చెప్పగలరు - జన్మదాత, పరిపాలకుడు అయిన పరమాత్మ ఎలా ఉంటారో!

Created by Universal Document Converter

బ్రహ్మాబాబా యొక్క పాలన కూడా లభిస్తుంది మరియు శివబాబా యొక్క శ్రేష్ఠమతంపై నడిచి యోగ్య ఆత్మలు అయ్యారు. తండ్రి పిల్లలను యోగ్యులుగా చేస్తారు, తల్లి శక్తిశాలిగా తయారుచేస్తుంది. రెండు అనుభవాలు ఉన్నాయి కదా! మంచిది. గీతాపాఠశాలల వాళ్ళు చాలామంది వచ్చారు. గీతాపాఠశాలల వాళ్ళు అంటే ఎవరు? గీతాజ్ఞానం వినే అర్జునులు. అర్జునులుగా భావించి గీతాజ్ఞానం వింటున్నారా లేక ఇక వేరే అర్జునుడు ఉన్నారా? నేను అర్జునుడిని అని భావిస్తున్నారా? నేను అర్జునుడిని, భగవంతుడు విశేషంగా నా కోసం గీతాజ్ఞానం వినిపిస్తున్నారు అని సదా అనుభవం చేసుకుంటూ వినండి. గీతా పాఠశాల వాళ్ళు అందరికంటే నెంబర్‌వన్ అయిపోతారు. ఈ విధితో వింటే ముందుకి వెళ్ళిపోతారు. టీచర్స్‌ని బిజీగా ఉండటానికి గీతాపాఠశాలలు బావున్నాయి కదా! గీతాపాఠశాలలు చక్రవర్తిగా కూడా చేస్తాయి మరియు బిజీగా కూడా ఉంచుతాయి. వృద్ధి కూడా బాగా జరుగుతుంది. తక్కువ శ్రమతో ఎక్కువ సహాయకారులు తయారవుతారు. గీతాపాఠశాలల వారే బలిహారం అవుతారు కదా! అందువలన గ్రామీణులు బాబాకి ఇష్టమనిపిస్తారు. పెద్ద స్థానాలలో మాయ కూడా పెద్దగా వస్తుంది. గ్రామీణులకు మాయ కూడా తక్కువగానే వస్తుంది. అందువలన గ్రామీణులు మంచివారు. ఎక్కడి వారు ఎక్కువమంది వచ్చినా కానీ ఇప్పుడు అందరూ మధువన నివాసులే.

టీచర్స్ అందరి శాశ్వత చిరునామా ఏది? మధువనం కదా! సేవాకేంద్రాలు దుకాణాలు, మధువనం ఇల్లు. ఎక్కువ ఏది జ్ఞాపకం ఉంటుంది? ఇల్లా లేక దుకాణమా? కొందరికి అయితే దుకాణమే ఎక్కువ గుర్తు ఉంటుంది. నిద్రపోయినా కానీ దుకాణమే జ్ఞాపకం వస్తుంది. మీరు ఎక్కడ కావాలంటే అక్కడ బుద్ధిని స్థితులు చేయగలరా? సేవాకేంద్రంలో ఉంటూ కూడా మధువననివాసిగా అవ్వగలరా మరియు మదువనంలో ఉంటూ కూడా సేవాధారిగా కాగలరా? ఈ అభ్యాసం ఉంది కదా? ఒక్క సెకనులో ఆలోచించగానే స్థితులైపోవాలి. టీచర్స్ యొక్క విశేషత ఇదే. బుద్ధిని కూడా సమర్పితం చేసారు కదా లేక కేవలం సేవ కోసమే సమర్పితం అయ్యారా? సమర్పిత బుద్ధి అంటే ఎప్పుడు కావాలంటే, ఎక్కడ కావాలంటే అక్కడ స్థితులైపోవాలి. ఇది విశేషతకు గుర్తు. బుద్ధి సహితంగా సమర్పితం అయిపోవాలి. అలాగే అయ్యారు కదా లేక బుద్ధితో సగమే సమర్పితం అయ్యి శారీరకంగా పూర్తిగా సమర్పితం అయ్యారా?

యోగంలో కూర్చున్నప్పుడు ఆత్మాభిమాని స్థితికి బదులు సేవ స్మృతి వస్తుంది అని కొంతమంది టీచర్స్ అంటున్నారు. కానీ ఆవిధంగా రాకూడదు. ఎందుకంటే అంతిమ సమయంలో అశరీరిగా అవ్వటానికి బదులు సేవాసంకల్పం నడిస్తే ఒక్క సెకండు పరీక్షలో ఫెయిల్ అయిపోతారు. ఆ సమయంలో బాబా చెప్పిన నిరాకారి, నిర్వికారి, నిరహంకారి స్థితి తప్ప మరేదీ గుర్తు ఉండకూడదు. బ్రహ్మాబాబా కూడా అంతిమ స్థితిని ఈవిధంగానే తయారు చేసుకున్నారు కదా – పూర్తి నిరాకారిగా అయిపోయారు. సేవలో అయితే మరలా సాకారంలోకి వచ్చేస్తారు. కనుక ఏ సమయంలో ఏ స్థితి కావాలో ఆ స్థితిని ధారణ చేసే అభ్యాసం చేయండి, లేకపోతే మోసపోతారు. వచ్చింది సేవాసంకల్పమే కదా, వ్యర్థసంకల్పాలు, వికారి సంకల్పాలు రాలేదు కదా అని అనుకోకండి. అయినా కానీ అది కంట్రోలింగ్ పవర్ అవ్వలేదు కదా! నియంత్రణా శక్తి లేకపోతే పాలనాశక్తి కూడా రాదు కనుక పరిపాలకులుగా కాలేరు కనుక అభ్యాసం చేయండి. ఇప్పుడు చాలాకాలం యొక్క అభ్యాసం కావాలి. దీనికి తేలికగా వదిలేయకూడదు. టీచర్స్ ఏ అభ్యాసం చేయాలో విన్నారా?

Created by Universal Document Converter

అప్పుడే తండ్రిని అనుసరించేవారు అని టీచర్స్‌ని అంటారు. సదా బ్రహ్మాబాబాని ఎదురుగా ఉంచుకోండి, ఈ మూడు వరదానాలు స్మృతిలో ఉంచుకోండి మరియు అనుసరించండి. ఇది అయితే సహజమే కదా! ఈ అంతిమ వరదానం చాలా శక్తిశాలి. ఈ మూడు వరదానాలను సదా స్మృతిలో ఉంచుకుని జీవితంలోకి తీసుకువస్తే బాబా యొక్క హృదయసింహాసనానికి మరియు రాజ్యసింహాసనానికి అధికారులుగా తప్పక కాగలరు. మంచిది.

**బాబా సమానమైన జ్ఞానసాగర, శక్తిశాలి పిల్లలందరికీ, సదా భాగ్యవిధాత ద్వారా స్పష్ట శ్రేష్ఠ భాగ్యరేఖలు గల భాగ్యవాన్ ఆత్మలకు, సదా బాబా సమానంగా మూడు వరదానాలను పొందిన విశేషాత్మలకు, సదా బ్రాహ్మణ జన్మ యొక్క పాలన మరియు చదువుని వృద్ధి చేసుకునేవారికి ఇటువంటి అఖండ భాగ్యవాన్ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సదా ప్రసన్నంగా ఏవిధంగా ఉండాలి? ..... 17-12-89

ఈరోజు సమర్ధ బాబా నలువైపులా ఉన్న తన యొక్క మాస్టర్ సమర్ధ పిల్లలను చూస్తున్నారు. ఒకరు - సదా సమర్ధులు రెండవవారు - అప్పుడప్పుడు సమర్ధంగా మరియు అప్పుడప్పుడు వ్యర్ధం వైపు వద్దనుకున్నా కానీ ఆకర్షితులైపోతారు; ఎందుకంటే ఎక్కడ సమర్ధ స్థితి ఉంటుందో అక్కడ వ్యర్ధం ఉండదు. సంకల్పాలు కూడా వ్యర్ధంగా ఉత్పన్నం అవ్వవు. బాప్‌దాదా చూస్తున్నారు - కొంతమంది పిల్లలు ఇప్పటి వరకు కూడా బాబా ముందు ఫిర్యాదు చేస్తున్నారు అప్పుడప్పుడు వ్యర్ధసంకల్పాలు స్మృతిని ఫిర్యాదుగా చేసేస్తున్నాయి. మేం వ్యర్ధ సంకల్పాలను వద్దనుకున్నా కానీ అవి వచ్చేస్తున్నాయి అంటున్నారు. ఎక్కువలో ఎక్కువ మంది వికల్పాలు చేయటాన్ని సమయానుసారంగా సమాప్తి చేసేసుకున్నారు కానీ వ్యర్ధం చూడటం, వ్యర్ధం మాట్లాడటం, వ్యర్ధం వినటం మరియు ఆలోచించటం, వ్యర్ధంగా సమయాన్ని పోగొట్టడంలో పూర్తిగా పాస్ అవ్వలేదు. ఎందుకంటే రోజంతటి దినచర్యలో అమృతవేళ నుండి మనస్సు, బుద్ధిని సమర్ధస్థితిలో స్థితులు చేసే కార్యక్రమాన్ని తయారు చేసుకోవటం లేదు. అందువలన అలజడి అయిపోతున్నారు. మీ స్థూలకార్యం యొక్క కార్యక్రమాలను దినచర్యను అనుసరించి తయారు చేసుకుంటారు కదా అదేవిధంగా మీ మనస్సు యొక్క సమర్ధ స్థితి గురించి కార్యక్రమాన్ని తయారు చేసుకుంటే స్వతహాగానే ఎప్పుడూ కూడా అలజడి (అప్‌సెట్) అవ్వరు. ఎంతంతగా మీ మనస్సుని సమర్ధ సంకల్పాలలో బిజీ చేస్తారో అంతగా మనస్సు అలజడి అవ్వడానికి సమయమే దొరకదు. ఈనాటి ప్రపంచంలో ఉన్నత స్థితిలో ఉన్నవారిని అంటే వారిని మీరు ఐ.పి (ఇంపార్టెంట్ పెర్సన్) లేదా వి.ఐ.పి. (వెరీ ఇంపార్టెంట్ పెర్సన్) అని అంటారు. అటువంటి వారు ఎప్పుడూ తమ దినచర్యను సమయానుసారంగా తయారు చేసుకుంటారు. మరి మీరు ఎవరు? వారు వి.ఐ.పి.లే కానీ మీరు మొత్తం విశ్వంలో ఈశ్వరీయ సంతానులు, బ్రాహ్మణ జీవితం కలవారు కనుక మీ ముందు ఎన్ని "వి" లు పెట్టినా తక్కువే. ఎందుకంటే మీ ఆధారంగానే విశ్వ పరివర్తన అవుతుంది. విశ్వ నవ నిర్మాణానికి మీరు ఆధారమూర్తులు. బేహద్ డ్రామాలో హీరో పాత్రధారులు మరియు వజ్రతుల్య జీవితం కలవారు. మరి మీరెంత గొప్పవారు! ఈ శుద్ధ నషా సదా ఉంటుందా?

Created by Universal Document Converter

అప్పుడే తండ్రిని అనుసరించేవారు అని టీచర్స్‌ని అంటారు. సదా బ్రహ్మాబాబాని ఎదురుగా ఉంచుకోండి, ఈ మూడు వరదానాలు స్మృతిలో ఉంచుకోండి మరియు అనుసరించండి. ఇది అయితే సహజమే కదా! ఈ అంతిమ వరదానం చాలా శక్తిశాలి. ఈ మూడు వరదానాలను సదా స్మృతిలో ఉంచుకుని జీవితంలోకి తీసుకువస్తే బాబా యొక్క హృదయసింహాసనానికి మరియు రాజ్యసింహాసనానికి అధికారులుగా తప్పక కాగలరు. మంచిది.

**బాబా సమానమైన జ్ఞానసాగర, శక్తిశాలి పిల్లలందరికీ, సదా భాగ్యవిధాత ద్వారా స్పష్ట శ్రేష్ఠ భాగ్యరేఖలు గల భాగ్యవాన్ ఆత్మలకు, సదా బాబా సమానంగా మూడు వరదానాలను పొందిన విశేషాత్మలకు, సదా బ్రాహ్మణ జన్మ యొక్క పాలన మరియు చదువుని వృద్ధి చేసుకునేవారికి ఇటువంటి అఖండ భాగ్యవాన్ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సదా ప్రసన్నంగా ఏవిధంగా ఉండాలి? ..... 17-12-89

ఈరోజు సమర్థ బాబా నలువైపులా ఉన్న తన యొక్క మాస్టర్ సమర్థ పిల్లలను చూస్తున్నారు. ఒకరు – సదా సమర్థులు రెండవవారు – అప్పుడప్పుడు సమర్థంగా మరియు అప్పుడప్పుడు వ్యర్థం వైపు వద్దనుకున్నా కానీ ఆకర్షితులైపోతారు; ఎందుకంటే ఎక్కడ సమర్థ స్థితి ఉంటుందో అక్కడ వ్యర్థం ఉండదు. సంకల్పాలు కూడా వ్యర్థంగా ఉత్పన్నం అవ్వవు. బాప్‌దాదా చూస్తున్నారు – కొంతమంది పిల్లలు ఇప్పటి వరకు కూడా బాబా ముందు ఫిర్యాదు చేస్తున్నారు అప్పుడప్పుడు వ్యర్థసంకల్పాలు స్మృతిని ఫిర్యాదుగా చేసేస్తున్నాయి. మేం వ్యర్థ సంకల్పాలను వద్దనుకున్నా కానీ అవి వచ్చేస్తున్నాయి అంటున్నారు. ఎక్కువలో ఎక్కువ మంది వికల్పాలు చేయటాన్ని సమయానుసారంగా సమాప్తి చేసేసుకున్నారు కానీ వ్యర్థం చూడటం, వ్యర్థం మాట్లాడటం, వ్యర్థం వినటం మరియు ఆలోచించటం, వ్యర్థంగా సమయాన్ని పోగొట్టడంలో పూర్తిగా పాస్ అవ్వలేదు. ఎందుకంటే రోజంతటి దినచర్యలో అమృతవేళ నుండి మనస్సు, బుద్ధిని సమర్థస్థితిలో స్థితులు చేసే కార్యక్రమాన్ని తయారు చేసుకోవటం లేదు. అందువలన అలజడి అయిపోతున్నారు. మీ స్థూలకార్యం యొక్క కార్యక్రమాలను దినచర్యను అనుసరించి తయారు చేసుకుంటారు కదా అదేవిధంగా మీ మనస్సు యొక్క సమర్థ స్థితి గురించి కార్యక్రమాన్ని తయారు చేసుకుంటే స్వతహాగానే ఎప్పుడూ కూడా అలజడి (అప్‌సెట్) అవ్వరు. ఎంతంతగా మీ మనస్సుని సమర్థ సంకల్పాలలో బిజీ చేస్తారో అంతగా మనస్సు అలజడి అవ్వడానికి సమయమే దొరకదు. ఈనాటి ప్రపంచంలో ఉన్నత స్థితిలో ఉన్నవారిని అంటే వారిని మీరు ఐ.పి (ఇంపార్టెంట్ పెర్సన్) లేదా వి.ఐ.పి. (వెరీ ఇంపార్టెంట్ పెర్సన్) అని అంటారు. అటువంటి వారు ఎప్పుడూ తమ దినచర్యను సమయానుసారంగా తయారు చేసుకుంటారు. మరి మీరు ఎవరు? వారు వి.ఐ.పి.లే కానీ మీరు మొత్తం విశ్వంలో ఈశ్వరీయ సంతానులు, బ్రాహ్మణ జీవితం కలవారు కనుక మీ ముందు ఎన్ని " వి" లు పెట్టినా తక్కువే. ఎందుకంటే మీ ఆధారంగానే విశ్వ పరివర్తన అవుతుంది. విశ్వ నవ నిర్మాణానికి మీరు ఆధారమూర్తులు. బేహద్ డ్రామాలో హీరో పాత్రధారులు మరియు వజ్రతుల్య జీవితం కలవారు. మరి మీరెంత గొప్పవారు! ఈ శుద్ధ నషా సమర్థంగా తయారు

Created by Universal Document Converter

చేస్తుంది. దేహాభిమానం యొక్క నషా క్రిందకి తీసుకువచ్చేస్తుంది కానీ మీది ఆత్మిక నషా; ఇది ఎప్పుడూ క్రిందకి తీసుకురాదు, సదా ఉన్నత ఎగిరేకళలోకి తీసుకు వెళ్తుంది. కనుక వ్యర్థానికి ఆకర్షితం అవ్వటానికి కారణం – మీ మనస్సు, బుద్ధి యొక్క దినచర్యను తయారు చేసుకోకపోవటమే మనస్సుని బిజీగా ఉంచుకునే కళను సంపూర్ణరీతిలో సదా ఉపయోగించటం లేదు.

రెండవ విషయం – బాప్‌దాదా అమృతవేళ నుండి రాత్రి పడుకునే వరకు మనసా, వాచా, కర్మణా, సంబంధ సంపర్కాలలో ఎలా నడుచుకోవాలో లేదా ఉండాలో అన్నింటికీ శ్రీమతాన్ని అంటే ఆజ్ఞ ఇచ్చారు. మనస్సులో ఏమి స్మృతి ఉంచుకోవాలో ప్రతి కర్మలో మనస్సు గురించి ఆజ్ఞ లేదా సలహా లభించింది. మరి మీరందరూ ఆజ్ఞాకారి పిల్లలే కదా లేక అలా తయారవుతున్నారా. ఆజ్ఞాకారి అంటే తండ్రి సంబంధంతో బాబా అడుగులో అడుగు వేసేవారు. రెండవ సంబంధం – ప్రేయసి. ప్రేయసి ఏమి చేస్తుంది? ఆమెకు ఏ శిక్షణ లభిస్తుంది? ప్రియుని అడుగులో అడుగువేసి నడవమని చెప్తారు. కనుక ఆజ్ఞాకారి అంటే బాప్‌దాదా యొక్క ఆజ్ఞ రూపీ అడుగులో అడుగు వేయటం, ఇది సహజమా లేక కష్టమా? సరైనదా, కాదా, ఎలా అడుగు వేయాలి... ఇలా ఆలోచించుకోవలసిన పని లేదు. సహజమేనా, కాదా? మొత్తం రోజంతటిలో నడుస్తూ, నడుస్తూ ఏవొక ఆజ్ఞలను అతిక్రమిస్తున్నారు. విషయాలు చిన్న చిన్నవే కానీ అవాజ్ఞ అయిన కారణంగా కొంచెం కొంచెం బరువు జమ అయిపోతుంది. ఆజ్ఞాకారికి సర్వసంబంధాలతో పరమాత్మ నుండి ఆశీర్వాదాలు లభిస్తాయి. ఇది నియమం. సాధారణంగా కూడా ఎవరైనా ఎవరి ఆజ్ఞానుసారం అయినా ప్రతీ దానికి అలాగే అంటూ పని చేస్తే ఎవరికి ఆ పని చేసి పెడుతున్నారో వారి ద్వారా ఆశీర్వాదాలు తప్పక లభిస్తాయి కదా! కానీ ఇవి పరమాత్మని ఆశీర్వాదాలు; పరమాత్మ ఆశీర్వాదాల కారణంగా ఆజ్ఞాకారి ఆత్మ సదా డబల్ లైట్‌గా ఎగిరేకళలో ఉంటుంది. దానితో పాటు ఆజ్ఞాకారి ఆత్మ ఆజ్ఞను పాటించింది కనుక బాబా నుండి ఆత్మిక శక్తి (విల్‌పవర్) విశేష వరదాన రూపంలో, వారసత్వ రూపంలో లభిస్తుంది. బాబా సర్వ శక్తులను వీలునామా వ్రాసి పిల్లలకి ఇస్తున్నారు అందువలన వారికి సర్వశక్తులూ లభిస్తాయి. ఈవిధమైన ఆత్మిక శక్తిని ప్రాప్తింప చేసుకునే ఆజ్ఞాకారి ఆత్మ, వారసత్వం, వరదానం మరియు ఆశీర్వాదాలు అన్నింటినీ ప్రాప్తింప చేసుకుంటుంది. కనుక సదా సంతోషంతో నాట్యం చేస్తూ ఓహో! ఓహో!! అని పాటలు పాడుకుంటూ ఎగురుతూ ఉంటారు. ఎందుకంటే వారి ప్రతి కర్మ ప్రత్యక్షఫలాన్ని ఇచ్చేదిగా ఉంటుంది. కర్మ అనేది బీజం, బీజం శక్తిశాలిగా ఉంటే ఫలం కూడా ఆవిధంగానే వస్తుంది కదా! కనుక ప్రతీ కర్మలో శ్రమ లేకుండానే ప్రత్యక్ష ఫలం స్వతహాగానే ప్రాప్తిస్తుంది. ఫలం యొక్క శక్తితో శరీరం కూడా శక్తిశాలి అవుతుంది కదా! అదేవిధంగా కర్మ యొక్క ప్రత్యక్షఫలం యొక్క ప్రాప్తి కారణంగా ఆత్మ సదా సమర్థంగా ఉంటుంది. కనుక సదా సమర్థంగా ఉండటానికి రెండవ ఆధారం – సదా మరియు స్వతహా ఆజ్ఞాకారిగా అవ్వటం. ఇటువంటి సమర్థ ఆత్మ సదా సహజంగా ఎగురుతూ తన యొక్క సంపూర్ణగమ్యానికి అంటే బాబా యొక్క సమీపస్థితిని ప్రాప్తింపచేసుకుంటుంది. కనుక వ్యర్థం వైపు ఆకర్షితం అవ్వటానికి కారణం – అవాజ్ఞ; పెద్ద పెద్ద అవాజ్ఞలు చేయటం లేదు. చిన్న చిన్నవే జరుగుతున్నాయి. ముఖ్యమైన మొదటి ఆజ్ఞ – పవిత్రంగా అవ్వండి. కామజీత్‌లుగా జగత్‌జీత్‌లుగా అవ్వండి; ఈ ఆజ్ఞని పాలన చేయటంలో ఎక్కువమంది పాస్ అయిపోతున్నారు. అమాయక మాతలు కూడా ఇందులో పాస్ అయిపోతున్నారు. ఏ విషయం అయితే ప్రపంచం అసంభవం

Created by Universal Document Converter

అనుకుంటుందో దానిలో పాస్ అయిపోతున్నారు. కానీ దాని యొక్క తమ్ముడు - క్రోధం; దీనిలో అప్పుడప్పుడు సగం పెయిల్ అయిపోతున్నారు. మరలా తెలివి కూడా చాలా ఉంటుంది. కొంతమంది పిల్లలు అంటున్నారు - కోప్పడలేదు కానీ కొంచెం ప్రతాపం చూపించాలి కదా అందువలన కోపం రావటం లేదు కానీ కొంచెం ప్రతాపం చూపిస్తున్నాను అని అంటున్నారు. అసంభవాన్ని సంభవం చేసారు కానీ దానికి చిన్న తమ్ముడు ఈ క్రోధం. దీనిని ఆజ్ఞ అంటారా? అవాజ్ఞ అంటారా? దీనికంటే కొంచెం చిన్న అవాజ్ఞ ఏమిటంటే అమృతవేళ యొక్క నియమాన్ని సగమే పాటిస్తున్నారు. లేచి కూర్చుంటున్నారు కానీ బాబా ఆజ్ఞ ఎలా ఉందో ఆ విధితో సిద్ధిని పొందుతున్నారా? అంటే శక్తిశాలి స్థితి ఉంటుందా? మధురమైన శాంతితోపాటు నిద్ర యొక్క శాంతి కూడా కలిసిపోతుంది. బాప్‌దాదా ప్రతి ఒక్కరికీ తమ తమ వారం రోజుల టి.వి చూపిస్తే చాలా మజా వస్తుంది. సగం ఆజ్ఞను పాటిస్తున్నారు, నియమపూర్వకంగా అవుతున్నారు కానీ సిద్ధి స్వరూపులుగా అవ్వటం లేదు. దీనిని ఏమి అంటారు? ఈవిధంగా చిన్న చిన్న ఆజ్ఞలను అతిక్రమిస్తున్నారు. ఇదేవిధంగా మరొక చిన్న ఆజ్ఞ ఏమిటంటే ఏ ఆత్మకి దు:ఖాన్ని ఇవ్వకండి. దు:ఖాన్ని తీసుకోకండి. దీనిలో కూడా దు:ఖాన్ని ఇవ్వటం లేదు కానీ తీసుకుంటున్నారు కదా? వ్యర్ధ సంకల్పాలు నడవడానికి కారణం ఇదే. వ్యర్ధంగా దు:ఖాన్ని తీసుకున్నారు, విన్నారు కనుకే దు:ఖీ అయ్యారు. విన్న విషయం వద్దనుకున్నా కానీ మనస్సులో తిరుగుతూ ఉంటుంది. ఇలా ఎందుకు అన్నారు, ఇలా అనటం బాలేదు, ఇలా అవ్వకూడదు... ఇలా వ్యర్ధం వినే, చూసే అలవాటు 63 జన్మలుగా మనస్సుకి ఉంది అందువలన ఇప్పుడు కూడా దానివైపు ఆకర్షితం అయిపోతున్నారు. చిన్న చిన్న అవాజ్ఞలు మనస్సుని భారం చేసేస్తున్నాయి. భారంగా అయిపోయిన కారణంగా ఉన్నత స్థితి వైపుకి ఎగురలేకపోతున్నారు. ఇది చాలా గుహ్యగతి. ఏవిధంగా అయితే వెనుకటి జన్మల పాప కర్మలభారం ఆత్మని ఎగరనివ్వటంలేదో అదేవిధంగా ఈ జన్మలో చేసిన చిన్న చిన్న అవాజ్ఞల యొక్క భారం ఏ స్థితి కావాలనుకుంటే ఆ స్థితిని అనుభవం చేసుకోనివ్వటం లేదు.

బ్రాహ్మణుల యొక్క నడవడిక చాలా బావుంది. ఎలా ఉన్నారు? అని బాప్‌దాదా అడిగితే బావున్నాం, చాలా బావున్నాం అని అందరూ అంటారు కానీ ఏ స్థితి కావాలో ఆ స్థితి ఉందా అని అడిగితే నిశ్శబ్దం అయిపోతున్నారు. దీనికి కారణం - ఈ అవాజ్ఞల యొక్క భారం. ఇది సదా సమర్ధంగా కానివ్వటం లేదు. కనుక ఈరోజు నుండి సదా ఇదే సూక్తిని స్మృతి ఉంచుకోండి - వ్యర్ధం ఆలోచించకండి, చూడకండి, వినకండి, మాట్లాడకండి. వ్యర్ధ కర్మల్లో సమయాన్ని పోగొట్టకండి. చెడు నుండి అయితే అతీతం అయిపోయారు. ఇప్పుడు ఇటువంటి ఆజ్ఞాకారి చరిత్ర యొక్క చిత్రాన్ని తయారుచేయండి. అటువంటి వారినే సదా సమర్ధ ఆత్మ అని అంటారు. మంచిది.

టీచర్స్ అందరూ చిత్రకారులేనా? చిత్రాలు గీయటం వస్తుందా? మీ శ్రేష్ఠ చరిత్ర యొక్క చిత్రాన్ని గీసుకోవటం వస్తుంది కదా? పెద్ద పెద్ద చిత్రకారులు అంటే ప్రతీ అడుగులో చరిత్ర యొక్క చిత్రం తయారవుతూ ఉంటుంది. ఈ చరిత్ర యొక్క చిత్రాన్ని తయారు చేసుకున్న కారణంగానే అర్ధకల్పం వరకు మీ జడచిత్రాలు ఉంటాయి. కనుక టీచర్స్ అంటే పెద్ద పెద్ద చిత్రకారులు. మా చిత్రాన్ని మీరు తయారు చేసుకుంటున్నారు మరియు ఇతర ఆత్మలను కూడా చిత్రకారులుగా చేస్తున్నారు. ఇతరుల యొక్క శ్రేష్ఠ చరిత్రను తయారు చేసే నిమిత్తులు టీచర్స్. దీనిలోనే బిజీగా

Created by Universal Document Converter

ఉంటున్నారు కదా! పూర్తిగా బిజీగా ఉండండి. ఒక్క సెకండు అయినా మనస్సుని, బుద్ధిని తీరికగా ఉంచితే వ్యర్ధసంకల్పాలు. తమ వైపుకి ఆకర్షించేసుకుంటాయి. చెప్పాను కదా – సదా ఆజ్ఞాకారి ఆత్మకి గుర్తు ఏమిటంటే సదా సేవలో ప్రత్యక్షఫలం పొందుతుంది. సేవలో ఒకసారి ప్రత్యక్షఫలం లభిస్తుంది, ఒకసారి లభించటంలేదు. దీనికి కారణం ఏమిటి? ఏదో ఒక అవాజ్ఞ జరుగుతుంది. టీచర్స్ అంటే అమృతవేళ నుండి రాత్రి వరకు ప్రతి ఆజ్ఞ యొక్క అడుగులో అడుగు వేసేవారు. అటువంటి టీచర్స్‌యేనా లేక అప్పుడప్పుడు సోమరితనం వచ్చేస్తుందా? సోమరిగా కాకూడదు. భాధ్యతా కిరీటధారులే కదా! కిరీటం అప్పుడప్పుడు బరువు అనిపించి తీసేస్తున్నారా? మీరు తీసేసేవారు కాదు కదా! సదా ఆజ్ఞాకారి అంటే సదా భాధ్యతా కిరీటధారులు, టీచర్స్ అయితే అందరూ కానీ ఇటువంటి వారిని యోగ్య మరియు యోగి టీచర్ అని అంటారు.

టీచర్స్ ఎప్పుడూ ఫిర్యాదులు చేయకూడదు. ఇతరులను సంపూర్ణంగా (కంప్లీట్) తయారుచేసేవారే కానీ ఫిర్యాదులు (కంప్లెయింట్స్) చేసేవారు కాదు. ఏం చేయము, ఇలా అయిపోయింది. అవ్వకూడదు కానీ అయిపోయింది అని ఉత్తరాలు రాయటం లేదు కదా! సమాప్తి అయిపోయింది కదా! చెప్పాను కదా – ఉత్తరం తప్పక వ్రాయండి మధువనానికి ఉత్తరాలు పంపండి కానీ " నేను సదా ఓ.కే." అని రెండు లైన్లు రాయండి అంతే. చదివేవారికి కూడా సమయం లేదు. ఉత్తరానికి జవాబు రాలేదు అని ఫిర్యాదు చేస్తారు. వాస్తవానికి మీఅందరి ఉత్తరాలకు సమాధానంబాప్‌దాదా రోజు మురళీలో  ఇస్తారు. మీరు ఓ.కె. అని రాస్తే బాప్‌దాదా దానికి జవాబుగా ప్రియస్మృతులు మరియు నమస్తే అని అంటారు – ఇది సమాధానం అయ్యింది కదా! సమయాన్ని కూడా పొదుపు చేసుకోవాలి కదా! సేవాసమాచారాన్ని కూడా క్లుప్తంగా వ్రాయండి. అప్పుడు సమయం  కాగితం, పోస్ట్ అన్నీ పొదుపు అవుతాయి. విస్తారంగా వ్రాయమని ఎవరికైనా ఆజ్ఞ లభిస్తే వ్రాయండి కానీ రెండు లైన్లలో మీ పొరపాటుకి క్షమాపణ అడగవచ్చు. దాచిపెట్టకండి కానీ క్లుప్తంగా వ్రాయండి. ఎన్ని ఉత్తరాలు వ్రాస్తారో! వాటిలో ఏ సారం ఉండదు. బాబా నా ఈ పని చేసిపెట్టు, నాకు సరి చేయి, నా వ్యాపారాన్ని సరి చేయి, నా భార్యకు సరి చేయి  ఇలాంటి ఉత్తరాలు ఒకసారి కాదు, పదిసార్లు పంపిస్తారు. కనుక ఇప్పుడు పొదుపు యొక్క అవతారిగా అవ్వండి  మరియు  తయారుచేయండి.

అందరికీ ఈ కలయిక మంచిగా అనిపిస్తుంది కదా! ప్రపంచంలో వాళ్ళు కేవలం రెండు రోజుల మేళా జరుపుకుంటారు కానీ మీది నాలుగురోజుల మేళా, ఈ కలయిక అందరికీ ఇష్టమే కదా! మంచిది.

**నలువైపుల ఉన్న సదా సమర్థ ఆత్మలకి, సదా ప్రతీ అడుగులో ఆజ్ఞాకారిగా ఉండే ఆజ్ఞాకారి పిల్లలకు, సదా వ్యర్థాన్ని సమర్థంలోకి పరివర్తన చేసే విశ్వ పరివర్తక ఆత్మలకు, సదా స్వ చరిత్ర యొక్క చిత్రాన్ని గీసుకునే చిత్రకారులైన పిల్లలకి సమర్థ బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# త్రిదేవ రచయిత ద్వారా వరదానాల యొక్క ప్రాప్తి...... 21-12-89

ఈరోజు త్రిదేవ రచయిత తన సాకారి మరియు ఆకారి రచనను చూస్తున్నారు. రెండు రచనలూ అతిప్రియం. అందువలనే రచయిత రచనను చూసి సంతోషిస్తున్నారు. " ఓహో నా రచయిత" అని రచన పాటలు పాడుకుంటుంటే, " ఓహో నా రచన " అని రచయిత పాడుకుంటున్నారు. రచన అంటే రచయితకు ఇష్టం.ప్రియమైనవారికి అన్ని వేళలా అన్నీ ఇచ్చి సంపన్నంగా చేస్తారు. కనుక బాబా తన ప్రతి ఒక్క శ్రేష్ట రచనకు విశేషంగా మూడు సంబంధాల ద్వారా ఎంత సంపన్నం చేశారు! తండ్రి సంబంధంతో దాతగా అయ్యి జ్ఞాన ఖజానాతో సంపన్నంగా చేశారు, శిక్షకుని రూపంతో భాగ్యవిధాత అయ్యి అనేక జన్మల కొరకు భాగ్యవంతులుగా చేశారు, సద్గురువు రూపంలో వరదాత అయ్యి వరదానాలతో జోలెను నింపుతున్నారు. ఇదే అవినాశి స్నేహం లేదా ప్రేమ. ప్రేమ యొక్క విశేషత ఏమిటంటే ఎవరితో ప్రేమ ఉంటుందో వారిలో లోపం మంచిగా అనిపించదు. లోపాన్ని అద్భుత రూపంలోకి పరివర్తన చేస్తారు. బాబాకి కూడా పిల్లల యొక్క లోపాన్ని సదా అద్భుత రూపంలోకి పరివర్తన చేయాలనే శుభ సంకల్పం ఉంటుంది. ప్రేమ కారణంగా బాబా పిల్లల శ్రమను చూడలేరు. ఏదైనా శ్రమ చేయాల్సి ఉంటే చేయండి కానీ బ్రాహ్మణ జీవితంలో శ్రమ చేయవల్సిన అవసరమే లేదు. ఎందుకంటే దాత, విధాత, వరదాత మూడు సంబంధాల ద్వారా ఎంత సంపన్నం అవుతున్నారంటే శ్రమ లేకుండానే ఆత్మిక మజాలో ఉండవచ్చు. వారసత్వం, చదువు, వరదానాలు కూడా లభించాయి కదా! ఎవరికైతే ఈ మూడు ప్రాప్తులు లభించాయో అటువంటి సర్వప్రాప్తి ఆత్మలకి శ్రమ చేయవల్సిన అవసరం ఏమిటి? ఒకసారి వారసత్వరూపంలో, ఒకసారి దాత రూపంలో బాబాని స్మృతి చేస్తే ఆత్మిక అధికారి స్థితి యొక్క నషా ఉంటుంది. శిక్షకుని రూపంలో స్మృతి చేస్తే ఈశ్వరీయ విద్యార్థి (గాడ్లీస్టూడెంట్) యొక్క నషా ఉంటుంది. సద్గురువు ప్రతి అడుగులో వరదానాల ద్వారా నడిపిస్తున్నారు. ప్రతి కర్మలో శ్రేష్ట సలహా అనేది వరదాత యొక్క వరదానం. ఎవరైతే ప్రతీ అడుగు శ్రేష్ట సలహానుసారం వేస్తారో వారికి ప్రతీ అడుగులో కర్మలో సఫలత యొక్క వరదానం సహజంగా, స్వతహాగా మరియు తప్పక ప్రాప్తిస్తుంది. సద్గురువు యొక్క సలహా శ్రేష్టగతిని ఇస్తుంది. గతి – సద్గతిని ఇస్తుంది. శ్రేష్ట సలహా మరియు శ్రేష్ట గతి. గతి అంటే మీ మధుర ఇల్లు (స్వీట్‌హోమ్) ; సద్గతి అంటే మీ మధుర రాజ్యం, వీటిని అయితే ప్రాప్తింపచేసుకుంటారు కానీ బ్రాహ్మణ ఆత్మలకి మరో విశేషగతి ప్రాప్తిస్తుంది. అది ఏమిటంటే ఈ సమయంలో కూడా శ్రేష్ట సలహా ద్వారా శ్రేష్ట కర్మ యొక్క ప్రత్యక్షఫలం అంటే సఫలత లభిస్తుంది. ఈ శ్రేష్టగతి కేవలం సంగమయుగంలో బ్రాహ్మణ ఆత్మలైన మీకే లభిస్తుంది. ఏవిధమైన మతమో ఆవిధమైన గతి అని అందుకే అంటారు. చనిపోయిన తర్వాత గతి లభిస్తుంది అని ప్రజలు అనుకుంటారు అందువలనే అంతిమంలో ఏ మతి ఉంటుందో అదే గతి పొందుతారు (అంతిమతి సో గతి) అని కానీ బ్రాహ్మణ ఆత్మలైన మీకు ఈ అంతిమ మరజీవ జన్మలో ప్రతీ కర్మకి సఫలత యొక్క ఫలం అంటే గతి ప్రాప్తించే వరదానం లభించింది. వర్తమానం మరియు భవిష్యత్తు అంటే సదా గతి మరియు సద్గతి. భవిష్యత్తు కోసం ఎదురుచూడటంలేదు. సంగమయుగి ప్రాప్తి యొక్క గొప్పతనం ఇదే. ఇప్పుడే కర్మ చేయండి మరియు ఇప్పుడే ప్రాప్తి యొక్క అధికారం తీసుకోండి. ఒక చేతితో ఇచ్చి మరో చేతితో తీసుకోవటం అను దీనినే అంటారు. ఇప్పుడే లభిస్తుంది

Created by Universal Document Converter

లేదా భవిష్యత్తులో లభిస్తుంది అని ఓర్పుగా ఉండాల్సిన వ్యాపారం కాదు. తక్షణ దానం మహాపుణ్యం, అటువంటి ప్రాప్తి ఇది, తక్షణ వ్యాపారం. భక్తిలో అయితే లభిస్తుంది, లభిస్తుంది అని ఎదురుచూడాల్సి వస్తుంది, భక్తిలో అయితే ఎప్పుడో కానీ బాబా అయితే ఇప్పుడే తీస్కోండి అంటున్నారు. ఇక్కడకి రాగానే తక్షణం సాక్షాత్కారం అయిపోతుంది అని ఆది స్థాపనలో కూడా మీ గురించి ప్రసిద్ధత ఉండేది మరియు అలాగే అయ్యేవి కూడా. అంటే తక్షణ వ్యాపారం ఇప్పటి నుండే మొదలైంది. రచయితకు రచనపై ఉన్న సత్యమైన ప్రేమ అని దీనినే అంటారు. కల్పమంతటిలో ఇంతకంటే ప్రియమైనవారు ఎవరూ ఉండరు. ఎంత ప్రసిద్ధ ప్రేమికులు అయినా కానీ ఇది అవినాశి ప్రేమ మరియు అవినాశి ప్రాప్తి. ఇటువంటి ప్రేమికులు ఎవరూ ఉండనే ఉండరు. అందువలనే బాబాకి పిల్లల శ్రమ చూసి దయ వస్తుంది. వరదానులు, సదా వారసత్వ అధికారులు ఎప్పుడూ శ్రమచేయకూడదు. భాగ్యవిధాత శిక్షకుని యొక్క భాగ్యవాన్ పిల్లలు సదా పాస్‌విత్‌ఆనర్ (శిక్షలు లేకుండా పాస్ అవ్వటం) అవుతారు. ఎప్పుడూ ఫెయిల్ అవ్వరు మరియు ఎప్పుడూ వ్యర్థ విషయాలతో ఫీల్ అవ్వరు. శ్రమ చేయడానికి రెండే కారణాలు - 1. మాయా విఘ్నాలతో ఓడిపోతున్నారు 2. సంబంధ సంపర్కాలలో బ్రాహ్మణ పరివారం లేదా అజ్ఞానులు ఇద్దరి సంబంధంలో, కర్మలోకి వస్తూ చిన్న విషయాల్లో వ్యర్థ ఫీలింగ్‌లోకి వచ్చేస్తున్నారు. దీనినే మీరు ఫ్లూ జ్వరం అని అంటారు. ఫ్లూ జ్వరం ఏం చేస్తుంది? ఫ్లూ వచ్చిన వారు వణుకుతూ ఉంటారు, దీనితో శరీరం వణుకుతుంది కానీ ఇక్కడ అయితే ఆత్మ యొక్క స్థితి చలిస్తుంది, మనస్సు చలిస్తుంది. అక్కడ ముఖం కఠినంగా అయిపోతుంది అలాగే ఇక్కడ నోటి నుండి కఠిన మాటలు మాట్లాడటం మొదలుపెడతారు. ఇంకా ఏమవుతుంది? ఒకసారి వేడిగా, ఒకసారి చలిగా అనిపిస్తుంది అలాగే ఇక్కడ కూడా ఫీలింగ్ వచ్చినప్పుడు లోపల ఆవేశం వచ్చేసి, వేడి ఎక్కువైపోతుంది. వీరు ఇలా ఎందుకు అన్నారు? ఇలా ఎందుకు చేసారు?....అని అనుకుంటారు, ఇదే ఆవేశం. అనుభవీలే కదా! ఇంకా ఏమవుతుంది? ఏమీ తినాలని, త్రాగాలని అనిపించదు. అదేవిధంగా ఇక్కడ కూడా ఎవరైనా మంచి జ్ఞానవిషయాలు చెప్పినా కానీ అవి రుచించవు. అఖరికి ఫలితం (రిజల్ట్) ఏమి వస్తుంది? బలహీనత వచ్చేస్తుంది. అదేవిధంగా ఇక్కడ కూడా కొద్ది సమయం వరకు బలహీనత ఉంటుంది. అందువలన ఫీల్ అవ్వకండి, ఫెయిల్ అవ్వకండి.

బాప్‌దాదా శ్రేష్టసలహా ఇస్తున్నారు - శుద్ధమైన ఫీలింగ్ పెట్టుకోండి; నేను సర్వ శ్రేష్ట ఆత్మను, కోట్లలో కొద్దిమందిలో ఒక ఆత్మను, దేవాత్మను, మహాన్ ఆత్మను, బ్రాహ్మణ ఆత్మను, విశేష పాత్రధారి ఆత్మను ఈ ఫీలింగ్‌లో ఉండేవారికి వ్యర్థ ఫీలింగ్ యొక్క ఫ్లూ ఉండదు. ఈ శుద్ధ ఫీలింగ్‌లో ఉండండి. ఎక్కడ శుద్ధ ఫీలింగ్ ఉంటుందో అక్కడ అశుద్ధ ఫీలింగ్ ఉండదు. ఫ్లూ వ్యాధి నుండి అంటే శ్రమ నుండి రక్షించబడతారు. మరియు స్వయాన్ని సదా వరదానాలతో పాలింపబడుతున్నట్లుగా, వరదానాలతో ఎగురుతున్నట్లు, వరదానాలతో సేవలో సఫలత పొందుతున్నట్లు అనుభవం చేసుకుంటారు. శ్రమ మంచిగా అనిపిస్తుందా? శ్రమ చేసే అలవాటు బాగా అయిపోయింది. శ్రమ మంచిగా అనిపిస్తుందా లేక మజాలో ఉండటం మంచిగా అనిపిస్తుందా? కొంతమందికి శ్రమ లేకపోతే అంటే పని లేకపోతే మంచిగా అనిపించదు. విశ్రాంతిగా కూర్చిలో కూర్చోబెట్టినా కానీ మాకు ఏమైనా పని చెప్పండి అని అంటారు. ఇక్కడ అయితే ఆత్మ యొక్క శ్రమ. ఆత్మ 63 జన్మలుగా పని చేసి అలసిపోయింది. 63 జన్మల నుండి

Created by Universal Document Converter

వెదుకుతూ ఉన్నారు. ఎవరినైనా వెదకడంలో శ్రమ అనిపిస్తుంది కదా! ఇలా అలసిపోయింది ముందు మీరే. 63 జన్మల నుండి శ్రమ చేసి ఉన్నారు. ఇప్పుడు ఈ ఒక్క జన్మ మజాలో ఉండండి. 21 జన్మలు అనేది భవిష్య విషయం కానీ ఈ ఒక్క జన్మ విశేషం. శ్రమ మరియు మజా రెండింటినీ అనుభవం చేసుకుంటున్నారా? భవిష్యత్‌లో అక్కడ ఈ విషయాలన్నీ మర్చిపోతారు. మజా ఇప్పుడే ఉంటుంది. ఇతరులు శ్రమ చేస్తున్నారు కానీ మీరు మజాలో ఉన్నారు.

టీచర్స్ భక్తి చేసారా? ఎన్ని జన్మలు భక్తి చేసారు? ఈ జన్మలో అయితే చేయలేదు కదా! మీ భక్తి గతజన్మలోనే పూర్తయిపోయింది. ఎప్పటి నుండి భక్తి ప్రారంభించారు? ఎవరితో ప్రారంభించారు? బ్రహ్మాబాబాతో పాటూ మీరు కూడా భక్తి చేసారు కదా? ఏ మందిరంలో చేసారు? భక్తిలో కూడా ఆది ఆత్మలే; జ్ఞానమార్గంలో కూడా అది ఆత్మలే! అదిలో భక్తి అవ్యభిచారిగా ఉన్న కారణంగా ఆ భక్తి ద్వారా వచ్చే ఆనందం, సుఖం ఆ సమయానుసారం తక్కువేమీ కాదు. ఆ స్థానంలో ఆ సుఖం మరియు ఆనందం కూడా శ్రేష్ఠంగా ఉండేవి.

భక్తి మాలలో మీరున్నారా? భక్తిని మీరే ప్రారంభించారు కనుక భక్తి మాలలో మీరుండరా? డబల్ విదేశీయులు భక్తిమాలలో ఉన్నారా? భక్తులుగా అయ్యారా లేక భక్తి మాలలో ఉండేవారా? ఇప్పుడు అందరూ ఆలోచిస్తున్నారు – ఉన్నామా? లేదా? అని. విజయీమాలలో కూడా ఉన్నాం, భక్తి మాలలో కూడా ఉన్నాం. పూజారులుగా అయితే అయ్యారు కానీ భక్తి మాలలో ఉన్నారా? భక్తిమాల వేరుగా ఉంటుంది. మీరు అయితే జ్ఞానుల నుండి భక్తులు అయ్యారు కానీ వారు కేవలం భక్తులే. భక్తిమాలలో, జ్ఞాని మాలలో తేడా ఉంది కదా! జ్ఞానుల మాల అంటే విజయీమాల. కేవలం భక్తులైన వారు అంటే భక్తి మాటలు తప్ప మరేమీ వినకూడదనుకునే మూఢభక్తులు భక్తినే శ్రేష్ఠంగా భావిస్తారు కనుక అటువంటి భక్తుల మాల వేరు, జ్ఞానుల మాల వేరు. మీరు కూడా భక్తి చేసారు కానీ మీది భక్తిమాల కాదు. ఎందుకంటే మీరందరు భక్తి పాత్ర అభినయించిన తర్వాత జ్ఞానంలోకి రావాలి; వారు మూఢ భక్తులు, మీరు మూఢ జ్ఞానులు. ఆత్మలో సంస్కారాల తేడా ఉంటుంది. భక్తులకి సదా అడిగే సంస్కారం ఉంటుంది. నేను నీచుడిని, బాబా ఉన్నతుడు అనే సంస్కారం ఉంటుంది. వారు రాయల్ బికారులు కానీ ఆత్మలైన మీలో అధికారం యొక్క సంస్కారం ఉంది. అందువలన పరిచయం లభించటంతోనే అధికారిగా అయిపోయారు. అర్థమైందా! భక్తులకి కూడా కొంచెం చోటు ఇవ్వండి. రెండింటిలోను మీరే వచ్చేస్తారా? వారికి కూడా అర్ధకల్పం సమయం ఉంటుంది, మీది కూడా అర్ధకల్పం. వారికి కూడా మహిమ ఉంటుంది, మాలలోకి వస్తారు. ప్రపంచంలో వారి కంటే కొంచెం మంచివారే కదా! ఇతర విషయాల వైపు బుద్ధి లేదు కదా! బాబా వైపే ఉంది కదా! శుద్ధంగానే ఉంటారు కనుక పవిత్రతకు ఫలంగా మహిమా యోగ్యంగా అవుతారు. కానీ మీకు పూజ జరుగుతుంది. వారు పూజ్యులుగా అవ్వరు. మహిమ చేయడానికి విగ్రహాన్ని తయారుచేసి పెడతారు అంతే. మీరాకి మందిరం ఉండదు కదా! దేవతల మాదిరిగా మీరాకి పూజలు జరుగవు, కేవలం మహిమ ఉంటుంది. ఈ అంతిమ జన్మలో అయితే ఎవరినైనా పూజించేస్తున్నారు. భూమిని, వృక్షాలను అన్నింటిని పూజించేస్తున్నారు కానీ నియమానుసారంగా అయితే వారికి కేవలం మహిమయే ఉంటుంది కానీ పూజ ఉండదు. మీరు పూజ్యులుగా అవుతున్నారు కనుక మీరు పూజ్యనీయ ఆత్మలు! ఈ నషా సదా స్మృతిలో ఉంచుకోండి. పూజ్యాత్మ ఎప్పుడూ కూడా ఎటువంటి అపవిత్ర సంకల్పాన్ని కూడా తాకదు. అటువంటి పూజ్యులుగా అయ్యారా? మంచిది.

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న వారసత్వ అధికారి ఆత్మలకి, సదా చదువులో పాస్ విత్ ఆనర్ అయ్యే ఆత్మలకి, సదా వరదానాల ద్వారా వరదానిగా అయ్యి ఇతరులను వరదానిగా తయారుచేసే వారికి, ఈవిధంగా తండ్రి, టీచర్ మరియు సద్గురువుకి ప్రియమైన వారికి, సదా ఆత్మిక మజాలో ఉండే శ్రేష్ట ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## క్రిస్మస్ రోజున అవ్యక్త బాప్‌దాదా యొక్క మహావాక్యాలు......25-12-89

ఈరోజు ఉన్నతోన్నతమైన బాబా అలౌకిక దివ్య సంగమయుగం యొక్క ప్రతీ రోజు యొక్క శుభాకాంక్షలు చెప్తున్నారు. ప్రపంచంలోని వారికి ఒక రోజే పండుగ రోజు ఆ రోజు వాళ్ళు ఏమి చేస్తారు? చాలా విశాల మనస్సుతో జరుపుకుంటున్నాం అని వారు అనుకుంటారు. కానీ వారు జరుపుకునేది ఏమిటో మీకు తెలుసు. వారు జరుపుకోవటం కంటే ఉన్నతోన్నతమైన తండ్రి యొక్క విశాలహృదయం గల పిల్లలైన మీరు జరుపుకోవటం ఎంత అతీతంగా మరియు అతిప్రియంగా ఉంటుంది. ప్రపంచంలో ప్రజలు పండుగ రోజున సంతోషంతో నాట్యం చేస్తూ, పాడుతూ ఒకరికొకరు ఆ పండుగ యొక్క శుభాకాంక్షలు చెప్పుకుంటారు. కానీ పిల్లలైన మీకు సంగమయుగం గొప్ప యుగమే; ఈ యుగం ఆయుష్షులో చిన్నది కానీ విశేషతలు మరియు ప్రాప్తిని ఇవ్వటంలో పెద్ద యుగం. కనుక సంగమయుగంలో ప్రతీ రోజూ పండుగే. ఎందుకంటే ఉన్నతోన్నతమైన తండ్రి సంగమయుగంలోనే లభిస్తారు. మరియు ఆ తండ్రి ద్వారా ఉన్నతోన్నత ప్రాప్తి కూడా ఇప్పుడే లభిస్తుంది. బాప్‌దాదా పిల్లలందరినీ కూడా ఉన్నతోన్నత పురుషోత్తములుగా ఇప్పుడే తయారుచేస్తున్నారు. ఈరోజు (క్రిస్మస్) విశేషంగా సంతోషంగా ఉండటం, ఒకరికొకరు బహుమతులు ఇచ్చుకోవటం, శుభాకాంక్షలు ఇచ్చుకోవటం, ఫాదర్ ద్వారా బహుమతి తీసుకునే రోజుగా జరుపుకుంటారు. మీ అందరికీ సంగమయుగంలో బాబా అన్నింటికంటే పెద్ద బహుమతి ఏమిచ్చారు? బాబా సదా చెప్తారు పిల్లలైన మీ కోసం నేను అరచేతిలో స్వర్గరాజ్యభాగ్యాన్ని తీసుకువచ్చాను. అందరి అరచేతిలో స్వర్గరాజ్యభాగ్యం ఉంది కదా? దీనినే అరచేతిలో స్వర్గం అని అంటారు. దీనికంటే పెద్ద బహుమతి మరెవరైనా కానీ ఇవ్వగలరా? ఎంత గొప్ప మనుష్యులు ఎంత పెద్ద బహుమతి ఇచ్చినా కానీ బాబా ఇచ్చే బహుమతి ముందు అది ఏమవుతుంది? సూర్యుని ముందు దీపం లాంటిది. ఈ సంగమయుగం యొక్క స్మృతిచిహ్నం యొక్క గుర్తులు ఇతరధర్మాలలో కూడా ఉండిపోయాయి. మీకు ఉన్నతోన్నత యుగంలో ఉన్నతోన్నతమైన బాబా ఉన్నతోన్నతమైన బహుమతి ఇచ్చారు. కనుకనే ఈ పండుగను ఈ విధి ప్రకారంగా జరుపుకుంటారు. వారు క్రిస్మస్ ఫాదర్ అని అంటారు. తండ్రి సదా పిల్లలకి ఇచ్చే దాత. లౌకికంగా కూడా తండ్రి పిల్లలకి దాతగా ఉంటారు. ఇక్కడ మనకి బేహద్ తండ్రి. బేహద్ తండ్రి ఇచ్చే బహుమతి కూడా బేహద్‌గానే ఉంటుంది. మరే బహుమతి అయినా ఎంత కాలం ఉంటుంది? ఎంతో మంచి మంచి శుభాకాంక్షల గ్రీటింగ్‌కార్డులు ఇస్తారు. కానీ ఈరోజు గడిచిపోయింది అంటే ఆ కార్డ్‌ని ఏమి చేస్తారు? అది కొద్ది సమయమే ఉంటుంది కదా! తినే లేదా త్రాగే మధుర పదార్ధాలు కూడా ఇస్తారు అవి కూడా ఎంత కాలం తింటారు? ఎంత సమయం సంతోషంగా ఉంటారు? ఆడేది

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న వారసత్వ అధికారి ఆత్మలకి, సదా చదువులో పాస్ విత్ ఆనర్ అయ్యే ఆత్మలకి, సదా వరదానాల ద్వారా వరదానిగా అయ్యి ఇతరులను వరదానిగా తయారుచేసే వారికి, ఈవిధంగా తండ్రి, టీచర్ మరియు సద్గురువుకి ప్రియమైన వారికి, సదా ఆత్మిక మజాలో ఉండే శ్రేష్ఠ ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## క్రిస్మస్ రోజున అవ్యక్త బాప్‌దాదా యొక్క మహావాక్యాలు......25-12-89

ఈరోజు ఉన్నతోన్నతమైన బాబా అలౌకిక దివ్య సంగమయుగం యొక్క ప్రతీ రోజు యొక్క శుభాకాంక్షలు చెప్తున్నారు. ప్రపంచంలోని వారికి ఒక రోజే పండుగ రోజు ఆ రోజు వాళ్ళు ఏమి చేస్తారు? చాలా విశాల మనస్సుతో జరుపుకుంటున్నాం అని వారు అనుకుంటారు. కానీ వారు జరుపుకునేది ఏమిటో మీకు తెలుసు. వారు జరుపుకోవటం కంటే ఉన్నతోన్నతమైన తండ్రి యొక్క విశాలహృదయం గల పిల్లలైన మీరు జరుపుకోవటం ఎంత అతీతంగా మరియు అతిప్రియంగా ఉంటుంది. ప్రపంచంలో ప్రజలు పండుగ రోజున సంతోషంతో నాట్యం చేస్తూ, పాడుతూ ఒకరికికొకరు ఆ పండుగ యొక్క శుభాకాంక్షలు చెప్పుకుంటారు. కానీ పిల్లలైన మీకు సంగమయుగం గొప్ప యుగమే; ఈ యుగం ఆయుష్షులో చిన్నది కానీ విశేషతలు మరియు ప్రాప్తిని ఇవ్వటంలో పెద్ద యుగం. కనుక సంగమయుగంలో ప్రతీ రోజూ పండుగే. ఎందుకంటే ఉన్నతోన్నతమైన తండ్రి సంగమయుగంలోనే లభిస్తారు. మరియు ఆ తండ్రి ద్వారా ఉన్నతోన్నత ప్రాప్తి కూడా ఇప్పుడే లభిస్తుంది. బాప్‌దాదా పిల్లలందరినీ కూడా ఉన్నతోన్నత పురుషోత్తములుగా ఇప్పుడే తయారుచేస్తున్నారు. ఈరోజు (క్రిస్మస్) విశేషంగా సంతోషంగా ఉండటం, ఒకరికొకరు బహుమతులు ఇచ్చుకోవటం, శుభాకాంక్షలు ఇచ్చుకోవటం, ఫాదర్ ద్వారా బహుమతి తీసుకునే రోజుగా జరుపుకుంటారు. మీ అందరికీ సంగమయుగంలో బాబా అన్నింటికంటే పెద్ద బహుమతి ఏమిచ్చారు? బాబా సదా చెప్తారు పిల్లలైన మీ కోసం నేను అరచేతిలో స్వర్గరాజ్యభాగ్యాన్ని తీసుకువచ్చాను. అందరి అరచేతిలో స్వర్గరాజ్యభాగ్యం ఉంది కదా? దీనినే అరచేతిలో స్వర్గం అని అంటారు. దీనికంటే పెద్ద బహుమతి మరెవరైనా కానీ ఇవ్వగలరా? ఎంత గొప్ప మనుష్యులు ఎంత పెద్ద బహుమతి ఇచ్చినా కానీ బాబా ఇచ్చే బహుమతి ముందు అది ఏమవుతుంది? సూర్యుని ముందు దీపం లాంటిది. ఈ సంగమయుగం యొక్క స్మృతిచిహ్నాం యొక్క గుర్తులు ఇతరధర్మాలలో కూడా ఉండిపోయాయి. మీకు ఉన్నతోన్నత యుగంలో ఉన్నతోన్నతమైన బాబా ఉన్నతోన్నతమైన బహుమతి ఇచ్చారు. కనుకనే ఈ పండుగను ఈ విధి ప్రకారంగా జరుపుకుంటారు. వారు క్రిస్మస్ ఫాదర్ అని అంటారు. తండ్రి సదా పిల్లలకి ఇచ్చే దాత. లౌకికంగా కూడా తండ్రి పిల్లలకి దాతగా ఉంటారు. ఇక్కడ మనకి బేహద్ తండ్రి. బేహద్ తండ్రి ఇచ్చే బహుమతి కూడా బేహద్‌గానే ఉంటుంది. మరే బహుమతి అయినా ఎంత కాలం ఉంటుంది? ఎంతో మంచి మంచి శుభాకాంక్షల గ్రీటింగ్‌కార్డులు ఇస్తారు. కానీ ఈరోజు గడిచిపోయింది అంటే ఆ కార్డ్‌ని ఏమి చేస్తారు? అది కొద్ది సమయమే ఉంటుంది కదా! తినే లేదా త్రాగే మధుర పదార్ధాలు కూడా ఇస్తారు అవి కూడా ఎంత కాలం తింటారు? ఎంత సమయం సంతోషంగా ఉంటారు? ఆడేది

Created by Universal Document Converter

పాడేది కూడా ఒక రాత్రే. కానీ ఆత్మలైన మీకు బాబా ఎటువంటి బహుమతిని ఇస్తున్నారంటే అది ఈ జన్మలో కూడా మనతో ఉంటుంది మరియు జన్మజన్మలకు ఉంటుంది. ఖాళీ చేతులతో వచ్చాం ఖాళీ చేతులతో వెళ్ళిపోవాలి అని ప్రపంచంలో వారు అంటారు. కానీ మీరు ఏమంటారు? ఆత్మలైన మేము బాబా ద్వారా లభించిన ఖజానాలతో నిండుగా అయ్యి వెళ్తాం మరియు అనేక జన్మలు నిండుగా ఉంటాం అని నిశ్చయంగా చెప్తారు. 21 జన్మల వరకు ఈ బహుమతి వెంట ఉంటుంది. ఇటువంటి బహుమతిని ఎప్పుడైనా చూశారా? విదేశాలలో ఏ దేశం యొక్క రాజా, రాణీ అయినా కానీ ఇటువంటి బహుమతి ఇవ్వగలరా? పూర్తి సింహాసనాన్ని ఇచ్చేస్తాం అని అవకాశం ఇచ్చినా కానీ మీరు ఏమి చేస్తారు? ఎవరైనా తీసుకుంటారా? బాబా హృదయ సింహాసనం ముందు ఈ సింహాసనం ఏమిటి? అందువలన మీరందరు ఆత్మిక గర్వంలో ఉంటారు కదా! గర్వం అంటే ఆత్మిక నషా. ఎవరైతే ఈ ఆత్మిక నషాలో ఉంటారో వారు ఏ విషయం గురించి చింతించరు. నిశ్చింతా చక్రవర్తులు అయిపోతారు. ఇప్పుడు కూడా చక్రవర్తి మరియు భవిష్యత్‌లో కూడా రాజరికాన్ని పొందుతున్నారు. అందువలన అన్నింటి కంటే గొప్పది మరియు అన్నిటికంటే మంచిది ఈ నిశ్చింతా చక్రవర్తిత్వం. మీకు ఏ చింత అయినా ఉందా? నిశ్చింతులు కదా! ప్రవృత్తిలో ఉండే వారికి పిల్లల గురించి చింత ఉందా? కుమారులకి అయితే వంట చేసుకోవాలనే చింత ఎక్కువ ఉంటుంది, కుమారీలకు అయితే ఏ చింత ఉంటుంది? మంచి ఉద్యోగం దొరకాలనే చింత ఉందా? నిశ్చింతులు కదా! ఎవరికైతే చింత ఉంటుందో వారు నిశ్చింతా చక్రవర్తుల మజాను పొందలేరు. విశ్వరాజ్యాధికారం అయితే 20 జన్మలు ఉంటుంది కానీ ఈ నిశ్చింతా చక్రవర్తిత్వం మరియు బాబా హృదయ సింహాసనం ఈ ఒక్క యుగంలోనే, ఒక్క జన్మలోనే లభిస్తుంది. ఒకటికి గొప్పతనం ఉంటుంది కదా!

బాప్‌దాదా పిల్లలకు ఇదే చెప్తారు-బ్రాహ్మణజీవితం అంటే నిశ్చింతా చక్రవర్తిగా ఉండటం. బ్రహ్మాబాబా నిశ్చింతా చక్రవర్తి అయ్యి ఏ పాట పాడారు? పొందవలసినదేదో పొందాను అని పాడేవారు, ఇక ఏ పని మిగిలింది? సేవ చేయటం. కానీ ఆ సేవను కూడా చేయించే బాబా చేయిస్తున్నారు మరియు చేయిస్తూనే ఉంటారు. మనమే చేయాలి అనుకుంటే భారం అయిపోతుంది. బాబా మా ద్వారా చేయిస్తున్నారు అనుకుంటే నిశ్చింత అయిపోతారు. ఇది శ్రేష్ఠ కార్యం జరగవల్సిందే మరియు జరిగే ఉంది అనే నిశ్చయం ఉంది. నిశ్చయబుద్ధితో నిశ్చింతగా ఉంటున్నారు. పిల్లలని బిజీగా ఉంచడానికే ఈ సేవ అనే ఆటను ఆడిస్తున్నారు. నిమిత్తంగా చేసి వర్తమానం మరియు భవిష్యత్తులో సేవా ఫలానికి అధికారులుగా చేస్తున్నారు. పని బాబాది; పేరు పిల్లలకి. ఫలాన్ని బాబా తన పిల్లలకే ఇస్తున్నారు కానీ స్వయం తీసుకోవటం లేదు. అంటే నిశ్చింత అయ్యారు కదా! సేవలో సఫలత పొందడానికి సహజ సాధనం - చేయించేవారు చేయిస్తున్నారు. నేను చేస్తున్నాను అనుకుంటే ఆ ఆత్మ యొక్క శక్తిని అనుసరించే సేవాసఫలత లభిస్తుంది. బాబా చేయిస్తున్నారు అనుకుంటే బాబా సర్వశక్తివంతుడు కనుక ఆ కర్మ యొక్క ఫలం కూడా అంత శ్రేష్ఠంగానే లభిస్తుంది కనుక సదా బాబా ద్వారా లభించిన నిశ్చింతా చక్రవర్తిత్వం లేదా అరచేతిలో స్వర్గ రాజ్యభాగ్యం అనే ఈశ్వరీయ బహుమతిని స్మృతిలో ఉంచుకోండి. బాబా మరియు బహుమతి రెండింటి స్మృతి ద్వారా ప్రతి రోజు కాదు, ప్రతి ఘడియ పెద్ద పండుగ ఘడియ లేదా పండుగ రోజు. అటువంటి అనుభూతి చేసుకుంటారు. ప్రపంచంలోని వారు కేవలం శుభాకాంక్షలు చెప్తారు.

Created by Universal Document Converter

సంతోషంగా, ఆరోగ్యంగా, ధనవంతంగా ఉండండి అని అంటారు కానీ అలా అవ్వరు కదా! కానీ బాబా మనకి ఎటువంటి శుభాకాంక్షలు ఇస్తున్నారంటే సదా సంతోషం, ఆరోగ్యం, ధనాలు వరదానం రూపంగా మీ వెంట ఉంటాయి. కేవలం నోటితో చెప్పేసి సంతోషపెట్టరు, అలా తయారుచేస్తారు. కనుక మీరు అలా తయారవ్వటమే జరుపుకోవటం. ఎందుకంటే అవినాశి తండ్రి యొక్క శుభాకాంక్షలు కూడా అవినాశిగానే ఉంటాయి కదా! కనుక ఆ శుభాకాంక్షలు వరదానంగా అయిపోతాయి.

మీరు కాండం నుండి వచ్చారు కదా! మిగిలిన వారందరూ శాఖలు. ఈ అన్ని ధర్మాల వారు మీ శాఖలు (కొమ్మలు) కదా! కల్పవృక్షానికి ఇవన్నీ కొమ్మలు అందువలనే ఈ వృక్షానికి గుర్తుగానే క్రిస్‌మస్ చెట్టును చూపిస్తారు. అలంకరించిన క్రిస్‌మస్ చెట్టును ఎప్పుడైనా చూసారా? ఎలా అలంకరిస్తారు? (వేదికపై క్రిస్‌మస్ చెట్టును పెట్టారు) దీనిలో ఏమి చూపించారు? విశేషంగా మెరుస్తున్న బల్బ్‌లను చూపించారు కదా! చిన్న చిన్న బల్బ్‌లతోనే అలంకరిస్తారు. దీని అర్థం ఏమిటి? కల్పవృక్షానికి మీరే మెరుస్తున్న ఆత్మలు. ఇంకా ఎవరైతే ధర్మపితలు వస్తారో వారు కూడా తమ లెక్కప్రకారంగా సతోప్రధానంగా ఉంటారు. బంగారుయుగంలోకి వచ్చే ఆత్మలు మెరుస్తూ ఉంటారు. అందువలన ఈ కల్పవృక్షానికి గుర్తునే ఇతర ధర్మశాఖలు కూడా ప్రతీ సంవత్సరం జరుపుకుంటారు. మొత్తం వృక్షానికి తాతలకి తాత మీరు.

ఏ తండ్రి తాతలకు తాత? శివబాబా బ్రహ్మాబాబాని ముందు పెట్టారు. సాకార సృష్టిలో ఆత్మలకు ఆదిపతి, ఆదినాయకుడు బ్రహ్మా. అందువలన బ్రహ్మాయే తాతలకు తాత. ఆదిదేవునితో పాటు మీరు కూడా ఉన్నారు కదా లేక ఆదిదేవుడు ఒంటరిగా ఉన్నారా? ఆది ఆత్మలైన మీరు ఇప్పుడు కూడా ఆదిదేవునితో పాటు ఉన్నారు మరియు ఇక ముందు కూడా వెంట ఉంటారు; ఇంత నషా ఉందా? సంతోషంతో సదా పాటలు పాడుతూ ఉంటారు కదా? లేక కేవలం ఈరోజే పాడతారా? ఈరోజు విశేషంగా డబల్ విదేశీయుల రోజు. మీ కోసం రోజూ పండుగేనా లేక ఈరోజేనా? నలువైపుల ఉన్న దేశవిదేశాల యొక్క పిల్లలందరు కల్పవృక్షంలో మెరిసే నక్షత్రాల వలె కనిపిస్తున్నారు. సూక్ష్మరూపంలో అయితే అందరూ మధువనానికి వచ్చారు. వారందరూ కూడా ఆకారీ రూపంలో జరుపుకుంటున్నారు, మీరు సాకారి రూపంలో జరుపుకుంటున్నారు. బాబా ఇచ్చిన ఈశ్వరీయ బహుమతి చూసి అందరి మనస్సు సంతోషంతో నాట్యం చేస్తుంది. బాప్‌దాదా కూడా సాకారి మరియు ఆకారి పిల్లలందరికీ సదా హర్షిత భవ! అనే శుభాకాంక్షలు విశేషంగా ఇస్తున్నారు. సదా దిల్‌ఖుష్ మిఠాయి తింటూ ఉండండి మరియు ప్రాప్తి యొక్క పాట పాడుతూ ఉండండి. డ్రామానుసారంగా భారతవాసీయులకు విశేష భాగ్యం లభించింది. మంచిది.

టీచర్స్ అందరూ పండుగను జరుపుకున్నారా లేక ఈరోజే జరుపుకుంటున్నారా? బాబా కూడా ఉన్నతోన్నతుడు మరియు మీరు కూడా ఉన్నతోన్నతులు. అందువలనే ప్రపంచంలోని వారికి ఈరోజు పెద్ద పండుగ, దీనికి విలువనిస్తారు. మీ చిన్న సోదరీ సోదరులకు ఉత్సాహాన్ని ఇస్తున్నారు. టీచర్స్ అందరూ నిశ్చింతా చక్రవర్తులేనా? చక్రవర్తి అంటే సదా నిశ్చయం మరియు నషాలో ఉండేవారు. ఎందుకంటే నిశ్చయం అనేది విజయీగా తయారుచేస్తుంది. నషా మరియు సంతోషం సదా ఎగిరింపచేస్తాయి. కనుక నిశ్చింతా చక్రవర్తులుగానే అవుతారు కదా? ఏదైనా చింత ఉందా ఏమిటి? సేవ ఎలా వృద్ధి అవుతుందో! మంచి మంచి జిజ్ఞాసువులు జ్ఞానంలోకి

Created by Universal Document Converter

ఎప్పుడు వస్తారో! ఎంత వరకు సేవ చేయాలో! ఇలా ఆలోచించటం లేదు కదా! ఏమీ ఆలోచించకుండా ఉంటేనే సేవ పెరుగుతుంది, ఆలోచిస్తే పెరగదు. ఏమీ ఆలోచించకుండా బుద్ధిని ఫ్రీగా ఉంచాలి. అప్పుడే బాబా నుండి శక్తిని సహాయం రూపంలో అనుభవం చేసుకుంటారు. ఆలోచించటంలోనే బుద్ధిని బిజీగా ఉంచు కుంటే బాబా యొక్క ప్రేరణని లేదా బాబా యొక్క శక్తిని గ్రహించలేరు. బాబా మరియు నేను ఇద్దరూ కలిసి ఉన్నాం, చేయించేవారు బాబా, ఆత్మనైన నేను చేయడానికి  నిమిత్తం ఉన్నాను అని అనుకోవటమే ఏమి ఆలోచించకపోవటం మరియు ఒకే స్మృతిలో ఉండటం. శుభచింతనలో ఉండేవారికి ఎప్పుడూ చింత ఉండదు. ఎక్కడ చింత ఉంటుందో అక్కడ శుభచింతన ఉండదు. ఎక్కడ శుభచింతన ఉంటుందో అక్కడ చింత ఉండదు. మంచిది.

**నలువైపుల ఉన్న ఈశ్వరీయ బహుమతికి అధికారులైనవారికి, ఉన్నతోన్నత తండ్రి యొక్క ఉన్నతోన్నత భాగ్యవాన్ ఆత్మలకు, ఆదిపితతో సదా కలిసి ఉండే ఆది ఆత్మలకు, సదా ఉన్నతోన్నత బాబా ద్వారా ప్రేమపూర్వక శుభాకాంక్షలు. అవినాశి వరదానాన్ని పొందే సర్వ సాకారి, ఆకార రూపధారి పిల్లలందరికీ దిల్‌ఖుష్ మిఠాయితో పాటుఅ ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## చదువు యొక్క సారం - రావటం మరియు వెళ్ళటం ...... 29-12-89

ఈరోజు మురళీధరుడు అయిన బాబా తన మాస్టర్ మురళీధరులైన పిల్లలను చూస్తున్నారు. పిల్లలందరూ మురళీకి మరియు బాబాతో కలయిక కొరకు చాత్రకుల వలె ఉన్నారు. బ్రాహ్మణాత్మలు తప్ప మరెవ్వరూ ఇటువంటి చాత్రకులుగా ఉండరు. ఈ జ్ఞాన మురళీ మరియు పరమాత్మ కలయిక రెండూ అతీతం మరియు అతిప్రియమైనవి. ప్రపంచంలో అనేక ఆత్మలు పరమాత్మ కలయిక కోసం దాహంతో ఉన్నారు మరియు ఎదురుచూస్తున్నారు. కానీ బ్రాహ్మణాత్మలైన మీరు ప్రపంచంలో ఒక మూలలో గుప్తరూపంలో మీ శ్రేష్ఠ భాగ్యాన్ని పొందుతూ ఉన్నారు. ఎందుకంటే దివ్యమైన బాబాని తెలుసుకోవాలన్నా, చూడాలన్నా దివ్యబుద్ధి మరియు దివ్యదృష్టి కావాలి. వాటిని విశేష ఆత్మలైన మీకే బాబా ఇచ్చారు. అందువలన బాహ్మణాత్మలైన మీరే తెలుసుకోగలరు మరియు కలుసుకోగలరు.  ఒక్క బిందువు కోసం దాహంతో ఉన్నాం అని ప్రపంచంలోని వారు పిలుస్తూ ఉంటారు. కానీ మీరు ఏమంటారు? మేము వారసత్వానికి అధికారులం అని అంటారు, ఎంత తేడా ఉంది? దాహంతో ఉన్నవారు ఎక్కడ మరియు అధికారులు ఎక్కడ? ఇప్పటికి కూడా అందరు అధికారిగా భావించి అధికారులుగానే వచ్చారు కదా! మేం మా తండ్రి ఇంటికి లేదా మా ఇంటికి మేము వచ్చాం అని మనస్సులో ఈ నషా  ఉంది కదా. మేము ఆశ్రమానికి వచ్చాం అని అనరు కదా! మీ ఇంటికి మీరు వచ్చారు అని అనుకుంటున్నారు కదా? అధికారానికి గుర్తు – నాది అనుకోవటం. మీ తండ్రి దగ్గరకు వచ్చారు, మీ కుటుంబానికి వచ్చారు. అతిథులుగా రాలేదు. పిల్లలుగా మీ ఇంటికి మీరు వచ్చారు. నాలుగు రోజుల కోసం వచ్చినా కానీ మధువనం అంటే మీ స్థానానికి మీరు వచ్చారు. ఇలా రావాలి మరియు వెళ్ళాలి. బ్రాహ్మణులు అయిన మీ చదువు యొక్క సారం లేదా మురళీధరుని మురళీ యొక్క సారం కేవలం రెండే రెండు మాటలు –

Created by Universal Document Converter

ఎప్పుడు వస్తారో! ఎంత వరకు సేవ చేయాలో! ఇలా ఆలోచించటం లేదు కదా! ఏమీ ఆలోచించకుండా ఉంటేనే సేవ పెరుగుతుంది, ఆలోచిస్తే పెరగదు. ఏమీ ఆలోచించకుండా బుద్ధిని ఫ్రీగా ఉంచాలి. అప్పుడే బాబా నుండి శక్తిని సహాయం రూపంలో అనుభవం చేసుకుంటారు. ఆలోచించటంలోనే బుద్ధిని బిజీగా ఉంచు కుంటే బాబా యొక్క ప్రేరణని లేదా బాబా యొక్క శక్తిని గ్రహించలేరు. బాబా మరియు నేను ఇద్దరూ కలిసి ఉన్నాం, చేయించేవారు బాబా, ఆత్మనైన నేను చేయడానికి  నిమిత్తం ఉన్నాను అని అనుకోవటమే ఏమి ఆలోచించకపోవటం మరియు ఒకే స్మృతిలో ఉండటం. శుభచింతనలో ఉండేవారికి ఎప్పుడూ చింత ఉండదు. ఎక్కడ చింత ఉంటుందో అక్కడ శుభచింతన ఉండదు. ఎక్కడ శుభచింతన ఉంటుందో అక్కడ చింత ఉండదు. మంచిది.

**నలువైపుల ఉన్న ఈశ్వరీయ బహుమతికి అధికారులైనవారికి, ఉన్నతోన్నత తండ్రి యొక్క ఉన్నతోన్నత భాగ్యవాన్ ఆత్మలకు, ఆదిపితతో సదా కలిసి ఉండే ఆది ఆత్మలకు, సదా ఉన్నతోన్నత బాబా ద్వారా ప్రేమపూర్వక శుభాకాంక్షలు. అవినాశి వరదానాన్ని పొందే సర్వ సాకారి, ఆకార రూపధారి పిల్లలందరికీ దిల్‌ఖుష్ మిఠాయితో పాటుఅ ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## చదువు యొక్క సారం - రావటం మరియు వెళ్ళటం ...... 29-12-89

ఈరోజు మురళీధరుడు అయిన బాబా తన మాస్టర్ మురళీధరులైన పిల్లలను చూస్తున్నారు. పిల్లలందరూ మురళీకి మరియు బాబాతో కలయిక కొరకు చాత్రకుల వలె ఉన్నారు. బ్రాహ్మణాత్మలు తప్ప మరెవ్వరూ ఇటువంటి చాత్రకులుగా ఉండరు. ఈ జ్ఞాన మురళీ మరియు పరమాత్మ కలయిక రెండూ అతీతం మరియు అతిప్రియమైనవి. ప్రపంచంలో అనేక ఆత్మలు పరమాత్మ కలయిక కోసం దాహంతో ఉన్నారు మరియు ఎదురుచూస్తున్నారు. కానీ బ్రాహ్మణాత్మలైన మీరు ప్రపంచంలో ఒక మూలలో గుప్తరూపంలో మీ శ్రేష్ఠ భాగ్యాన్ని పొందుతూ ఉన్నారు. ఎందుకంటే దివ్యమైన బాబాని తెలుసుకోవాలన్నా, చూడాలన్నా దివ్యబుద్ధి మరియు దివ్యదృష్టి కావాలి. వాటిని విశేష ఆత్మలైన మీకే బాబా ఇచ్చారు. అందువలన బాహ్మణాత్మలైన మీరే తెలుసుకోగలరు మరియు కలుసుకోగలరు.  ఒక్క బిందువు కోసం దాహంతో ఉన్నాం అని ప్రపంచంలోని వారు పిలుస్తూ ఉంటారు. కానీ మీరు ఏమంటారు? మేము వారసత్వానికి అధికారులం అని అంటారు, ఎంత తేడా ఉంది? దాహంతో ఉన్నవారు ఎక్కడ మరియు అధికారులు ఎక్కడ? ఇప్పటికి కూడా అందరు అధికారిగా భావించి అధికారులుగానే వచ్చారు కదా! మేం మా తండ్రి ఇంటికి లేదా మా ఇంటికి మేము వచ్చాం అని మనస్సులో ఈ నషా  ఉంది కదా. మేము ఆశ్రమానికి వచ్చాం అని అనరు కదా! మీ ఇంటికి మీరు వచ్చారు అని అనుకుంటున్నారు కదా? అధికారానికి గుర్తు – నాది అనుకోవటం. మీ తండ్రి దగ్గరకు వచ్చారు, మీ కుటుంబానికి వచ్చారు. అతిథులుగా రాలేదు. పిల్లలుగా మీ ఇంటికి మీరు వచ్చారు. నాలుగు రోజుల కోసం వచ్చినా కానీ మధువనం అంటే మీ స్థానానికి మీరు వచ్చారు. ఇలా రావాలి మరియు వెళ్ళాలి. బ్రాహ్మణులు అయిన మీ చదువు యొక్క సారం లేదా మురళీధరుని మురళీ యొక్క సారం కేవలం రెండు మాటలు –

Created by Universal Document Converter

రావాలి మరియు వెళ్ళాలి. స్మృతియాత్రలో ఏ అభ్యాసం చేస్తారు? కర్మయోగి అంటే నేను అశరీరి ఆత్మను శరీరబంధన నుండి అతీతం, కర్మ చేయటానికి కర్మలోకి వస్తున్నాను, కర్మ అయిపోయిన తర్వాత కర్మసంబంధంతో అతీతం అయిపోతున్నాను ఇలా సంబంధంలో ఉంటున్నారు కానీ బంధనలో ఉండటం లేదు. అంటే ఇది ఏమైంది? కర్మ కోసం రావాలి; తిరిగి అతీతం అయిపోవాలి. కర్మబంధనకి వశమై కర్మలోకి రావటం లేదు కదా! కర్మేంద్రియాలను ఆధీనం చేసుకుని అధికారికంగా కర్మ చేయటం కోసం కర్మయోగి అవుతున్నారు. ఇంద్రియాలు కర్మకు వశీభూతం అవ్వటం లేదు. ఎవరైనా ఎవరికైనా వశం అయిపోతే వశం అయిన ఆత్మ బలహీనం అయిపోతుంది. యజమాని అయిన ఆత్మ ఎప్పుడూ ఎవరి ద్వారా బలహీనం అవ్వరు. తన స్వమానంలో గట్టిగా ఉంటారు. కొంతమంది పిల్లలు ఇప్పటికీ కూడా అప్పుడప్పుడు ఏదొక కర్మేంద్రియానికి వశం అయిపోతున్నారు. అప్పుడు ఏమంటున్నారు? ఈరోజు కళ్ళు మోసం చేసేసాయి, ఈరోజు నోరు మోసం చేసేసింది, ఈరోజు దృష్టి మోసం చేసేసింది ఇలా పరవశం అవ్వటం అంటే మోసపోవటం; మోసపోవడానికి గుర్తు దు:ఖాన్ని అనుభవం చేసుకోవటం. మోసపోవాలని అనుకోవటం లేదు, అనుకోనప్పటికీ మోసపోతున్నారు. దీనినే వశీభూతం అవ్వటం అని అంటారు. ప్రపంచంలోవారు అయితే చక్రంలో పడిపోయారు అని అంటారు. అనుకోలేదు కానీ ఎలా పడిపోయామో తెలియదు అంటారు. స్వదర్శనచక్రధారి ఆత్మ అయిన మీరు ఎవరి మోసపు చక్రాల్లో పడలేరు. ఎందుకంటే స్వదర్శనచక్రం అనేక చక్రాల నుండి విడిపించేది. కేవలం మిమ్మల్నే కాదు, ఇతరులను కూడా విడిపించడానికి నిమిత్తమవుతుంది. అనేక రకాల దు:ఖాల చక్రాల నుండి రక్షించుకోవడానికి ఈ సృష్టిచక్రం నుండే తొలగిపోతే బావుంటుంది అని అనుకుంటారు. కానీ సృష్టిచక్రంలో పాత్రను అభినయిస్తూ కూడా అనేక రకాల దు:ఖాల చక్రాల నుండి ముక్తులై ముక్తి - జీవన్ముక్తి స్థితిని పొందవచ్చు అనేది ఎవరికీ తెలియదు. మీరు శపథం చేస్తున్నారు - మేము మీకు జీవితంలో డబల్ ముక్తిని ఇవ్వగలము అంటే జీవితం కూడా ఉంటుంది మరియు ముక్తి కూడా ఉంటుంది అని శపథం చేశారు కదా! జీవన్ముక్తి మా యొక్క మరియు మన యొక్క జన్మసిద్ధఅధికారం అని నషాగా చెప్తారు. కనుక స్వదర్శనచక్రదారి అంటే దు:ఖం యొక్క చక్రాల నుండి ముక్తులుగా ఉండేవారు మరియు ముక్తుల్ని చేసేవారే కానీ వశీభూతం అయ్యేవారు కాదు. అధికారి అయ్యి, యజమాని అయ్యి సర్వకర్మేంద్రియాలతో కర్మ చేయించేవారు. మోసపోయేవారు కాదు మరియు ఇతరులను కూడా మోసం నుండి తప్పించేవారు. ఈ అభ్యాసమే చేస్తున్నారు కదా! కర్మలోకి రావాలి మరియు తిరిగి అతీతం అయిపోవాలి. స్మృతి యొక్క అభ్యాసం ఏమిటి? రావటం మరియు వెళ్ళటం. చదువు అంటే జ్ఞానం యొక్క సారం ఏమిటి? కర్మాతీతంగా అయ్యి వెళ్ళాలి మరియు తిరిగి రాజ్యం చేసే పాత్రను అభినయించేటందుకు మీ రాజ్యంలోకి రావాలి. జ్ఞానం యొక్క సారం ఇదే కదా! కనుక రావాలి మరియు వెళ్ళాలి ఇదే జ్ఞానం మరియు యోగం. ఈ అభ్యాసంలోనే రాత్రి పగలు ఉంటున్నారు. బుద్ధిలో ఇంటికి వెళ్ళాలనే మరియు రాజ్యంలోకి రావాలనే సంతోషం ఉంది. మధువనానికి అంటే మీ ఇంటికి రావడానికి ఎంత సంతోషంగా ఉంటుంది! టికెట్ బుక్ చేసుకున్న దగ్గర్నుండి వెళ్ళాలి, వెళ్ళాలి ఇదే బుద్ధిలో గుర్తు ఉంటుంది కదా! మధువన ఇంటి గురించి సంతోషంగా ఉంటే ఆత్మల ఇంటికి వెళ్ళాలనే సంతోషం కూడా ఉండాలి. కానీ సంతోషంగా ఎవరు వెళ్ళగలరు. ఎవరికైతే సదా రావటం మరియు వెళ్ళటం యొక్క అభ్యాసం ఉంటుందో

Created by Universal Document Converter

వారు వెళ్ళగలరు. ఎప్పుడు కావాలంటే అప్పుడు అశరీరి స్థితిలో స్థితులైపోండి. మరియు ఎప్పుడు కావాలంటే అప్పుడు కర్మయోగి అయిపోండి, ఈ అభ్యాసం చాలా పక్కాగా ఉండాలి. మీరు అశరీరిగా కావాలనుకుంటే శరీరం యొక్క బంధన, కర్మ యొక్క బంధన, వ్యక్తుల యొక్క బంధన, వైభవాల యొక్క బంధన, స్వభావ సంస్కారాల యొక్క బంధన ఏదీ ఆకర్షించకూడదు. ఏ బంధన అయినా కానీ అది అశరీరిగా అవ్వనివ్వదు. ఎవరైనా బాగా బిగుతైన దుస్తులు వేసుకుంటే సమయానికి సెకనులో తీసేయాలన్నా తీయలేరు, ఎందుకంటే శరీరానికి అతుక్కుని, పట్టేసి ఉంటాయి. అదేవిధంగా ఏ బంధన అయినా కానీ ఉంటే అది తన వైపుకి లాగుతూ ఉంటుంది. బంధన అనేది ఆత్మను బిగుతు చేసేస్తుంది. అందువలన నిర్లిప్తంగా అంటే అతీతం మరియు అతిప్రియం యొక్క అభ్యాసం చాలాకాలం నుండి కావాలి అని బాప్‌దాదా సదా చెప్తూ ఉంటారు. జ్ఞానం వినటం మరియు వినిపించటం, సేవ చేయటం అనేవి వేరే విషయం కానీ ఈ అభ్యాసం అతి ఆవశ్యకం. పాస్‌విత్‌ఆనర్‌గా అవ్వాలంటే ఈ అభ్యాసంలో పాస్ అవ్వటం చాలా అవసరం. కనుక ఈ అభ్యాసంపై ధ్యాస పెట్టడంపై డబల్ అండర్‌లైన్ చేస్కోండి. అప్పుడే డబల్ లైట్ అయ్యి కర్మాతీతస్థితిని ప్రాప్తింప చేసుకుని డబల్ కిరీటధారిగా అవుతారు. బ్రాహ్మణులుగా అయ్యారు, బాబా వారసత్వానికి అధికారి అయ్యారు, ఈశ్వరీయ విధ్యార్ధిగా అయ్యారు, జ్ఞాని ఆత్మగా అయ్యారు, విశ్వ సేవాధారిగా అయ్యారు ఈ భాగ్యం అయితే పొందేశారు కానీ ఇప్పుడు పాస్‌విత్‌ఆనర్ అయ్యేటందుకు, కర్మాతీతస్థితికి సమీపంగా వెళ్ళేటందుకు, బ్రహ్మాబాబా సమానంగా అతీతంగా, అశరీరి అయ్యే అభ్యాసంపై విశేష ధ్యాస పెట్టండి. బ్రహ్మాబాబా సాకార జీవితంలో కర్మాతీతంగా అయ్యే ముందు అతీతం మరియు అతిప్రియ స్థితి యొక్క అనుభవాన్ని ప్రత్యక్షంగా చేయించారు. పిల్లలందరు తమ అనుభవాలు వినిపిస్తుంటే అవి వింటూ కూడా అతీతంగా, కార్యం చేస్తూ కూడా అతీతంగా, మాట్లాడుతూ కూడా అతీతంగా ఉండేవారు. సేవని లేదా ఏ కర్మని వదలలేదు కానీ అతీతం అయ్యి చివరి రోజు కూడా పిల్లల సేవను పూర్తి చేశారు. అతీతస్థితి అనేది ప్రతి కర్మలో సఫలతను సహజంగా అనుభవం చేయిస్తుంది. చేసి చూడండి. ఎవరికైనా అర్థం చేయించడానికి ఒక గంట శ్రమ పడండి మరియు 15 ని॥లు వింటూ, మాట్లాడుతూ కూడా అతీత స్థితిలో స్థితులై ఇతరాత్మకు కూడా అతీత స్థితి యొక్క తరంగాలను ఇచ్చి చూడండి. ఆ 15 ని॥లలో వచ్చిన సఫలత ఒక గంట చెప్పిన దానికి రాదు. ఈ అభ్యాసాన్ని బ్రహ్మాబాబా చేసి చూపించారు. ఏమి చేయాలో అర్థమైందా?

మొదట నిమిత్తులు టీచర్స్. తండ్రిని అనుసరిస్తారు కదా! సేవావిస్తారాన్ని ఎంతైనా కానీ పెంచండి కానీ విస్తారంలోకి వెళ్తూ సార స్థితి యొక్క అభ్యాసం తక్కువ కాకూడదు. విస్తారంలో సారాన్ని మర్చిపోకూడదు. తినండి, త్రాగండి, సేవ చేయండి కానీ అతీత స్థితిని మర్చిపోకండి. వాణి ద్వారా కూడా ఎంత వరకు సేవ చేస్తారు? ఎంతమందికి చేస్తారు? ఇప్పుడు ఆత్మిక తరంగాలను, అశరీరి స్థితి యొక్క తరంగాలను, అతీతం మరియు అతిప్రియ స్థితి యొక్క శక్తిశాలి తరంగాలను వాయుమండలంలో వ్యాపింపచేయండి. సేవ తీవ్రవేగంతో జరగడానికి కూడా సాధనం ఇదే. ఇతరుల సేవ చేయడానికి ముందు స్వయం ఈ విధితో సంపన్నంగా ఉంటే సేవలో సిద్ధిని పొందగలరు. ఇప్పుడు వాణిలోకి రావటం అనేది సహజం అయిపోయింది. మరియు ఇష్టంగా కూడా చేస్తున్నారు. ఎందుకంటే ఇప్పుడు అభ్యాసం పక్కా అయిపోయింది. అదేవిధంగా

Created by Universal Document Converter

ఈ అభ్యాసం కూడా సహజం అయిపోతుంది. ఈ సహజ అభ్యాసం ద్వారానే సంస్కారం లేదా ప్రకృతి మారుతుంది. మనుష్యాత్మల యొక్క సంస్కారం అయినా లేదా ప్రకృతి అయినా దీని ఆధారంగానే మారతాయి. అర్ధమైందా? కష్టమనిపించటం లేదు కదా! ఉన్నతోన్నతమైన బాబాకి పిల్లలు మరియు ఉన్నతోన్నత ప్రాప్తికి అధికారులు అయిన వారికి ఏ విషయం కష్టంగా అనిపించదు. ధ్యాస పెట్టుకోవటం వస్తుంది కదా? లేక ఆందోళనపడటం వస్తుందా? ధ్యాస పెట్టుకోవటం అనేది మీ నిజ సంస్కారం. ఆందోళనపడటం వస్తుంది అంటే ధ్యాస పెట్టుకోవటం అనేది కష్టమా? ఆందోళన పెట్టుకోవటం అనేది అలవాటు అయిపోయింది కదా! కానీ ధ్యాస పెట్టుకోవాలని ఆందోళన పడకండి. ధ్యాస అనేది సహజంగా ఉండాలి. కొంతమంది ధ్యాసను ఆందోళనగా మార్చేసుకుంటున్నారు. ధ్యాసను ధ్యాసగానే పెట్టుకోండి కానీ మార్చకండి. అతీత స్థితి అనేది ఆత్మ యొక్క స్వతహా అభ్యాసం. ఆత్మ అతీతంగా ఉండేది, అతీతంగా ఉంది మరియు అతీతంగానే ఉంటుంది. మోహం అనేది అతీతం కానివ్వటం లేదు. ఆత్మ యొక్క స్వతహా సంస్కారం – శరీరంతో అతీతం, వేరు. శరీరం అనేది ఆత్మ కాదు, ఆత్మ అనేది శరీరం కాదు అంటే అతీతమైనది కదా! 63 జన్మల నుండి మోహం అనేది అలవాటు అయిపోయింది, స్వతహా సంస్కారం అనేది స్వతహాగానే ఉంటుంది. మంచిది.

డబల్ విదేశీయులు కూడా చాలామంది వచ్చారు. క్రొత్త సంవత్సరాన్ని జరుపుకునేటందుకు అతిథులై వచ్చారా లేక పిల్లలుగా వచ్చారా? నాది అని అనిపిస్తుంది కదా! బాప్‌దాదా కూడా పిల్లలు తమ ఇంట్లో ఉండటం చూసి హర్షిస్తారు. ఇంటికి అలంకారం పిల్లలే. పిల్లల కారణంగా మధువనం అలంకరించబడింది. అందువలన బాప్‌దాదా తన ఇంటి యొక్క అలంకారాన్ని చూసి సంతోషిస్తున్నారు. భారతవాసీయులు అయినా, విదేశీయులు అయినా ఇద్దరూ కూడా ఇంటికి అలంకారం. వచ్చినందుకు బాప్‌దాదా శుభాకాంక్షలు చెప్తున్నారు. వెళ్తున్నందుకు కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఇక్కడకి రావటం కూడా మంచిది, వెళ్ళటం కూడా మంచిది. ఇది వీడ్కోలు కాదు, శుభాకాంక్షలే శుభాకాంక్షలు. వెళ్తుంటే కనుక సేవ యొక్క శుభాకాంక్షలు, ఇక్కడికి వస్తే కలయిక యొక్క శుభాకాంక్షలు. రెండింటికీ శుభాకాంక్షలు. మంచిది.

దేశ విదేశాలలో ఉన్న సదా అధికారి అయిన పిల్లలకు, సదా జ్ఞానం మరియు స్మృతి యొక్క సారంలో ఉండే శ్రేష్ఠాత్మలకు, సదా రావాలి మరియు వెళ్ళాలి అనే స్మృతితో సంపన్నంగా అయ్యే ఆత్మలకు, సదా బ్రహ్మాబాబాను అనుసరించే కర్మాతీత స్థితికి సమీపంగా చేరుకునే యోగి ఆత్మలకు, సదా నాది అనే అధికారం యొక్క సంతోషంలో ఉండేవారికి, సంతోషవంతమైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter